
ఉత్తమ చిత్ర
మనసు-మాంగల్యం
నిర్మాత: కోగంటి కుటుంబరావు
దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ
సంగీతం: పెండ్యాల
రచన: ఆచార్య ఆత్రేయ
SUTARNA
శ్రీఫిలింస్

తొలిమాట

మంచితనంతో మనిషిని మలుచుకోవచ్చు. అడ్డ దిడ్డంగా
మాట్లాడితే అడవుల పాలౌతాడు.

* * *

అందుకొంటానని
ఆశించింది
సమయానికి అందుకోలేక పోయాను.

* * *

అందమైన ఆడది
అలరిస్తే ఆనందిస్తా
మరులకోసం కాదు
మనసు కోసం

* * *

కలం పట్టిన కవులంతా
కథ లిచ్చేరా?

* * *

కిందటి నెలలోనే ఝంఝ రేగుతోందని అన్నాను. కొంతగాలి అటో కొంత గాలి ఇటో అని కూడా అన్నాను. అందుకు వందకు మించిన వుత్తరాలు రానే వచ్చేయి అయితే అందరూ కవిత్వమే రాస్తున్నారు. అవన్నీ ప్రచురించాలంటే ఒక కావ్యమే అయేటట్టు కన్పడుతోంది. ఈ నెలతో ఈ ఝంఝని ఆపమని కొంతమంది కూడా రాసేరు. మహాకవులు తిట్టుకోవడం పరస్పర నిందలు చేసుకోవడం నాక్కూడా అంత అందమైన ఆనందమైన విషయం కాదు. అందువల్లఈ నెలతో ఇక ముగిద్దామనుకుంటున్నాం. కాని కొంతమంది ఇది తెలుగు కవిత్వానికి జీవితానికి చైతన్యం ఇస్తోందని రాసినవారు చాలామందున్నారు. అయినప్పటికీ ఈ నెలతో ఆపేస్తాం. మిత్రులు, మహాకవులు, మహాకవుల భక్తులు నాతో సహకరిస్తారని ఆశిస్తున్నాను. మరల కవిత్వమే యివ్వాలని నా ఝంఝ. గలనో లేనో తరువాత తెలియ జేస్తాను.

* * *

అనివార్య కారణాలతో జనవరి సంచిక ఆలస్యమైనా ఫిబ్రవరి సంచిక మాత్రం పదవ తారీఖునే మీ చేతుల్లో వుంటుంది.

సచిత్ర మాసపత్రిక

26, బర్కెట్ రోడ్,
టి. నగర్, మద్రాసు-17.

విడి ప్రతి వెల
1 రూపాయి

ఏడాది చందా
పన్నెండు రూపాయలు

సంపుటి 9
జనవరి 1971
సంచిక 1

మేనేజింగ్ ఎడిటర్:
వి. వి. రాఘవయ్య

Edited and Published by V. V. Raghavaiah and Printed by K. Damodaram at Sri Kala Printers, 83, Lake view Road, Madras-33

ముఖచిత్రం
జగపతి వారి
దసరా బుల్లోడులో
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు

ప్రాసక్రీడలు

—శ్రీశ్రీ

కమ్మని కలలే కంటూ
చల్లగా నిద్రిస్తున్నా
నిద్రా భంగం చేసే
దోమల మర్దిస్తున్నా

నిదుర లేచి స్వప్నాలను
మలుస్తాను కావ్యంగా
మనుషులారా రారండని
పిలుస్తాను శ్రావ్యంగా

ప్లిట్టు జల్లి మశకాలను
ప్రజలే చంపేస్తారు
నా కలలే వాస్తవమై
నాకం చవి చూస్తారు.

నవరసాల నాయకుణ్ని
కవనం నా ఆయుధం
ఈ శతాబ్ది నేలుతుంది
బీభత్స రసాయనం

నా కూతలు శ్రోతల్లో
పుట్టించా యంట రోత
అయితే నా ఉద్దేశం
నేరవేరిందన్న మాట

బీభత్సం రసమైతే
దాని స్థాయి జుగుప్స
అజీర్ణానికి ఔషధ మది
అనవసరం విచికిత్స

*

అసహ్యాన్ని పుట్టించద
    మన్నదె నా హిత భావన
ఎవరి మీద ఎందుకోస
    మన్నది మీ అవగాహన

విదూషకుడి విప్లవాన్ని
    సవాల్ చేయు - రెడ్డి
రబితే మొలియేర్ రాతల
    చదవలేని గుడ్డి

డికెన్స్‌ను తలిచాడా
    చాప్లిన్‌నే మరిచాడా
అందాకా ఎందుకు మన
    గురజాడను విడిచాడా

హైస్కూలు తెలుగు మేస్టరుకు
    న్నంత పాటి తెలివి
ఉందా ఈ డాక్టరు కని
    అడుగుతాను అలిగి

తిరుపతి వెంకట సుకవుల
    తిట్టు కవిత ఫలితంగా
మూగనోళ్లు మాడలేదా
    కవితా సంకలితంగా

లోని కళ్లు పైకొస్తే
    అది మంచిది వొంటికి
మానసాల కల్మషాల
    కెథార్సిస్సు వంటిది

జ్యోతి

శిక్ష

సీరియల్

(గతసంచిక తరువాయి)

"ఏం దొబ్బుడాయే. లక్షాధికారిణిని చేస్తుంటే, వెపరమా? పెళ్లొద్దు అత్తా అంటావు."

"నాకు లక్షలు వద్దు, బంగారం వద్దు. నన్నిట్లాగే ఉండనియ్యండి అత్తయ్యా. ఆ అరవై ఏళ్ళ ముసలాయనతో నేను ఏం సుఖపడతాను?" దుర్గమ్మ పాదాలు కన్నీటితో తడిసిపోయాయి.

"ఏవీ వద్దు. మరిట్లాగే ఉంటే జీవితాంతము నిన్ను మేపేదెవరే ? నేనంటే దయ తలిచి పెట్టాను."

'అక్కడే వంట పని చేస్తూ, నీ యింట్లోనే పడి ఉంటానత్తయ్యా. నీకెలా మనసు ఒప్పుతుంది ? ప్రసువదినను శశిని యిలా యివ్వగలవా? నా గొంతు కొయ్యకు అత్తయ్యా.."

"ఏమిటే నీ తల బిరుసు. హాయిగా పెద్ద యింటి యిల్లాలును చేస్తుంటే గొంతు కోశానంటావా? నా పిల్లలకు నీకు సాపత్యమటే? వంట చేసి బ్రతుకుతుందట వంట .. అదెట్లాగు రాసిపెట్టి ఉందిలే. ఆ ముసలాడు గుటుక్కుమనగానే నా యింటికే వచ్చి వంట చేద్దువు. సరదాగా ఉందట వంట చెయ్యాలని. పాడు బుద్ధులు పాడు మనుషులు!...." దుర్గమ్మ వాక్ప్రవాహానికి ప్రసన్న అడ్డు వచ్చింది, "అమ్మా! బేసిన్ దగ్గర శశి కళ్ళు తిరిగి పడిపోయిందే." దుర్గమ్మ అటు వెళ్ళింది. ప్రసన్న సహాయంతో ఆమెను మంచముమీదికి చేర్చింది. "అయ్యో! వెళ్ళవే. చలపతి తాతయ్యతో చెప్పు. డాక్టరును పిలిపించమనవే" దుర్గమ్మ అరుపులు విని చలపతే అటు వచ్చారు.

"కంగారుపడకే దుర్గా. నేను గుడికి వెళ్తున్నాను. డాక్టరును పంపుతాను. ఈ కాలపు పిల్లలు నాల్గు మెతుకులు తినలేరు నాజూకు. రెండు చుట్లు యింట్లో తిరిగే సరికి పడిపోతారు "

అతను వెళ్ళిపోయాడు. శశి కళ్ళు విప్పి అయోమయంగా చూచింది. "ఏమయిందమ్మా?"

"పడిపోయావు తల్లీ. భయం లేదు. డాక్టరు వస్తాడే." అదిరిపడి లేచింది శశి. "డాక్టరెందుకు?"

"యెందుకంటావేమిటే! ఈ పెళ్ళి గొడవలో పడి నిన్ను చూసుకోనే లేదు. యెంత చిక్కిపోయావు."

"ఇంతదానికి డాక్టరెందుకమ్మా?" తల దిండులో దూర్చి కుమిలి, కుమిలి ఏడ్వ సాగింది శశి.

వాళ్ళ మాటల్లోనే డాక్టరు వచ్చాడు. కుర్చీ మంచము దగ్గరకు జరిపింది ప్రసన్న. అతను పరీక్షించబోతే, వెనుకాడింది శశి. "ఒరి వీక్‌నెస్ డాక్టర్! ఏమీ లేదు" అన్నది.

"మీ చదువుకున్నవారితో ఇదే గొడ మాకంటే ముందే డయాగ్నస్ చేస్తారు. మరేం పరవాలేదు చూడనియ్యి," అతను పరీక్షలు చేశాడు. "రెండు దాటినట్టుంది. చేశావే శశీ! నేనేం చేతు దేవుడో! సన్నగా రాగాలు మొదలుపెట్టింది.

"కంగారు దేనికమ్మా! అతనెవరో కనుకో...."

"అంతా అయిందే. ఓ అష్ట దరిద్రుడు. యిదివరకే ముగ్గురు పిల్లలున్నారు" గదిలో నిశబ్దం నాట్యం చెయ్యసాగింది. గంటసేపు ఆలోచించినది. "ప్రసూ! నేను దీన్ని తీసుకుని మన లేడీ డాక్టరు దగ్గరకు పోతాను. సుశీలను పెళ్ళికూతుర్ని చేయి. వరికి అనుమానము రానియ్యకు. ఏయ్

మాదిరెడ్డి సులోచన

అవునా? యింత మంచి వార్త పెట్టుకొని అలా ముఖం మాడ్చినావేమిటి? ఆం.... ఏం లేదమ్మా. మొదటి గర్భం కాబట్టి బలహీనతగా పీలవుతుంది. ఈ మందులు తెప్పించండి" కాగితంమీద ఏదో రాశాడు. ప్రసన్నకిచ్చాడు. యాంత్రికంగా అందు కుంది. దుర్గమ్మ తలపై పిడుగు పడింది. డాక్టరు వెళ్తానని చెప్పినా పలుకలేదు. శశి దిక్కులు అదిరిపడేటట్టు ఏడుస్తుంది. "ఏమి టమ్మా ఇదంతా?" ప్రసన్న అర్థంకాక అడిగింది.

"మిమ్మల్ని గారాబం చేసినందుకు ఫలితమే. ఇప్పుడేం చేద్దాము! యెంత పని నాడు చేసిన పాపమో, ఇలా వెంటాడు తున్నది" కళ్లు వత్తుకుని కూతుర్ని తీసు కుని వెళ్ళిపోయింది దుర్గమ్మ.

సూర్యుడు నడి నెత్తిమీదకు వచ్చాడు యెండ నిప్పులు చెరుగుతుంది. కూతురిని వెంటబెట్టుకుని, పీక్కుపోయిన ముఖంతో వచ్చింది దుర్గమ్మ, చిన్న పిల్లలు భోజనాలు చేసి పడుకున్నారు. వెంకట్ చలపతితో భోజనం చేసి, కాలక్షేపానికి పేకాడుతూ కూర్చున్నాడు. ప్రసన్న, సుశీల యిద్దరూ భోజనాలు చెయ్యక కూర్చున్నారు.

"ఏమయిందమ్మా?" తల్లి వెనకాలే గదిలోకి వెళ్ళి అడిగింది ప్రసన్న. పెద్ద

కూతుర్ని కౌగలించుకుని భోరుమందామె. "ప్రాణాలు రక్షిస్తాంగాని తీస్తామా? గట్టిగా మాట్లాడితే పోలీసులకు చెప్తానంది. రెండు వేల రూపాయలు ఆశ చూపినా లాభం లేకపోయిందే."

"ఆవిడ కాకుంటే మరో డాక్టరు. ఈ పెళ్ళి కాగానే పెళ్ళాము!

"అది కాదే రెండవ మాసం దాటిం దట. పిచ్చి పనులు చేస్తే అసలు పెద్ద ప్రాణానికే ముప్పు రావచ్చు అంటున్నదే. చూస్తూ చూస్తూ చెట్టంత బిడ్డ నెలా చంపుకోనూ '

అందరూ అంటి, అంటనట్లు. అన్నం కెలికి వెళ్లారు. శుశీల సామాను గదిలో పడుకుంది తల్లీ కూతుర్లు ప్రక్క గదిలో కూర్చుని మంతనాలకు దిగిగారు. యెంత తల బద్దలుకొట్టుకున్నా పరిష్కార మార్గము కనిపించ లేదు. వారికి

"అమ్మా! ఇంత ఆలోచన దేనికి అతనికే ఇచ్చి చేయండి. యెంతమంది లేరు. యిద్దరు పెళ్ళాలున్న వారు. నేను చదువు పూర్తి చేసి యెక్కడో ఉద్యోగం చేసుకుంటాను.

"శశి తన నిర్ణయము తెలిపింది.

"అయ్యో! ఉన్నదానికే కూడు పెట్టటం లేదటనే తల్లీ. చూసి, చూసి, అలాంటి వాడికి యెలా యిస్తానే" కుమిలి, కుమిలి ఏడ్చింది,

"అమ్మా! చెల్లి. చెప్పిందే బాగుంది. దీని అదృష్టం బాగుండి మారితే మారొచ్చు గదా? అతన్ని పిలిపించమ్మా ప్రసన్న చెప్పింది. సబబుగానే తోచి వెంకట్ పిలచి, వందరూపాయలు చేతిలో పెట్టి, శంకర్‌తో అత్యవసరమైన పని ఉంది పిలుచుకు రమ్మని పంపింది. వందరూపాయల మహత్యము వల్ల మరో గంటకల్లా శంకర్‌ను వెంబడించుకు వచ్చాడు వెంకట్. వెంకట్‌ను ప్రసన్నను పురోహితుడికి బట్టలు తెమ్మని బయటికిపంపింది దుర్గమ్మ. తలుపులు చేరవేసి, కూతురి పరిస్థితి వివరంగా చెప్పి పరువు కాపాడమనీ వేడుకుంది.

"అతను రెండు నిమిషాలు ఆలోచించి పెద్దమనిషి తరహాగా నవ్వాడు.

'ఇది మరీ బాగుందండీ! దార్లో కనిపించి ఇంటి దగ్గర దిగబెట్టమంటే స్కూటర్ మీద ఎక్కించుకొచ్చి నందుకు నింద నా చెత్తిన పడుతుందా? అందమైన పువ్వును యెంతోమంది వాసన చూస్తారు.

"శశి ఇక వినలేక పోయింది.

" శంకర్" అన్నది. అన్నది బాధగా

ఉన్నమాటంటే ఉలుకెందుకు? ఈ రోజులలో ఒక్క భార్యను పోషించటమే కష్టం యింకా నాకు పెళ్ళెందుకు' అందునా మీ అమ్మాయి వంటి నిగ్రహము లేవి దాన్ని చేసుకోనా ?

'శంకర్! యింత అన్యాయంగా మాట్లాడుతున్నావా? యాభై వేలు వద్దు - నువ్వు పోషించనూ వద్దు. చట్టతార్యే భార్యా

భర్తలమైనా మనకేం సంబంధముండదు. దయచేసి నన్ను నవ్వులపాలు చెయ్యకు."

"నాకు ఒకరిని నవ్వులపాలు చేయడం సరదాకాదు. మీరే ఆలోచించి మా ఫర్మ్‌కు ఫోను చెయ్యండి" నిర్లక్ష్యంగా వెళ్ళిపో యాడు. తల్లీ కూతుర్లు ఒకరిని ఒకరు చూస్తూ, ఏడుస్తూ కూర్చున్నారు చలపతి పిలుస్తున్నాడని మనిషి వచ్చినా, 'తల నొప్పిగా ఉంది తర్వాత వస్తా'నని కబురు చేసింది.

సాయంత్రం బజారునుండి తిరిగి వచ్చిన ప్రసన్న ఆత్రంగా తల్లివంక చూసింది. వెంకట్ పైకి వెళ్ళిపోయాడు, జరిగిన విషయమంతా కూతురితో చెప్పింది దుర్గమ్మ- ప్రసన్న ఆలోచనలో పడినది. తమకు జీవితం గురించి యింత క్లిష్ట పరి స్థితి వస్తుందని తెలియనే తెలియదు మొదటిసారిగా గంభీరమైన సన్నివేశం ఎదుర్కొంటున్నారు

"పోనియ్యమ్మా! యాభైవేలు సంపా దించటం గొప్పకాదు. ఇచ్చి చేసేసి: పరువు కాపాడుకుందాము. చదువు పూర్తిచేసి శశి నాలుగురాళ్ళు యేక్కడో సంపాదించు కుంటుంది."

"యాభై వేలు యెక్కడ తేనే. మీరే నా ధనమూ. సర్వస్వమని అన్నూమిన్నూ గానక ఖర్చులు పెట్టాము. రఘు మర ణించే నాటికి లక్ష రూపాయల నగదు. రెండు లక్షల వ్యాపారముందని చెప్పారు మీ నాన్న. యెవరో సట్ట వ్యాపారంలో లక్షలు ఆర్జించారని మీ నాన్నను పోరి ఆ వ్యాపారంలోకి దించాను."

"అదేం వ్యాపారమమ్మా?"

"లాటరీ లాగానే. నగదు అంతా తుడిచి పెట్టుకుపోయింది. మావయ్య ఇన్సూరెన్స్ డబ్బు పాతికవేలు వస్తే, ఆఖరిగా పుట్టిన వాడని వేణు కరణోత్సవము, నీవు రజ స్వలయాతే పండుగ, శశికి వల్లె వేయటం ఘనంగా చేసి ఖర్చుపెట్టాము. మీ నాన్న గారు శ్రమించి వృద్ధి చేస్తూనే ఉన్నారు. మనఖర్చులు పెరిగిపోతున్నాయా! బాంకిలో నిలువచేసే అవకాశము రానేలేదు" కళ్ళు తుడుచుకుంది.

"అందుకే యింత కష్టపడి చలపతి తాతయ్యను, సుశీలను చేసుకోవడానికి వప్పించాను. రేపు నీ వివాహమైనా ఆదు కుంటాడని, అతని కూతుర్ని వెంకట్‌కి ఇచ్చినాసరే, లేదా, శశిని నీ కొడుక్కి చేసుకున్నా మనకు డబ్బు విషయము బాధ ఉండదని ఆలోచించేను. ఈ పిల్ల నా పథకమంతా పాడుజేసింది. ఇంకేం చేద్దామే"?

ఏమంటుంది ఆ పిల్లది మాత్రం. ధన వంతుల జీవితాలన్నీ మేడిపండులా సామె తేనా? అని విస్తుపోయింది. బట్టలు కొన డానికి వెళ్ళితే తల్లి పద్దు ఎందుకు రాస్తుందో ఇప్పుడర్థమైంది. ప్రతి పనికి తండ్రి ఎందుకు ప్రతిఘటించేవాడో తెల్సుకోగలిగి నది. ఆంధ్రదేశంలో ఈ అతి పోకడలకు పోయి యెన్ని కుటుంబాలు నాశనమౌ

టున్నాయో, తల్లివి, తనవి, చెల్లెలివికలిసి యెంత లేదన్నా మూడు, నాల్గువందల చీర లుండవచ్చు. అవిగాక శశి పంజాబిడ్రస్సులు పరికిణీలు, గరారాలు వేస్తుంది. కుటుంబ మంతా కల్సి సినిమాకు వెళ్ళితే యెప్పుడు వంద రూపాయలకు తక్కువ ఖర్చుచేయ లేదు. ఉపహారాలు, పూమాలలు, చల్లని పానీయాలు సంవత్సరంలో ఆరుగురి పుట్టిన దినములు, పండగలు జరుగుతాయి. యే పండుగకు అయిదువందలకు తక్కువ ఖర్చుకాదు. ఇవిగాక వెంకట్ ఖర్చులు వేరే ఉన్నాయి. ఢిల్లీలో చదివే సంపత్ ఖర్చులకు అంతూ దరీ లేదు. ఇంట్లో ఒక రికి నచ్చిన కూర రెండోవాడికి నచ్చదు. పూటకు నాల్గురకాల కూరలు, సాంబారు, రసము లేనిదే జరుగదు. మాటకు శాకా హారులే. ఆధునిక యువతులూ, యువ కులూ కాబట్టి విధిగా మాంసాహారము అలవాటు చేసుకున్నారు. అది హోటల్ల వరకే పరిమితం చేశారు. బలహీనత పేరుతో గ్రుడ్డు మాత్రం స్వేచ్ఛగా ఇం ట్లోనే వండుతారు. రానురాను గ్రుడ్లు ఉదయము ఫలహారములో ఒక భాగ ముగా మారిపోయాయి. మాంసాహారులు గ్రుడ్లు వాడినా, నాటికి జతగా ఏ రొట్టె ముక్కో తీసుకుంటారు. ఇక్కడ అలా కాదు దేనికదే ఉండాలి. దుర్గమ్మ బజారు కెళ్ళిందంటే పళ్ళూ, మిఠాయిలతో కారు నిండుతుంది. ఇంట్లో రిఫ్రిజిరేటర్. పెట్రోలుబంకువాడు బిల్లు తేగానే ఉమాపతి గుండె క్షణకాలం కొట్టుకోవడం ఆగిపో తుందనటంలో అతిశయోక్తిలేదు.

రాత్రికి లాంఛనంగా, సుశీలకు క్రొత్త బట్టలు బెట్టారు. అందరి మనసులలోఆగ్ని గుండాలు రాబోతున్నా చలపతికోసం నవ్వుతున్నారు, విందుభోజనం ఒక్కరికీ నచ్చలేదు అత్తలోని ఆరాటమేమిటో సుశీలకు అర్థంకాలేదు. బయట కూలీలు పందివేస్తున్నారు. వెంకట్ పేక పట్టు కున్నాడు

'త్వరగా పడుకోండి. రెండుగంటల రాత్రికి లేస్తేగాని పనులు తెమలవు. రేపు ఆడుకవచ్చులే."

"రేపు తాతయ్య పెళ్ళికూతురితో బిజీగా ఉంటాడు" వెంకట్ మూతి బిగిం చాడు.

దాంతో చలపతి పైకప్పు యెగిరిపో నవ్వుతూ, మెలికలు తిరిగాడు. అతన్ని చూచి చిన్న పిల్లలు నవ్వటం మొదలు పెట్టారు. అతనితో సుశీల యెలా కాపురం చేస్తుందో, అనే ఆలోచన రాగానే ప్రస న్నకు కంపరం పుట్టుకొచ్చినది. 'అమ్మ స్త్రీయేనా?....ఆమె చేసే పనులకు తాము బాధ్యులు కావటంలేదు కదా? ఆ ఆలోచన రాగానే తల్లిపై అసహ్యం వేసింది. మరు క్షణమే ఏమూలో దాగిన జ్ఞానము మేల్కొ న్నది. ఆమె ఏం చేసినా తమ కోసమే. తమ కోసమే. తమ సుఖం కోసమేననే ఆలోచన రాగానే తల్లిపై జాలి కలిగినది.

"అమ్మాయ్, దుర్గా! ఏర్పాట్లు నువ్వు

చూడు. అరుగంటలవరకు నన్నుమాత్రం లేపకు."

"మంచిది నూమయ్యా!"

అతను పైకి వెళ్ళిపోయాడు. తల్లీ కూతుళ్ళు గది తలుపులు వేసుకుని మంత నాలకు దిగారు. సుశీల, ప్రేమ, వేణు ఒక గదిలో పడుకుని దొర్లుతున్నారు.

'సుశీలక్కా! ఓ కథ చెప్పవూ" వేణు మారాం చేశాడు.

"ఏం కథ చెప్పను వేణూ! నా బ్రతుకే ఓ కథలా ఉంది" కాల్వలుగా కారే కన్నీటిని తుడుచుకుంది.

"సుశీలక్కా! మరే, సినిమాలలో పెళ్ళి అయితే, సంతోషంగా పాటలుపాడుతారు. నువ్వేమో ఏడుస్తున్నావే?" అమాకంగా అడిగాడు.

ప్రేమ విసుక్కుంది. 'పండుకోరా! మతిలేని కబుర్లూ నువ్వూ!"

అరగంటలో పిల్లలు నిద్రపోయారు. తను ఈ పెళ్ళి తప్పించుకోవాలనే దృఢ నిశ్చయానికి వచ్చింది సుశీల. 'అఘాయిత్యం చెయ్యకు తల్లీ!' అనసూయమ్మ మాటలే గుర్తుకు రాసాగినవి. అఘాయిత్యం చేస్తేనే ఈ కష్టాలనుండి శాశ్వతమైన సుఖం లభిస్తుంది. మరణం తప్ప, అత్త నుండి రక్షించే శక్తి ఏదిలేదు. అంతే, ఆ ఆలోచన రాగానే యెక్కడలేని బలము వచ్చింది. కళ్ళు తుడుచుకుని లేచింది, నగలు ఒక్కొక్కటీ తీసి పెట్టెలో పెట్ట సాగింది. గుమ్మమువద్ద అలికిడి కాగానే గుండెల్లో రాయి పడింది. మత్తుగా చూస్తూ నిలబడ్డాడు వెంకట్.

"మీరా బావా!" అన్నది తేరుకుని.

"అలా బయటకు వెళ్దాం రా! నాకు తెలుసు అమ్మ నీకు అన్యాయం చేస్తుందని. ఒకందుకు ఇది మంచిదే అయింది. అమ్మకు వ్యతిరేకంగా నిన్ను చేసుకుంటే ఒక్క పైస యిచ్చేది కాదు."

"ఇప్పుడంతా మించిపోయింది. ఏం మాట్లాడినా లాభంలేదు."

"అట్లా అనకు. ఈ వెంకట్ లాభం లేని పనులే చేయరు. పేరుకి ముసలాడి పెళ్లానివి. ఈ వెంకట్ హృదయరాణివి సుశీ! ఆ స్తంతా నీకు రాగానే, ఆ సకల రోగాలున్న ముసలాడిని యే హాస్పత్రిలోనో చేర్చి మనము, హనీమూన్‌కు బయలుదేరుదాము" అంటూ దగ్గరకు వచ్చి కౌగిలించుకోబోయాడు.

"పెళ్ళి అయినాక ఏం చేసినా ఫరవా లేదు. ఇప్పు డెవరయినా చూస్తే...."

"చూడని ఏం చేస్తారు?" అతని ఉచ్ఛ్వాస, నిశ్వాసలు వేడిగా ఉన్నాయి.

'చేసేవే చేస్తారు. అతనితో చెప్తే రాద్ధాంతము. పెళ్ళిఆగిపోతుంది అత్తయ్య యిద్దర్నీ కొరత వేస్తుంది తగ్గిపోయాడు వెంకట్ కల్యాణ తిలకంతో మెరిసిపోయే సుశీల నుదురు చుంబించకుండా ఉండలేక పోయాడు.

ఛీ! ఏమిటిది; పథకమంతా పాడవుతుంది. విసుక్కుంది సుశీల.

"సారీ సుశీ! రేపు ఆ ముసలివాడికి నిద్రమాత్ర యిచ్చి బావ దగ్గరికి రావాలి సుమా. చెవి ధగ్గర గుస గుసలాడి నాడు.

"అలాగే ముందు నువ్వు యిక్కడి నుంచి పో" అతన్ని బయటికి నెట్టితలుపు వేసుకుంది. వెర్రివాడి గేదె ఈనితే ఊరం దరా ఉట్లు కట్టారన్న సామె తగా ఉంది తన పెళ్ళి. యెవ్వరి స్వార్ధం వారిది. మరో గంట గడిచాక, అనసూయ తెచ్చిన చీర కట్టుకుని, విడిచినవి వదిలి బయటకు వచ్చింది, నెమ్మదిగా కిటికీ గుండా అత్త గదిలోకి తొంగి చూచింది. తల్లీ కూతుర్లు నిద్రపోయారు. సింహ ద్వారము తలుపు తీసుకుని బయటికి వచ్చి రోడ్డుకు మధ్యగా నడువసాగినది. దూరాన కారు హారన్ వినిపించింది. భగవంతుడికి మనసులోనే నమస్సు లర్పించి, అక్కడే ఆగిపోయింది. కారు తనను ఢీ కొనగానే కుప్పలాగా కూలి పోయింది సుశీల.

"అమ్మా! సుశీల మీ గదిలో గాని పడుకుందా? అదుర్దాగా వచ్చాడు వెంకట్. దుర్గమ్మ నిద్రమత్తు వదిలి పోయింది.

"లేదురా

"తలుపు తీసింది.

"సామాను గదిలోనే పడుకుంది.

"అన్నది. సిగముడి వేసుకుంటూ

గదిలో లేదు. బయటి తలుపులు తీసి ఉన్నాయి.

"అత్రంగా బయటికి వచ్చారు.

"బయట తలుపు తీసి ఉంది, తప్పక యెటో వెళ్ళిపోయింది గా. ఇప్పుడేది దారి? కష్టాలు వంటరిగా రావురా తండ్రి. యిం తకు తెగిస్తుందని తెలుస్తే తాళ్ళతో కట్టి వేసే దాన్ని.

"ఏడుపు రావటంలేదు,

ఇప్పుడు రెండే అయిందమ్మా, పం న్నెండు గంటలకు ఇంట్లోనే ఉంది నేను మంచినీళ్ళకని లేస్తే తన దీపం కనిపించి నది వచ్చి పలకరించాను. ఏడుస్తున్నది. ఓదార్చి వెళ్ళిపోయాను. ఇప్పుడు లేపు దామని వస్తే లేదు.

"అతని మనసంతా సుశీల తీసి పెట్టిన నగల మీదనే ఉంది.

"అయితే ఇప్పుడిప్పుడే వెళ్ళి ఉంటుం దా! కాస్త వెళ్ళరా, పెళ్ళరా యిదెక్కడి తద్దినము. నాకు వచ్చి పడింది! దేవుడు నన్ను పరీక్షిస్తున్నాడురా తండ్రి.

"సన్న సన్నగా రాగాలు మొదలు పెట్టింది. వెంకట్ లోపలికెళ్ళి దుస్తులు వేసుకుని చేతిలో చిన్న మూటతో తిరిగి వచ్చాడు.

"అదేమిటిరా?


"అంది మూటనుచూస్తు అతను తడ బడ్డాడు.

"ఏం లేదమ్మా వేసవి కాలమైన బయట చలిగా ఉంది. మఫ్లర్.

(సశేషం)

పదబంధ ప్రహేళిక శ్రీశ్రీ

పజిల్ నెం. 6



అడ్డు

1. తూర్పునించి పడమరకి చూస్తే సహవాసాలదోషమని తెలుస్తుంది

5. గ్రీకు అక్షరం. తెలుగయితే మీద?

7. భైరవయ్య కావ్యం

8. ఆరుకి అధ్యక్షుడు.

9. తెలుగు సినీహీరో "చిరు" వామా! బెంగాల్ లో ఒక రైల్వేస్టేషన్.

జ్యోతి

11. రెండక్షరాల ప్రాస! మృత్యువును జయించే దంటారు.

12. మహర్షులు పెంచుకొనేది: ఆడపిల్లలు అల్లుకునేది.

13 కన్నడంలో సున్న! ఆటీవల తెలుగు కవితంలో కూడా ఇది శూన్యం.

14. హుతభుక్కు— వధూవల్లభుడు. అందుకే వల్లభులనే బహువచనం చెయ్యకూడదు,

15. నియమాలు (ఎంతమంది పాటిస్తున్నారు?)

17, పో.

18, చెయ్యి విభక్తి ప్రత్యయ.

19. అక్షరమధ్యం ఆఖరిది

22. మూడు మాటలు, ముమ్మాటికీ మొగుళ్లు.

నిలువు

1. జావళీ ప్రారంభం: ...నిలయమునకు రమ్మనవే!

2. ఇదో మలేరియా తెచ్చే ప్రాణి. (ఇక్కడే ఉంది)

3 ఆరు—కథలు చెప్పాక రావిశాస్త్రి (ఆకారం ముఖ్యం)

4. సంగీత సర్వస్వం

6. ప్రాచీనారణ్యాలో నవీన దేశం!

9. అరణ్యం! దేవభాషలో కాదు, తెలుగులో!

10. ఎవరన్నారు దేశభాషలందు తెలుగు లెస్సని?

16. నది,

20 చంద్రుణ్ని తప్పించింది పదిహేను,

21. నిత్య బహువచనం, పాపా!

■	■	1 ఆ	2 పి	■	3 వి	4 నో	5 దం	■
6 వి	7 క్ర	టు	క	8 వి	■	9 శి	ప్ర	■
10 చి	ప్ప	■	11 ల	త్తు	12 క	■	13 డు	14 గ
త్రం	■	15 మా	త	■	16 రై	17 తు	బి	డ్డ
■	18 ము	న	■	19 ఎన్	■	20 ది	క్షం	■
21 అ	తి	వా	22 డి	■	23 వా	కు	■	24 స
25 ర	ము	■	26 ము	27 హి	ము	■	28 మూ	ము
■	29 ర	30 తి	■	31 క	న	32 క	ల	త
■	33 ప్ర	ట్టి	8	■	34 తే	ల	■	■

5 నం. క్రాస్వర్డు పజిల్ మీాద శ్రీ శ్రీ రిపోర్టు

ఈసారి ఒక్క ఆల్ కరెక్టు సమాధానం కూడా రాలేదు. ఇది నా సంపూర్ణ విజయమనీ, ఆంధ్రపాఠకానీకపు పరాజయమనీ భావించేటంత చవటను కాను. కాని, ప్రయత్నించినవారంతా పరాజయమే పొందారు. ఇందుకు మొదటి కారణం క్లూ

నెం 19 (అదే అడ్డు నిలువు) ఇంగ్లీషు అక్షరం, విలువ కందని సంఖ్య అన్నాను చాలామంది ఓ అన్నారు జీరో విలువలేని సంఖ్య మరికొందరు ఎక్స్ అన్నారు X అనేది విలువ తెలియని సంఖ్య ఒకరిద్దరు A అని కూడా రాశారు A బీజ గణితంలో SYMPOL మాత్రమే

వెబ్‌స్టర్ నిఘంటువులో ఎన్ కిచ్చిన అర్థాలు చూడండి (నానార్థా లున్నాయి ఇక్కడ రెండు మాత్రమే యిస్తున్నాను)

N [en] in Chemistry the symbol for Nitrogen
n [en] in mathematics the symbol for an infinite numfler

ఆక్స్‌ఫర్డ్ న్యూ ఇంగ్లీషు డిక్షనరీలో ఎన్‌కి అర్థం ఏమనివుందో చూడండి

5 నం పడిల్లో మరో వ్యాసఘట్టం వుంది అది 21 నిలువు మాకూ మాకూ వున్నది అంటే మా అనే అక్షరానికీ, మా అనే అక్షరానికీ వున్నదన్న మాట ఎన్ అనే సమాధానం పంపినవారు ఇక్కడ మమత అని రాశారు సమత కరెక్టు సొల్యూషన్

7 నిలువు కొరకరానికొయ్యగా వుందని ఇంకొకరన్నారు పదికి ప్రాసమది అన్నారు పది అడ్డుకి ప్రాస అని నా ఉద్దేశం అప్పుకని తప్పు అవుతుంది కోమటిది బేరం బేరం అంటుంది

27 నిలువు మంచుకి మిహిక అనే పర్యాయపదం వుంది

పాఠకులు తమ తెలివితేటల్ని ప్రదర్శించడమే నా కిష్టం అయినా కవి హృదయాన్ని కూడా కనుక్కోగలగాలి

[ఇక జనవరి సంచిక అచ్చుకు వెళ్లతుందనగా నూజివీడు నుంచి శ్రీ తాళ్లూరి విఠల్‌రావుగారి ఆల్ కరెక్టు సమాధానం అందింది వారికి నా hats off (ఒక్క టోపీ కూడా నాకు లేదులెండి) వారికి జనవరి మొదలు జూన్ దాకా ఆరు జ్యోతి సంచికలు ఉచితంగా పంపించాలన్న నా సూచనకు మన ఎడిటర్‌గారు అంగీకరించారు]

శ్రీ శ్రీ

వెతకని తీగ

రచన: పెద్దింటి రామమూర్తి లక్ష్మణ్


ఆకాశానికి పోటీ పడుతున్నట్లుగా దూరాన షిప్పుయార్డులో నిలచున్న క్రౌన్లు, గగన వీధులలో విహరించి అలసి రెక్కలార్చి విశ్రాంతి పొందుతున్న ఖగరాజాల్లా విమానాలు, మానవుని మేధాశక్తికి ప్రతిబింబంగా మెరుస్తూ నిలుచున్న నూనె కర్మాగారాలు, రైలులో విశాఖపట్నానికి వస్తున్న నాకు ఏదో పెద్ద దేశంలోని నగరానికి, పెద్ద హోదాతో వస్తున్నట్లనిపించింది

హుషారుగా ఈల వేశాను, విశాఖలో తనో చక్కని ఇల్లు తీసుకుంటాడు. అందులో నేను, రాధిక ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ గంటలకు గంటలు నిముషాలుగా దొర్లించేస్తారు. చిలకా గోరింకల్లా తిరుగుతూ సినిమాలు, పార్కులు, బీచ్....ఓహ్ ఆ జీవితం. ఏమని చెప్పను?

సిగ్నలు ఇవ్వలేదు కాబోలు. ఊహా లోకాల్లో తేలిపోతున్న నేను, రైలు గట్టిగా కూసి కుదుపుతో ఆగడంతో వాస్తవికతలోకి వచ్చి పడ్డాడు. ఆ క్షణంలో నా నిజ స్థితి నాకు తెలిసొచ్చింది. పొట్ట చేత్తో పట్టుకుని గుమాస్తా గిరీ వెలగబెట్టడానికి వస్తున్న అతి సామాన్య మానవుడిని నేను. తిరిగి బండి కదిలింది. పక్షి ఒకటి తీగలపై కూర్చుని మనుష్యులను వింతగా పరికిస్తోంది. దూరంగా ఆకాశంలో మేఘాలు దూది పింజల్లా తేలి పోతున్నాయి.

బండి ప్లాటుఫారం మీదికి ప్రవేశించ సాగింది. ప్రయాణీకులు తమ తమ సామాన్లు సర్దుకుని, తమ వారి ఎదురు చూస్తున్నారు. అందరి కళ్ళు తమ వారి కోసం ఆత్రుతగా వెదుకుతున్నాయి. చూసుకున్నవారు చిరునవ్వులతో పరామర్శలు చేసుకుంటున్నారు. నా కోసం ఎవరొస్తారు? రావటానికి ఎవరున్నారు? రావడానికి ఎవరున్నారు? నాకు తెలియకుండానే నాలోంచి చిన్న నిట్టూర్పు వెలువడింది.

స్టేషను బయటకు నడిచాను. రిక్షా మాట్లాడి లాడ్జికి పొమ్మన్నాను. రిక్షా ముందుకు, నా ఆలోచనలు వెనక్కు పరిగెత్తాయి. ఫోటోల్లోనే తప్ప అమ్మ. నాన్నలను చూడలేని దురదృష్టజాతకుడిని నేను. ఉన్న ఒక్క మామయ్యవల్ల బియ్యే నా కష్టంవల్ల ఫస్టు క్లాసులో పాసయ్యాను. నే నెప్పుడు మామయ్య యింటికి వచ్చానో తెలియదు కాని, 'అప్పటికి నీ కింకా సరిగా మాటలే రావురా' అంటూంటుంది అత్తయ్య.



నేను ఎలిమెంటరీ స్కూల్లో చదువుతున్నపుడు కాబోలు రాధిక పుట్టింది. తెల్లగా, అందంగా, ఆరోగ్యంగా రబ్బరు బొమ్మలా వుండేది. కాని మామయ్య నన్నెప్పుడు రాధిక దగ్గరకుచేరనిచ్చేవాడు కాదు. రాధిక మొదటిసారి నన్ను బావ అని పిల్చినపుడు మామయ్య, అత్తయ్య పడిన ఘర్షణ నాకింకా గుర్తుంది.

రిక్షావాడు అడ్డంగా వస్తున్న ఆవులను అదలించటంతో ఆలోచనల దారం తెగిపోయింది. చుట్టూ చూశాను. ఊహించిన అందమైన పట్నం కళ్ళ ముందు కరగిపోయింది. రోడ్డు కిరువైపులా చెత్తా చెదారంతో వీధంతా అసహ్యంగా వుంది. రోడ్డు కడ్డంగా మురికి నీళ్ళు పారుతూ దుర్వాసన కలిగిస్తూంది. వచ్చేపోయే బస్సులు, బండ్లు ఆ నీటిని మనుష్యులపై చిమ్ముతున్నాయి అక్కడే ఒక పక్కన కూరలు అమ్ముతున్నారు. మరొక పక్కన కుష్టురోగులు పైబడి అడుక్కుంటున్నారు,

సందులు, గొందులు తిప్పి రిక్షావాడు ఓ లాడ్జి ముందు తెచ్చి ఆపాడు. స్నానపానాదులు ముగించేసరికి తొమ్మిదిన్నర కావొచ్చింది. నే పని చేయబోయే ఆఫీసెక్కడో కనుక్కున్నాను,

బస్సు ఎక్కి ఆఫీసు చేరుకున్నాను.

గోపలికి మెల్లగా నడిచాను అందరూ ఒక సారి నా వైపు తలెత్తి చూశారు బల్లమీద ఒ యువకుడెక్కి ఏదో మాట్లాడుతున్నాడు అందరూ అతని చుట్టూచేరి చెప్పే విష యాన్ని ఆసక్తిగా వింటున్నారు నారాకని అతను గమనించాడు హల్లో రాంబాబు గారంటే మీరేనా అంటూ చొరవగా ల్పించుకొని నా పేరు జగన్నాథం అని తనను తాను పరిచయం చేసుకొని కరచా లనం చేసాడు

నా రాకవల్ల అతడు చెప్పే మాటలకు అంతరాయం కలగడంవల్ల కాబోలు యిగత వాళ్ళందరూ నా వేపు కొర కొర చూసారు అది గ్రహించి అతడు మళ్ళీ సంభాషణ కొనసాగించాడు

ఆఁ ఎంత దాక వచ్చాను మా మామయ్య గ్రామానికి సంహం లాటి వాడన్నాను కదూ అందుకే ఆయన దగ్గర కెళ్ళి మామా గ్రామమంతా! అంటూ సంబోధించాను అంతే కొట్టడానికి తయారయ్యాడు

అందరూ ఒక్కసారి గొల్లుమన్నారు గన్నాథాన్ని చూస్తే ముచ్చటేసింది జీవితాన్ని తేలికగా తీసుకుంటూ తాము నవ్వుతూ ఇతరులను నవ్వించే కళ దేవు డిచ్చే వరమని నా అభిప్రాయం

ఇక్కడింత గొడవ జరుగుతున్నా ఇవేమీ పట్టనట్టు చూరంగా ఓ యువతి తన మానాన తను టైపు చేసుకుంటుంది హెడ్ క్లర్కు రావటంతో అందరి నోళ్ళు మూతబడ్డాయి ఆయన దగ్గరకెళ్ళి నన్ను నేను పరిచయం చేసుకున్నాను ఆర్డరు కాగితం చూపించాను తతంగాలన్నీ పూర్తయేటప్పటికి పదకొండు గంట లయింది కొంచెం సేపు నేను చేయ వలసిన పనిని వివరించారు

తరువాత ఆఫీసులో అందరికి పరి చయం చేయసాగారు జగన్నాథాన్ని పరి చయం చేయబోతుంటే హెడ్ క్లర్కుతో జగానికి అంతా నాథుడినైన నాకు పరి చయం చేస్తారేమిటి సార్? నాకెప్పుడో అతడితో పరిచయమై పోయింది అని నా వైపు తిరిగి ఆ అమ్మాయి వైపు వెళ్ళ మన్నకొగా కన్ను గీటాడు జగన్నాథం ప్రవర్తన నాకు ఆ క్షణంలో అసహ్యం కలిగించింది

అటు వైపు నడిచాము ఆమె మా రాకను గమనించ లేదు ఫైల్సు వేపు దీక్షగా చూస్తూ టకటక టైపు చేస్తూంది చూడమ్మా హెడ్ క్లర్కు పిలిచారు తలెత్తి పక్కనవున్న నేను అపరిచితుడిని కావటంవల్ల లేచి నిలుచుంది

కోల మొహం పెద్ద కళ్ళు అందత్తె కాదుగాని ఆ ముఖంలో మటుకు ఏదో ఆకర్షణ మళ్ళా చూడాలనిపించేలా వుంది నీలంరంగు మీద తెల్లని పూవులున్న చీర మెడలో ఒంటి పేట చైను పరీక్షగా చూడటంవల్ల కాబోలు పయిట నిండుగా కప్పుకుంది సిగ్గు పడ్డాను

ఇతనే రాంబాబు మన ఆఫీసులో కొత్తగా అప్పాయింట్ అయ్యారు

హెడ్ క్లర్కు నన్ను పరిచయం చేశారు

ఈవిడ మిస్ రాధారాణి ఎ ఎన్నో

ఇక చెప్పనక్కర లేదనుకుంటాను. అన్నారు నవ్వుతూ సైపు రైటరు వంక చూస్తూ.

ఆమె కూడా నవ్వి నా వైపు చూసి 'నమస్తే!' అంది చేతులు జోడించి.

నవ్వినపుడు పలువరుస తళుక్కు మంది.

గుండె ఝల్లుమంది. నా రాధిక కూడా ఇలాగే నవ్వేది. ఏ రూపాన్నయితే మనసులో నుంచి దూరంగా వుంచుదామని విశ్వప్రయత్నం చేస్తున్నానో ఆ రూపాన్ని ఈవిడ ఆ నవ్వు ద్వారా గుర్తుకు తెస్తున్నది.

'నమస్తే....నమస్తే!' తడబడ్డాను. హెడ్ క్లర్కుతో ముందుకు సాగిపోయాను.

ఆ వేళ ఐదు గంటల వరకు పెద్ద సంఘటనలేవీ జరగలేదు. సాయంకాలం లాడ్జికి వెళుతూ జగన్నాధాన్ని గదులను గూర్చి వాకాబు చేశాను. 'కొండమీద కోతినైనా పట్టుకోవచ్చు గాని ఈ వూర్లో గదులు పట్టడం మటుకు చాలా కష్టం. అయినా నా ప్రయత్న లోపం వుండదు,' అంటూ గదులు దొరికే ప్రదేశాలు కొన్ని చెప్పాడు. కె. జి. హెచ్. దిగువ భాగాన ఇద్దరం చీలిపోయాము.

సాయంకాలం ఆరుగంటల సమయాన జగన్నాధం చెప్పిన ప్రదేశాలలో గదుల వేటకు బయలుదేరాను. అంగళ్ళలో రంగు దీపాలు ఒకటొక్కటిగా వెలుగుతున్నాయి. ఏదో సినిమా విడిచి పెట్టినకాన్నారు. అలసిన మొహాలతో, నలిగిన బట్టలతో, చెదరిన వెంట్రుకలతో జనం బయటకు వస్తున్నారు. కొందరు జంటలు వాహ్యాళికి బయల్దేరుతున్నారు. వాళ్ళను చూస్తూంటే మనస్సులో ఈర్ష్య రేగింది. మామయ్యే గాని అడ్డు నిలవక పోయుంటే తను కూడా రాధికతో ఇలా తిరిగేవాడే కదా!

డబ్బుకు, ప్రేమకు ముడి పెట్టడం అనాదిగా వస్తున్న దురాచారాలలో ఒకటి. పెద్ద జీతకాడు కానంత మాత్రాన భార్యను ప్రేమగా, ఏ లోటు రాకుండా చూసుకోలేడా? ఉద్యోగం వచ్చిందని ఇంట్లో చెప్పటానికి వెళ్ళినపుడు లోపల మామయ్య మాటలు ఏనాటికి మరచి పోలేనివి.

'ఇదిగో సార్వతీ! అలాటి పిచ్చి ఆశలు పెకోకు. నా కూతుర్ని కానీ ఆస్తి లేని వాడికి ఇచ్చి దాని గొంతు కోస్తానా? చాలు చాలు వాడిని చదివించింది. వాడి కాళ్ళ పైన వాడు నిలబడగలడు. రక్తసంబంధం కదాని ఏదో దయ తలుస్తే....'

మౌనంగా లోపలకు నడిచాను. మామయ్య నన్ను నిరసనగా చూసి కండువా దులిపి బయటకెళ్ళి పోయాడు. కన్నీటి పొరలు కనిపించనీయకుండా అత్తయ్య లోపలకెళ్ళి పోయింది.

రాధిక దగ్గర కెళ్ళాను. మంచం మీద పడుకుని ఏదో చదువుతూంది.


'నాకు ఉద్యోగం వచ్చింది రాధీ!' చెప్పాను.

'ఎప్పుడు? కంగ్రాచ్యులేషన్స్' అంది లేచి కూర్చుంటూ ఉత్సాహంగా.

'ఏం ఉద్యోగం? ఎక్కడ?' ప్రశ్నలు కురిపించింది.

'ఈ కాలం నా చదువుకెలాటిది దొరుకుతుందో వూహించలేవా?'

'విచిత్రంగా మాట్లాడుతున్నావే?.... అంది కళ్ళు పెద్దవి చేసి.



'నాకు అలాంటి శక్తి కూడా వుందా? అది సరే గాని వైజాగ్‌లో పోస్టింగ్. జాయినింగు టైము కూడా ఎక్కువ లేదు. రేపే బయలుదేరుతున్నాను. నన్ను గుర్తించుకుంటావు కదూ....'

ఇక ఆపైన మాటాడలేక పోయాను. గొంతా గాద్గధికమయిపోయింది. బయలు దేరే ముందు మామయ్య ఇంటిలో లేడు. బహుశా కావాలనో ఏమో వుండక పోయుండొచ్చు. స్టేషనుకు వస్తున్నపుడు ఎప్పుడూ కంట తడి పెట్టని రాధిక కళ్లు నీటితో మెరవటం చూశాను. ఒక్కక్షణం చలించి పోయాను. మనసు వెనుకకు లాగుతున్నా మామయ్య మాటలు నన్ను ముందుకు లాగుకొని పోయాయి.

ఆలోచనలతో 'హాస్పిటల్ అప్' ఎప్పుడెక్కానో నాకే తెలియలేదు. ఇక్కడ కొంచెం రద్దీ లేకుండా విశాలంగా వున్న ట్లనిపించింది. అఫిషియల్ కాలనీ, కృష్ణ నగర్ అందమైన ప్రదేశాలనే చెప్పుకో వచ్చు. జగన్నాథం చెప్పినట్లు గదులు దొరకటం గగనమే? ఎక్కే గుమ్మం-దిగే గుమ్మం. దాదాపు అన్ని ఇళ్లు తిరిగాను. చివరకు కొద్దిదూరంలో ఒక డాబా మటుకు మిగిలింది.

చూసి పోదామనుకున్నాను. కాని అక్కడమటుకు దొరుకుతుందన్న నమ్మక మేమిటి? కానీ ఏదో ఆశ? ఆ ఆశే కదా మనిషిన జీవితాంతం ఒడుదుడుకుల్లో నడి పించి బ్రతికించేది.

అక్కడకు చేరుకున్నాను. ఎవరూ వున్న అలికిడి లేదు. బయట వరండాలో దీపం వెల్తురులో ముందుతోటలో పూచిన జినియాలు మెరుస్తున్నాయి. తలుపు

కొట్టాను. ఎటువంటి సమాధానమూ రాలేదు. ఒక్కక్షణం ఆగి తిరిగి చప్పుడు చేశాను.

'ఎవరూ?....' ఎక్కడో పరిచితమైన గొంతు వినిపించింది. కొద్ది సేపటికి దక్షిణం వైపునున్న కిటికీ రెక్క తెరుచుకుంది. నా వూహ సరియైనదే! ఆవిడ మా ఆఫీసులో పని చేస్తున్న టైపిస్టు రాధారాణి.

'ఓ మీరా....రండి-రండి.' తలుపు తెరిచి లోపలి కాహ్వానించింది.

'కూర్చోండి.' అని కుర్చీ చూపించి లోపలికెళ్ళింది. మెల్లగా కూర్చున్నాను. గది చిన్నదైనా చూడ ముచ్చటగా ఉంది. అక్కడ బల్లపైనవున్న పత్రిక తిరగేయ సాగాను. ఇంతలో ఆవిడ వచ్చింది. చేతిలో కాఫీ కప్పు.

'ఇప్పుడివన్నీ ఎందుకండీ?' మొహమాటంగా తీసుకున్నాను.

'మరి మీరు....' అడిగాను.

'ఇప్పుడే భోజనం చేసేశాను. మీరు తీసుకోండి.' అంది చిన్నగా నవ్వుతూ. ఈవిడ నవ్వకుండా వుంటే బాగుండును. పదే పదే నా పాత గాయాన్ని రేపుతుందా నవ్వు.

'ఇక్కడ గదులు ఏవైనా దొరుకుతాయాండీ-దగ్గర్లో?' మీ ఇంటిలో వున్నాయా అని అర్థం వచ్చేలా అడిగాను.

'ఎక్కడో ఎందుకు? మీకభ్యంతరం లేకపోతే మేడపైన ఓ గది వుంది. ఇల్లుగలావిడ కూడా నాతో చెప్పింది ఎవరికేనా చెప్పమని.'

నా పని ఇంత సులభమై పోతుందని నేను వూహించలేదు. గదెలా వున్నా వెంటనే చేరిపోదామనుకున్నాను. కాని గది నేననుకున్న దాని కన్న చాలా బాగుంది. కిటికీలో నుంచి సముద్రం స్పష్టంగా కనిపిస్తుంది.

అద్దె కూడా ఎక్కువ కాదు. 'రేపొద్దునే వచ్చేస్తాను.' ఇల్లుగలావిడకు అడ్వాన్సు ఇస్తూ అన్నాను.

కాని రాధారాణి కల్పించుకుంటూ 'రేపు పొద్దున్న మంచిది కాదు. సాయంకాలం రండి. పైగా గది కడిగించాలి కూడా!' అంది.

నాకు ఈ తిథి వారాలపై నమ్మకం లేదు. కాని రాధారాణి మాటలకు అడ్డు చెప్పలేక పోయాను. ఆవిడ వాళ్ళమ్మను చూపించింది. ఒకప్పుడు బాగా బ్రతికిన వాళ్ళే! కాని కాలం కలిసి రాక చితికి పోయిన కుటుంబం అది.

'నా బెంగల్లా దీని పెళ్ళి గురించే నాయనా! ఇదొక్కటీ అయిపోతే నేనే మైనా ఫర్వాలేదు.' అందావిడ నాతో విచారంగా.

'మా అమ్మకెప్పుడూ నా పెళ్ళి గురించే ఆలోచన ఇప్పుడు నాకేమైంది చెప్పండి.' అంది నవ్వుతూ. నవ్వుతున్నా ఆ మొహంలో కదలిక నీలి నీడలు నే గమనించక పోలేదు. మర్నాడే గదిలోకి వచ్చి చేరిపోయాను. రోజులు గడుస్తున్నాయి. జగన్నాధం తరువాత తక్కువ అద్దెలో ఇంకో గది గురించి చెప్పాడు. కాని వద్దని చెప్పేశాను.

మామయ్య దగ్గర నుంచి మొదట్లో ఒకటి రెండు ఉత్తరాలు వచ్చాయి. తరువాత తను ఎన్ని జాబులు వ్రాసినా జవాబులు లేవు. నేను కూడా వ్రాయటం తగ్గించుకున్నాను. రాత్రిళ్లు కిటికీలోంచి సీటిలో పడి మెరుస్తున్న వెన్నెల కాంతులను చూస్తూ ఆఫీసులో పడ్డ శ్రమఅంతా మరచిపోయేవాడిని. రాధారాణితో స్నేహం అభివృద్ధి అయింది. తరుచు అనేక విషయాలపై చర్చలు జరుపుతుండేవాళ్ళం. నేను నిరాశావాదిని. కాని ఆమె మటుకు మనసున్నప్పుడు మార్గం వుంటుందని వాదించేది. రెండు మూడుసార్లు రాధిక విషయం చెప్దామనుకున్నాను. కాని ఏమనుకుంటుందోనని ఆ సంగతిని వాయిదావేసే వాడిని.

ఒకరోజు సాయంకాలం పూర్ణా మార్కెట్ లో తిరుగుతున్నప్పుడు మా ఊరతను కనిపించాడు. ఎంత వద్దనుకున్నా మామయ్య, అత్తయ్య సంగతి అడగకుండ వుండలేకపోయాను. అతను చెప్పిన మాటలు నాకు శరాఘాతాలు అయ్యాయి. రాధికకు పెళ్ళి నిశ్చయం అయిందట. ఊహించినదేనైనా పాత జ్ఞాపకాలు మనసును కలవరపెట్టసాగాయి. ఇన్నాళ్లు నాదని కలలుగన్న రాధిక ఇంకొకరి సొత్తనుకోవటం భరించలేక పోతున్నాను.

రాత్రంతా ఆలోచనలతో సతమతమయ్యాను. తెల్లవారిఝామున కొద్దిగా మగతగా నిద్ర పట్టింది. పొద్దున లేచే సరికి కళ్ళు మండుతున్నాయి. నా హృదయంతోపాటు నా ఒళ్ళు వేడితో కాగిపోతూంది. కణతలు పగిలి పోతున్నాయి. ఇన్ స్పెక్షన్ రోజులు కాబట్టి సెలవు పెట్టడానికి వీఋలేదు. రాధారాణి కూడా రెండు మార్లు అడిగింది అలా వున్నారేం అంటూ! ఏమీ లేదని తప్పించుకున్నాను. జ్వరాన్ని లక్ష్యపెట్టకుండా ఆఫీసుకు వెళ్ళాను.

మధ్యాహ్నం మూడున్నరకుగాని పని తెరిపినివ్వలేదు. రాధిక పెండ్లి విషయం జ్ఞప్తికి వచ్చినప్పుడల్లా మనస్సంతా ఆవేదనతో నిండిపోయి, శరీరంలో నిస్సత్తువ ఆవహించేది. నా యీ ఆవేదన అంత ఉత్తరం ద్వారా తీర్చుకుందామనిపించింది వెంటనే కాగితం, కలం తీసుకున్నాను

"డియర్ రాధీ!

ఉత్తరం ఎక్కడ నుంచని ఆశ్చర్య పోతున్నావు కదూ! నేనే. నిన్ను అనుక్షణం గుండెలలో దాచుకుని పైకి వ్యక్తం చేయలేక కుమిలి పోతున్న అభాగ్యుడిని ఎప్పటికైనా నిన్ను చేరుకుంటాననే ఆశతోనే ఇన్నాళ్లు జీవించి వున్నాననటంలో అతిశయోక్తి లేదనుకుంటాను. నన్ను ఒంటరివాడిని చేసి అందరూ అందని శిఖరాలకు చేరిపోతున్నారు. నాకప్పుడప్పుడు అనిపిస్తూంటుంది నువ్వు కూడా నన్ను మోసం చేస్తే నేను బ్రతికి ఏం చేయాలని? ఇంకేం వ్రాయాలో తోచటంలేదు

ప్రేమతో

రాంబాబు.'

ఉత్తరం వ్రాసి, బంట్రోతు వచ్చి ఆఫీసరుగారు పిలుస్తున్నారనేంతవరకు బల్లమీద తలాన్చి పడుకునుండిపోయాను

అర్జంటుగా ఫైల్సు ఏవో వ్రాయాలి. టైపు చేయించి మర్నాటికంతా పంపాలట కాఫీ తాగొచ్చాను. కడుపులో వికారంగా వుంది. అలాగే మొండిగా కూర్చుని గంట దాక వ్రాసాను. కాగితాలు రాధారాణి కిచ్చాను. పాపం ఆమె టైపు చేయవలసి నది ఇంకా చాలా వున్నాయి. వేళ్లు చక చక టైపు రైటరు మీద నాట్యమాడుతు న్నాయి. 'అమ్మకు చెప్పండి నేను రావటం కొద్దిగా ఆలస్యమవుతుందని' అంది ముంగురులు పైకి తోసుకుంటూ.

'నేనుండేవాడినే. కాని ఒంట్లో బాగా లేదు' క్షమాపణగా అన్నాను.

ఆమె నవ్వి 'ఫర్వాలేదు. వెళ్ళి రెస్టు తీసుకోండి' అంది.

ఆ మాటలలో ఏదో ఆప్యాయత ధ్వనించింది.

గదికి నడవలేకపోయాను. రిక్షాలో ఇంటికి చేరాను. తలుపు తీయంగానే కింద కవరుపడి వుంది. తీసి చూసాను. శుభ లేఖ. నా రాధికకు పెళ్ళి. ఆ సమయంలో గట్టిగా నవ్వాలనిపించింది.

ఏ ఆశలు తీరని బ్రతుకును చూసి.

ఏ ఆశయాలు నెరవేరని జీవితాన్ని చూసి.

నాలాటివాడిని సృష్టించిన దేవుడు తెలివితక్కువతనాన్ని చూసి. రాధికను ఎలా మర్చిపోవాలి? అభిమానం చంపుకో వాలంటే కసి పెంచుకోవాలి.

మధ్యాహ్నం వ్రాసిన వుత్తరాన్ని చింపేద్దామని జేబులో చేయి పెట్టాను. అక్కడ లేదు. జేబులన్నీ తడిమాను. కని పించలేదు. ఎక్కడ పారేసుకునుంటాను? ఆఫీసులో వుంచేయలేదు కదా! ఈ ఆలో చన రాగానే గుండె ఒక్క క్షణం కొట్టు కోవటం మానేసింది. ఆ ఉత్తరాన్ని రాధా రాణి చూడకుండా వుంటుందా! పైగా సంబోధన చూసి తనకు వ్రాసినదేనని అభిప్రాయపడటానికి ఎంతయినా అవ కాశం వుంది.

ఇది ప్రేమలేఖ అనుకోదూ? నాపైన వున్న మంచి అభిప్రాయం సడలిపోవ టానికి ఇది దోహదం చేయదూ? ఛ ఛ ఎంత పని చేసాను? ఆత్మీయులు లేక పోయినా ఆప్యాయంగా ఆదరించేవారిని పోగొట్టుకున్నాను. ఏందుకిలా జరుగు తున్నది!

ఏమిటి నా జీవితం! ఎవరి కోసం ఈ జీతం?

నాలో ఒక భయంకరమైన ఆలోచన ప్రవేశించింది.

ఆత్మహత్య చేసుకుంటే? ఇదే నా జీవితమనే సమస్యకు సరియైన పరిష్కార మార్గం. ఇక ఆలస్యం చేయను.

పదవ నెంబరు బస్సు ఎక్కి రామ కృష్ణ మిషను చేరుకున్నాను. సముద్రం మీద చీకట్లు ముసురుకుంటున్నాయి. చంద్రుడింకా ఉదయించలేదు. ఓడ ఒకటి కొండ పక్కనుంచి పోర్టులోకి వెళు తూంది. జంటలు జంటలుగా ఆడ మగ కలిపి తిరుగుతున్నారు. వాళ్ళ సంతోషం గుండెలలో మంటను రేకెత్తిస్తూంది.

ఈ అసూయి ద్వేషాలకు ఇక నేను శాశ్వతంగా దూరమయిపోతాను. నక్ష త్రాలు మినుకు మినుకుమంటూ బయట పడుతున్నాయి. ఒక పెద్ద అల ఒక గుజ్జన గూడును నేలమట్టం చేసింది.

మళ్ళీ యింకో కెరటం మునుపు గుజ్జన గూడున్న గుర్తు కూడా లేకుండా చేసింది.

నా జీవితంకూడా గుజ్జనగూడువంటిది. విధి అనే అల తాకిడికి శిధిలమయి పోయింది. నన్ను గురించి ఆలోచించే వారిక వుండరు. ఒంటరితనం తలచు కుంటుంటే గుండె ఆవేదనతో బరువెక్క సాగింది.

అప్రయత్నంగా జేబులు తడిమాను. చిల్లర తగిలింది. తీసి కసిగా నీట్లోకి విసి రాను. నిశ్శబ్దంగా మింగేసింది సముద్రం. వెధవ డబ్బు. ఇదే కదా రక్త సంబంధా లను తెంచి జీవితాలతో ఆటలాడేది? రెండడుగులు ముందుకు వేశాను. ఒకసారి వెనక్కు చూసాను. అందరూ నన్నే చూస్తున్నట్లు భ్రమ కలిగింది. ఉహుం ఇది సమయం కాదు. జనం ఇప్పటి ప్పుడే వెళ్లేటట్లు లేరు. రోడ్డుదాక నడచి వచ్చాను.

యూనివర్సిటీ వైపుకి బస్సొకటి మెలి కలు తిరుగుతూ వెళుతూంది. లైటుహౌసు నిర్విరామంగా పని చేస్తూంది. ఓడలు కొన్ని లంగర్లు వేసుకొని నిశ్చలంగా నిల బడి వున్నాయి.

రామకృష్ణ మిషను వైపు దృష్టి సారిం చాను. అక్కడెవరో ఉపన్యాసిస్తున్న ట్లుంది. ప్రశాంతత కోసం అక్కడకు నడిచాను. నే వెళ్లేసరికి ఉపన్యాసం ముగి సింది; అందరూ మెల్ల మెల్లగా బయట కెళుతున్నారు. లోపలకు నడిచాను.

అయన కాషాయ వస్త్రాలు ధరిం చారు. స్ఫురద్రూపి. ఆయన కళ్ళలోని ఏదో కాంతి నన్నాయన కళ్ళలోకిసూటిగా చూడనీయకుండా చేసాయి. ఆయనను చూడగానే నాలోని ఆవేదనంతా వ్యక్తం చేయాలనిపించింది. ఇంకా సందిగ్ధావస్థ లోనే వుండగా ఆయన 'ఏం కావాలి నాయనా?' అని ప్రశ్నించారు.

ఒక్క క్షణం తటపటాయించాను. చివరకు సాహసించి, 'జీవితంలో కోరి నది లభ్యం కానపుడు, మమతలు మరు గున పడిపోయినపుడు ఆ వ్యక్తి కర్తవ్య మేమిటి?' అనడిగాను. ఆయన చిరునవ్వు నవ్వారు: ఉద్వేగాన్ని అణచుకోలేక పోయాను.

"ఆత్మహత్య కాదా?" రెట్టించాను.

"ఆత్మహత్య అంటే?' ప్రశ్నించారు. ఆయన కన్నులలో అదే ప్రశాంతత. వదనంలో అదే మందహాసం.

'అదే.... ఆత్మను.... హత్య....' తడ బడ్డాను.

"పిచ్చివాడా! ఆత్మను నశింపచేయ గలవా? దానికి చావు పుటకలు లేదు. ప్రేమచేతకాని. క్రోధమువల్లకాని భేదము గేతగాని అది చలించదు. నివురు గప్పిన నిప్పులా, మురికి నిండిన అద్దములా, కామముచేత నీ ఆత్మజ్ఞానము కప్పబడి వుంది...."

'కాని' మధ్యలో ఆపాను. 'నేనొక స్త్రీని మనసారా ప్రేమించాను. శారీరకంగా వాంఛించలేదు. అది కామ మెలా అవు

తుంది? నాది నిష్కళంకమైన ప్రేమ, నాకెందుకీ మహోక్షోభ?' ఆవేశంగా అడిగాను

ఆయన కొద్దిసేపు కన్నులు మూసుకున్నారు. ఏమి చేస్తారోనని ఆతృతగా ఆయన వైపు చూస్తుండిపోయాను.

'కామమంటే కోరిక నాయనా! ఈ దేహాదులను ఇచ్ఛవచ్చినట్లు ఆడించే ఇంద్రియాలు గొప్పవి, కాదనను. కాని వీటిని జయించగలిగినది మనస్సు. ఆ మనస్సును అదుపులో వుంచేది వివేకమైన బుద్ధి. అది లేనపుడు ఆత్మచింతన లభించదు. ఆత్మచింతన లేకుండా శాంతి రాదు. శాంతి లేనపుడు సుఖానికి తావెక్కడిది?'

ఆయన మాటలను మంత్రముగ్ధుడిలా వింటూండిపోయాను.

'వెర్రివాడా! నా తలపై చేయివేసి ఆప్యాయంగా నిమిరారు. నాలో ఏదో నూతన శక్తి ప్రవేశించి నట్లయింది,

'ప్రాణత్యాగం చేసి మనస్సును నశింప చేసుకోవటంకంటె వివేకవంతుడై ఆ మనసును అదుపులో వుంచుకోవటం ఉత్తమం కాదంటావా? నా సందేహాలన్నీ పటాయించలయ్యాయి. జ్ఞానమనే దీపం చేరుకొనే కొలది అజ్ఞానమనే నీడ తరగిపోసాగింది. ఒక ధృఢ నిశ్చయాని కొచ్చాను.

'వెళ్లు నాయనా వెళ్లు! మానవుడెపుడూ తోటి మానవుడికై జీవించాలి కాని మానవునిపై ఆధారపడి జీవించకూడదు. ఈ సత్యం మరచిపోకు. నీకు శుభం జరుగుతుంది' నన్ను దీవించారాయన,

ఆయనకు రెండు చేతులు జోడించాను కళ్లు మూసుకుని వుండిపోయాడు. బయటకు వచ్చాను. నా రాధికను మనసారా ఆశీర్వదిస్తాను; రాధారాణికి క్షమావణ చెప్పుకుంటాను. మనసెంతో తేలికపడి నట్లయింది. గదికి నడికి వచ్చాను.

తలుపులు దగ్గరకు వేసున్నాయి, తోసుకొని లోపలికెళ్ళి లైటు వేసాను. గదంతా వెలుగుతో నిండిపోయింది. బల్లవైపు చూపులు సారించాను. మధ్యాహ్నం నేను వ్రాసిన ఉత్తరంతోబాటు మరొక కాయితము రెపరెపలాడుతూ కనిపించింది, ఒక్క వుదుటున అక్కడకు చేరుకున్నాను. గోడమీద ఒక పురుగు బల్లినోటి కందకుండా ఎగిరిపోయింది, కాయితం విప్పిచూశాను. అపరిచితమైన దస్తూరి, చదివాను.

''రాంబాబుగార్కి-

ఈ ప్రపంచంలో ఎవరూ ఎప్పుడూ ఒంటరివారు కారు. అలా అనుకోనినాడు ఆత్మవంచనే అవుతుంది, మీ అనురాగం కోసం మీ ఆప్యాయత కోసం అలమటించేవారు ఒకరున్నారని మీకెలాచెప్పను?

మీ

రాధారాణి,

పానగల్ పార్కులో

యామిజాల పద్మనాభస్వామి

బలే బాగుంది....సెబాస్ రాజా! సెబాస్....' అంటూ ఒక చేత్తో ఒక పుస్తకం విసనకర్రలాగా ఆడిస్తూ పుంజాలు తెంపుకుంటూ వచ్చాడు గోవిందరావు.

'గేటు దాటకుండా నడిరోడ్డు మీంచి ఆ పరుగులేమిటి గోవిందం! ఆ పిచ్చి అరుపులేమిటి పిశాచం పట్టినట్టు!' కాస్త కటువుగానే అన్నారు శర్మగారు.

'పిశాచాలు నేనున్న చోటికి ఆమడ దూరంలోనైనా ఉండవు. పరుగు అంటావా? ఈ కవిత్వాలు-బొడ్డుకి తువ్వ— ఈ ప్రబోధ సాహిత్య వచన గేయాలు— ఈ తిట్టు కవితా ఖండికలు-ఈ నిరంజన నిర్వికార శిరోజ....'

'అక్కడికి ఆపు నీ ఆశుకవితాధూళి— ఏమిటా గాభరా....' అన్నారు శర్మగారు.

'గాభరా కాదు నేను మనవి చేస్తున్నాను వినండి. నామరూపాలు వున్న బుద్ధిమంతులు నడివీధిని పడి నోటికి వచ్చినట్లు ఒకర్నొకరు తిట్టుకుంటున్నారు కవితా రూపములో - ఆ ప్రభావం మన గోవిందరావు ధోరణిలో బయట పడుతూంది.' అన్నాను నేను.

'బ్రతికి పోయాను భగవంతుడా! స్వామిజీ కూడా నా మీద ఏ పాశుపతమో ప్రయోగిస్తాడు శర్మ పక్షాన వుండి - అని భయపడ్డాను. అలా కాలేదు. నన్ను సమర్థిస్తున్నాడు....' అన్నాడు గోవిందరావు.

'అసలు యింతకీ ఏమిటీ కథ? నాకు వివరించి చెప్పండి....' అన్నారు శర్మగారు.

'ఇంకా నువ్వు అంతఃపురంలోనే ఉన్నావు. శర్మా! చూడు. ఈ సంచికలన్నీ....' అని చేతి సంచీలో వున్న రెండు మూడు పుస్తకాలు పైన పెట్టాడు గోవిందరావు. శర్మగారు తీసి చూశారు. చిన్న నవ్వు నవ్వారు.

'కొంపలంటుకుంటూ వుంటే నిమ్మకి నీరెత్తినట్టు నిభాయించుకుని కూర్చుని చిరునవ్వులు చిందిస్తూ చిద్విలాసంగా చూస్తావు. నీ గాంభీర్యానికి కుంచెడు పద్యాలివ్వవచ్చు శర్మా!....' అన్నాడు గోవిందరావు.

'కాకపోతే ఏమిటి చెయ్యమన్నావు? ఇందులో ఎవరిని కాదన్నా మనమీద విరుచుకు పడతారు.'

'అలా అని వూరక మన్ను తిన్న పాములాగా కిమన్నాస్తిగా వుంటే బాగుంటుందా?' అన్నాడు లక్ష్మణశాస్త్రి.

'అయినా యీ పద్ధతి బాగా లేదు. నలుగురూ నవ్వుకుంటారు.' అన్నాడు ప్రకాశరావు.

''నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు'- అనే పుంతలో వున్నారు ఇలా రాసుకుంటూ, ఆడి పోసుకుంటూ వున్న బుద్ధిమంతు లిద్దరున్నూ. మనమేమి చెయ్య

గలం? ఇంతకీ మన తెలుగు సరస్వతి నోములు యిలా కాలిపోయాయి. ఇలాటి సాహిత్యం వస్తూంది యిప్పుడు. ఇంక ఏ వస్తువూ దొరకలేదు వీళ్ళకి. దేనిని తీసుకుని కవిత రాయడం? తిట్టుకునేందుకు దిగారు. అలాగే అనుకుందాము. ఆ తిట్టు కోడమైనా సరసంగా, హుందాగా వుంటే బాగుండును. వెధవా, ముండా పదాలే దొరికాయి వీళ్ళకి. మృదువుగా వుండే పదాలు మరిచి పోయినట్టున్నారు, అది కోపం మహిమ. ఇంతకన్న ఏ పాండీ బజారూలోనో చెట్టుకింద చెప్పులు కుట్టు కునే వాడిపక్క నిల్చుని తమకి ధైర్యం వుంటే నోటికి వచ్చిన నాలుగు తిట్లూ తిట్టేసుకొని యింకా ప్రదర్శించాలంటే చెయ్యీ చెయ్యీ కలుపుకుంటే తెలుగు జాతి గౌరవం అంతా చూసినవాళ్లు మెచ్చు కుంటారు అంతేగాని యిలా రాతలవల్ల ఏం ప్రయోజనం సాధించినట్టు? ఇలాటి వ్రాతలవల్ల యువతరం ఏం నేర్చు కొనేట్టు?' అన్నాడు ప్రకాశరావు.

'ప్రకాశం! నువ్వన్నది చాలా బాగు న్నది. తొందర పడకు. ఆ మహోత్సవం కూడా జరిగే సూచనంవిదులో కనిపిస్తు న్నాయి.' అన్నారు శర్మగారు.

'కాదు గాని యింత జారిపోయిన సాహిత్యం చరిత్రలోకెక్కే గతి పట్టిందా? అని విచారిస్తున్నాను. మహాభారతం, మహాభాగవతం వంటి మహాగ్రంథాలు జన్మించడానికి నోచుకున్న తెలుగు జాతి, పాశ్చాత్యులచేత కూడా మధురాతి మధుర మైన భాష అని జోహార్లందుకున్న బాషకి వారసత్వం కల జాతి యిలా తిట్టుకోడం సాటి జాతుల్లో ఏమనిపించుకునేట్టు?' అన్నాడు లక్ష్మణశాస్త్రి.

'తిట్టుకుంటే తిట్టుకోవచ్చు. కాని సమాజానికీ, యువ రచయితలకు, రచ యిత్రులకూ ఏవో నిర్మాణాత్మకములూ, ప్రబోధాత్మకములూ అయిన రచనలు చేశాము-చేస్తున్నాము-అనిఅనిపించుకున్న పెద్దలు యింత చవకబారు రాతల్లోకి దిగి పోతే సమాజం, యువతరం ఏమి నేర్చు కొనేట్టు?' అన్నాడు గోవిందరావు.

'మీరు నాకంటె వయస్సుకి చాలా చిన్నవాళ్లు. మీ వయస్సులో నేనున్నప్పుడు ఆంధ్ర దేశములో కవులు, పండితులూ వాదోప వాదాలలోకి దిగేరు. వహవ్వా! ఆ వాదాలూ, ఆ తిట్లూ ఎంత మజాగా వుండేవి నా సామిరంగా;' అని శర్మగారు ఒక సిగరెట్టు గోవిందరావుకి యిచ్చి తామొకటి వెలిగించారు.

ఆ నాడు మేము యింత కన్న చిన్న వయస్సులో వున్నా యిటీవల ఆ వాదోప వాదాలున్న పత్రికలూ, సంపుటాలూ చది వాను. వాటివల్ల సంఘ చరిత్రలూ, శాస్త్ర మర్యాదలూ, కవితారాసులూ తెలుస్తు న్నాయి. అవి ఒక విధంగా సమాజానికీ, సాహిత్యానికీ నవచైతన్యాన్ని కలిగిం చేవిగా వున్నాయి.' అన్నాను నేను.

'ఔను కదా! మరి ఇప్పటి సాహిత్యం అందులోనూ యీ తిట్టె కవిత్వమూ ఏం సాధించినట్టు?' అన్నాడు గోవిందరావు.

'ఏం సాధించడమేమిటి? ఇంకా పుల్లలు ఎగద్రోసి ధూపం వెయ్యడానికి వుపయోగిస్తుంది. దీనిని చూసి యిరు పక్షాల వాళ్ళూ, వాళ్ళకి ఆమోద ముద్ర వేసే వాళ్ళూ వాటిని అనుసరించి కిలాలు

పటుకునే వాళ్లూ లేచి ఒక నవ్యసమాజ నిర్మాణానికి పునాది రాళ్లు వేస్తారు. భవనం కడతారు. అందులో సభలూ, సమావేశాలూ, తిట్లూ, ఛీత్కారాలూ, చిందర వందరలూ, బరాబరులూ—పల్నాటి యుద్ధ రంగం తయారవుతుంది. ఇరుగు పొరుగు భాషలవారు ఈ రసాభాస కావ్యధోరణికి చప్పట్లు కొడతారు....ఇంకేం సాధించినట్టు?' అన్నారు శర్మగారు.

'అసలింతకీ యీ పద్ధతి ఎలా వుందంటావు?' అన్నాడు గోవిందరావు.

'ఎలా వుందని నన్నడుగుతావెందుకు? చదివిన వాడవు. ఆ మాత్రం గ్రహించుకోని మతిమాలిన గాడిదవా నువ్వు?' అన్నారు శర్మగారు.

'ఓ! ఆ తిట్టు కవిత్వం ప్రభావం నీ మీద పడ్డట్టుంది శర్మా! పడుతుంది.... 'గాడిద నీవు మంగలివి కావు కదా మరి కొండపీటితో!' అన్నాడు మన ప్రాచీనకవి సార్వభౌముడు. ఆ మాటే నీమీద వేశాను. మరేమీ అనుకోకు.'

'మహిష శతకం చదివావా?'

'చదవలేదు-చూశాను. వావిళ్ళ వారు ఇటీవల అచ్చు వేశారు.'

'ఏం బాబూ! మీరు చదివినట్లున్నారు.'

'చదివాను. కుట్టి కవి రాశాడు. బలే గంభీరంగా పెట్టాడు చీవాట్లు.' అన్నాను.


'ఈ తిట్టుకోడానికి దిగే 'ప్రబుద్ధులు' అలాటి గ్రంథాలు చదివితే ఎలా తిట్టుకోడమో తెలుస్తుంది.' అన్నారు శర్మగారు.

'అవన్నీ బూజుపట్టిన కవిత్వాలు. ఆ కవులందరూ చాదస్తపు బడుద్ధాయిలు. వాళ్ళే కాదు మన ప్రాచీనులు నన్నయాదులు కూడా యీ నాటి సాంఘిక కవి మాన్యుల ధర్మ ప్రబోధాలతో బూజు కవులూ, గాజు కవులూ అయిపోయారు. ఛందోబద్ధమైన కవిత్వం బైరాగుల పాట కంటేనూ హీనమై పోయింది. మళ్ళీ వీరందరూ అటు తెలంగాణాలోనూ, ఇటు ఆంధ్ర దేశంలోనూ ఒకప్పుడు యతి ప్రాసలతో పద్య కవితలు చెప్పిన వారే! ప్రచార గీతాలని రాసిన వాటినీ ఒక రకమైన దేశీయ చ్ఛందస్సులో నడిపిన వారే! అదంతా ఎందుకు? ఈ తిట్టుకోడంలోనూ ఒక రకమైన ఛందస్సునూ, శబ్దాలంకారాలనూ వాడుతూన్న వారే! ఇప్పుడేవో సంఘాలపేరుతో మాటలు పేరుస్తూ ఏవో రాసి ఏ విధంగానూ శబ్ద పుష్టిలేని కొందరి రచనలకు మార్గదర్శకు లవుతున్నారు. ప్రయోజనం సున్న.

• ఇంకొకటి :—

ఆనాడు నైజాం నవాబునూ, పరాయి ప్రభుత్వాన్నీ ఎదిరించాలి కనక సాహసించి నడుం కట్టి ముందుకొచ్చి గీతాలు రాసి ప్రజల్ని రెచ్చగొట్టారు. శ్రుతి పలికింది. ఆ రాత ఫలించింది. ఇప్పుడు వ్రాయడానికి వస్తువేముంది? మంత్రుల్నీ, ఉద్యోగుల్నీ, శాసన సభలనూ తిట్టడం. ఈ తిట్టుకుంటూన్న వారికి మంత్రి పదవులిస్తే ఏమవునో?

చెప్పవలసే మాట ఒకటే: నాకు మంత్రులూ, ఉద్యోగులూ పెద్ద తల్లీ కొడుకులు కారు. నేను వారివల్ల ఏమీ ఆశించనూ లేదు. అలాగే యీ రెండు సంఘాలకూ చెందిన పెద్దలు నాకు పగ వాళ్లూ కారు. సాటి రచయితగా వీళ్ళ దూషణ సాహిత్యాన్ని చదివి బాధ పడి



యిలా అంటున్నాను. అనడానికి నాకు హక్కు వుంది. ఈ యిద్దరికీ నా కంటె కీర్తి ప్రతిష్ఠలూ, అంగ బలం, అర్థ బలం వుంటే వుండవచ్చు. గాని వాగ్బలంలో నేను ఒక పై మెట్టులో వుంటానని నా సత్తా తెలుసుకుని బాహాటంగా అంటు న్నాను. జాతికి నీతిని బోధించే రచనలు కావాలి గాని యీలాటి పందుడుకు రాతలు అక్కరలేదు. ఇరవై శతాబ్ది చివరికాలంలో వచ్చిన మీ సాహిత్యం ఏమిటయ్యా అని ఇరుగు పొరుగు భాషల వారడిగితే ఏమని చెప్పేది? బూతుల పంచాంగాలు వచ్చా యనా చెప్పేది? ఒకప్పుడు నారాయణ దాసూ, నాగభూషణం, శ్రీపాద వారూ, వెంకటశాస్త్రి శతావధానీ, అన్వారి వారు, రాయడుశాస్త్రుల్లు, వేదంవారు, కొక్కొండ వారూ.... ఇలా అతి రథ మహారథులు సాహితీ రంగంమీద అస్త్ర ప్రత్యస్త్రాలు ప్రయోగించుకున్నారు. అప్పుడు తెలిసిన వారికీ, తెలియని వారికీ ఎంత సాహిత్యమో తెలిసింది. ఆ యుద్ధాలు ఎంత బందో బస్తుగా నడిచాయి.

ఇదేమెటీ యుద్ధాలు! ఇప్పటికి వివేకం ఉపయోగించుకొని సరసంగా యీ యుద్ధాలు మానుకుని సంఘానికి సన్మార్గాన్ని నడిపే వారయితే నలుగురూ సంతోషంగా హసి స్తారు. లేకపోతే అపహసిస్తారు. 'సంధి మిచ్ఛంతి సాధవః అన్నారు. గొడ్డు గోతిలో పడితే తలో బెడ్డా వేసేవాళ్లే గాని గొడ్డుని గోతిలోంచి తీసే కరుణాతువులు అరుదు. పాశ్చాత్య పట్టభద్రులు నాగరకత కలవారని అందరూ అంటారు. మరి ఆ పట్టభద్రత్వం కలవారి లోపు, తెన్నా యింత భద్రంగా వుండంటే ఏమను కోవాలి.'

'శాంతిరస్తు!' అని శర్మగారు తీవ్రంగా అన్నారు. అంతలో పార్కు రేడియో పాటకి బదులు గర్ గర్ మనడం ఆరం భించింది. అదేమిటన్నాడు లక్ష్మణశాస్త్రి. 'ఏమీ లేదు. ఇక అందరూ ఇంటికి వెళ్ళండని రేడియో హెచ్చరిస్తుంది అన్నాడు గోవిందరావు.... ....శర్మగారు సిగరెట్టు వెలిగించి వేశారు. నలుగురం నవ్వుకుంటూ బయటికి వచ్చాము.



గ్రామంలో పేరుమోసి ము
సబు చేసేను. ఊరంతా
అట్టుడికిపోయిన ఖూనీచేసేను
కనిసం ఓ యమ్ యల్ ఏ
నైనా బాగుండిపోను. ఏ చచ్చు
పీనుగో నా బదులు కోర్టులో
ముద్దాయిగా నిలబడుండేవాడు

మరి నిజం దాగలేదు సాక్ష్యం
నా పీకలమొయ్యా బిగుసుకు
పోయింది. తెల్లావారితే తీర్పు
చెబుతారు రేపో మాపో నన్నె
లాగా ఉరి తీస్తేస్తారు.

ఇంతకీ అసలేం జరిగిందంటే

నిజం జయిస్తుందని కోర్టు గోడలు
నీతులు వాటుతున్నాయి కాకి బంగారంలో

చెక్కిన పూర్ణ కుంభం, ధర్మ చక్రం జడ్జీ గారి కుర్చీ వెనక జిగి జిగేల్మంటూ న్యాయం జరుగుతుంది పరవాలేదని భరోసా యిస్తున్నాయి. అంతా నిజం తప్ప అబద్ధం చెప్పనని దేవుని యెదుట ప్రమాణం చేసి మరీ చెబుతున్నాడు సాక్షి.

"సిత్తం....ఆ రోజు సాయింతరం పట్నంలో పన్లు సూసుకుని....నాలుగు రోడ్ల జంక్సనుకాడ ఒటేల్లో కాఫీ టిపినీ పుచ్చుకుని.... నేనూ మా యబ్బాయీ...."

మీసాలు దువ్వుకుంటున్నాడు పెదరాజు.

"మీ అబ్బాయీ....అంటే?" పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు మధ్యలో నసిగేరు.

"మా యబ్బాయే....సనిపోయిన మున సబు రాజుగారు." సమాధానం చెప్పి మళ్ళీ ప్రారంభిస్తున్నాడు పెదరాజు.

"మీ అబ్బాయీ....ఆఁ....మీరూ.... అంతేనా?" అర్థాంతరంగా ఏదో అందించబోయి నానుస్తున్నారు ప్రాసిక్యూటరు.

"దటీజ్ టూ మచ్....ఐ అబ్జెక్ట్ టూ దట్ క్వశ్చన్" మా వకీలుగారు లేచేరు.

"సాక్షినే చెప్పనివ్వండి ప్రోసిక్యూటరుగారూ....తమకెందుకా శ్రమ?" కధ అందించడం మంచిది కాదని మెత్తగా మందలించారు జడ్జి.

ఈ తర్జన భర్జనలలో మరిచి పోయింది గుర్తుకొచ్చి—

"ఆఁ....ఆఁ....మా తమ్ముడు పెసిడెంటుగారో?....ఆరూ మాతోనే వస్తన్నారు." సర్దుకున్నాడు సాక్షి పెదరాజు.

"చూసేరా ప్రాసిక్యూటరుగారూ.... అలా మాట మాటా అందించకండి మరీః చెప్పించుకోడం అంత బాగుండదు." అని మర్యాదగా అంటూనే "ఐ డోన్ట్ ఎ లవ్ సచ్ థింగ్స్." అని బిగుసుగుపోయేరు జడ్జి.

"ప్రెసిడెంటుగారూ సాక్షీ అన్నదమ్ములే కదా?....అది కాదనలేదే ముద్దాయి." అతి అమాయకంగా మొహం పెట్టేరు ప్రాసిక్యూటరుగారు.

"గడుస్తనంగా తప్పుకోకండి సార్ః బంధుత్వం గురించి కాదు తగువు. ప్రెసిడెంటూ సాక్షీ ఖూనీ జరిగిన రోజు పట్టణం నుండి కలిసి తిరిగొచ్చేరా లేదా అన్నది తేలాలి. ఆ విషయం ముద్దాయి ఒప్పుకోడం లేదు. అది మీకూ తెలుసు."

చిరాగ్గా మొహం ముడుచుకున్నారు జడ్జి.

ఎర్రగా, బొద్దుగా, ముగ్గిన ఏపిలు పండులా నిగనిగ లాడుతున్న సెషన్సు జడ్జీ వుండుండి ఏదో ఆలోచిస్తూ బట్టతల తడుముకుంటున్నారు. ఆయన నెత్తిమీద తలవెంట్రుకతో వేలాడదీసి వూగిసలాడే దర్మఖడ్గం లేదు. రివ్వు రివ్వున తిరిగే పంకా వుంది. కళ్ళకి గంతలు లేవు.... ఖరీదైన కళ్ళజోడు కాపలా కాస్తోంది.

చేతిలో యెటూ ఒరగని త్రాసు లేదు— పీకలమొయ్యా రక్తం నిండిన గునపం లాంటి కలం కోరాడుతోంది, చెరువు గట్టుమీద రెక్కలు దులుపుకునే నల్లబాతు లాగ అంత ఎత్తున కూర్చుని కోటూ గౌనూ రెపరెప లాడించి సద్దుకుంటూ, తన తెలివి తేటలకి తనే మురిసిపోతూ 'కెక్కె-క్కె' అంటూ మాటి మాటికీ నవ్వేసుకుంటున్నారు ఆ న్యాయమూర్తి.

పెళ్ళున ఎండ కాస్తోంది. అంతలోనే మురికి మబ్బులు మూసుకొస్తున్నాయి. ఎండ....వాన-వెలుగు....నీడ—పొగ... మినుకు మినుకు పొద్దు....మడతలు ముసురుకుంటున్న మంచు తెరలు-అంతా మసగ మసగ—నా కళ్లు చికట్లు కమ్ముతున్నాయి. మూడుతలల నాగుల్లాగ, అవి చాచే నాల్కల్లాగ, భగ్గు భగ్గుమని మండి మెలికలు తిరిగే త్రిశూలాల్లాగ నా బుర్రలో మెరుపులు మెరుస్తున్నాయి. నా గుండెల్లో పిడుగులు పడుతున్నాయి. గళ్ళ గళ్ళ వలలా సాక్ష్యం అల్లుకు పోతోంది. నా పీకకి ఉచ్చులు బిగుసుకు పోతున్నాయి. నా మనసు మూలుగుతోంది. నా నోరు పెగలడం లేదు.

"కాఫీ టిపినీ పుచ్చుకున్నాం...." మీసాలు సాపు చేసుకుంటూ పెదరాజు మళ్ళీ మొదలు పెట్టేడు.

"అది సరేనండి రాజుగారూ. తమరు కాఫీ టిపినీ పుచ్చుకున్నారల్లెండి. తరవాతేం జరిగిందో చెప్పండి?" పుల్ల విరిచినట్టు అదమాయించేరు జడ్జి.

"సిత్తం గిత్తం...." చిన్నబుచ్చుకున్నాడు పెదరాజు. మెడలో మెలతబడ్డ మొగిలి నాగులాంటి జరీ కండువా సవరించుకుంటూ బోనులో కిరకిర చుట్టుకుని—

"నేనూ, మా తమ్ముడుగారూ, మా సినబాబూ, అదే మునసబు రాజూ అంతా కలిసి నాలుగు రోడ్ల జంక్సను కాడ చేరినాం....సేరీ....సీకటడి పోతందనీ.... సైకిల్లెక్కి మా గ్రేమం కేసీ బయలెల్లినాం....ఊల్లో బోగట్టాలూ, పంచాయితీలూ, ఎలక్సన్‌లూ, అందులో యీ ముద్దాయిగాడు ఆడిన నాటకాలూ....అన్నికబుర్లూ మా తమ్ముడుగారు సెబుతా వుంటే-ఊకొట్టుకుంటూ తాపీగా తొక్కుకుంటూ ఎల్తన్నాం."


"అసలు విషయానికి రండీ....తాపీగా సైకిలు రెండు గంటలు తొక్కుంటారు. అంతసేపూ చెబుతారా?" వెటకారంగా నవ్వుతూ చేతిరుమాలు తీసి బట్ట తలమీద అతి సున్నితంగా ఒత్తుకున్నారు జడ్జి.

"సిత్తం సిత్తం....మనివి సేస్తా!" అని కంగారు పడి "సినబాబు వయసులో వున్నాడు గందా....ఉడుకు రకతం.... జాం జాం మని మా కన్న ముందు దాటిపోయినాడు....సందెన్నిలి....గుడ్డి గుడ్డిగా ఆన్నంది...." కుడిచేత్తో మీసాలు ఒత్తుకున్నాడు పెదరాజు.

రెమి®

టూత్ పేస్ట్

అజులైన్ చేర్చినట్టిది



దుర్వాసన లేకుండా, పళ్లను
పరిశుభ్రంగా గట్టిగా వుంచుతుంది

పళ్లు తెల్లగా ధగధగ మెరుస్తూ చిగుళ్లు బలపడి గట్టిగావుంటూ. దుర్వాసన లేకుండా, స్వచ్ఛంగా వుండాలంటే రెమి టూత్ పేస్ట్ వాడండి. పరిశుభ్రం చేయగల అజులైన్ కలిగి వున్న ఒకే ఒక టూత్ పేస్ట్ రెమి కుటుంబంలోని వారందరికీ ఉపయోగకరమైనది. ప్రతిరోజూ ఉదయం, రాత్రిపూట కూడా రెమి టూత్ పేస్ట్‌తో పళ్లు తోముకోవడం ఆరోగ్యప్రదం కనుక నేడే ప్రారంభించండి.



రెమి®
ఉత్పత్తిదారుల
మరొక తయారీ

Sarath-RTP-1 TEL

"గుడ్డి వెన్నెలా?....ఆ రోజు తిధే విఁటో...." అన్నారు జడ్జి.

"శుద్ధ పంచమి....ఎనిమిదిన్నరా తొమ్మిది గంటలదాకా వెన్నెలుంటుంది." పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు గుక్క తిప్పుకోకుండా గబగబా చెప్పేసేరు.

"మా సినబాబు మా కన్న ముందు సాలా దూరం ఎలిపోయినాడు. సూపుకి అన్లేదు. ఏట్రి గట్టు దాటిపోయుంటడను కున్నాం. రెండుమూడు పర్లాంగు లుంటది గట్టు. ఇంతలో...."

"ఆఁ! ఇంతలో....ఏం జరిగింది?" ప్రాసిక్యూటరుగారు అందుకున్నారు.

"అమ్మో సంపేసినాడు....సంపేసినాడు అని పొలికేక యినబడింది."

"ఎవరిదా కేక?"

"మా సినబాబుదే! మా గుండి బేజారై పోయింది....దారి బాగులేదు. గతకలు-గతకలూ....తటాల్న సైకిల్లక్కడొగ్గేసి ఏటికేసి పరిగెట్టినాం....గట్టెక్కి బేటరీ లైటేసినాడు మా తమ్ముడుగారు."

"ఏం చూసేరు?"

"మా సినిబాబుని ముద్దాయి ఏటిసక్కలోంచి యీడిసికెలి పోతన్నడు."

"అప్పుడేం చేసేరూ?"

"నీకేం పొయ్యేకాలఁ వొచ్చిందిరా మొటియా ఎదవా....ఆగరా ఆగు....అని బిగ్గిరగా కేకలేసుకుంటూ నేనూ, తమ్ముడుగారూ అయ్యేప్పు తరుఁవు కెల్లినాం....మమ్మల్ని సూసీ సూడంగానే సినబాబు నొగ్గిసి పొలం గట్లంట పారిపోయినాడు!" అని నావేపు అక్కడనంతా వెళ్ళగక్కుతూ చెయ్యి చాపి చూపించి.

"తీరా ఎల్లి సూస్తే....యింకేటుంది; సినబాబు సచ్చి పడున్నడు. మెడ మీదా-గుండెల మీధా కత్తి పోట్లు... రకతం మడుగు....నా కొడుకుని పొట్ట నెట్టుకున్నడు....దురమార్గ పెదవ!" అని కళ్ళొత్తుకున్నాడు పెదరాజు.

అదే కధ చెప్పేడు ప్రెసిడెంటు రాజూను. చిలవలూ పలవలూ అల్లి చూడంది కల్పించి చెప్పేస్తుంటే నా మనస్సు కుతకుత లాడిపోయింది.... "అబద్ధం....పచ్చి అబద్ధం!" అని చెప్పాలని నా గుండె తెల్లడిల్లిపోయింది. యమ దూతల్లాగ జవాన్లు బాకులు తొడిగిన తుపాకీలు పట్టుకుని అటూ యిటూ నిలబడ్డారు. ఏం చెబితే ఏం ముంచుకొస్తుందో-అనుమానంలో నా నోరు మూతబడిపోయింది. మాటలు గొంతుకలోనే మణిగిపోయేయి. నల్లమందు మింగిన సింహం లాగ కటకటాల బోనులో మత్తుగా గాండ్రుమన్నాను. కాని ఆ గర్జన నాకే వినబడింది,

మునసబు రాజుని నేనే చంపేను. అలా యిలా కాదు. చెబుతా వినండి.

ఆ రోజు సాయింత్రం అయిదు గంటల వేళప్పుడు కాలవలో మోదగట్టి చెరుకు తోటకి నీరు మళ్ళించుకుందామని ఊళ్ళోంచి బయల్దేరేను. తెల్లారితే భోగి పండగ. వీధి అరుగుమీద ప్రెసిడెంటు రాజూ, సర్పంచీ, నామీద సాక్ష్యం చెప్పిన పెదరాజూ, నడిమంతరంగా నాలుగు రాళ్ళు చేరి ఊళ్ళో మోతుబరులై పోయిన వాళ్లూ అంతా చేరి పేకాడుకుంటున్నారు. గేసు లైటులో కిరసనాయిపోసి, గాలికొట్టి వెలిగించడానికి సిద్ధం చేస్తున్నాడు పాలి కాపు. నామానాన నేను ఏటి జాలమ్మ పేట నడుచుకుంటూ కాలవగట్టెక్కేను.

"సెమించండి బాబూ....నానలాంటి నానలాటి మడిసినిగాను" పశువులపాక లోంచి గంగి మాటలు వినబడుతున్నాయి.

"నువ్వేలాటి దానివో .... ఎవరెరగ రేటే?....నాయిడితో ఎల్లగాలేంది....నాతో రాడానికేటే?....ఆడిమీదా రంగేటే?"

"మా మునిసీబు మాఁవ నన్ను తెచ్చు కున్నడు."

"యీ రాజు నిన్ను ఎంచుకున్నడే."

"యియ్యేం బుద్ధులండీ....మీకంత సరదాగుంటే....మాఁవే దొరికినాఁవా?.... సెబితే మీక్కాదూ? పెద్దింటోరు....మీకూ మాకూ సాటేటి?"

"సరదాకి పెద్దా సిన్నాయేటే?....నిన్ను సూస్తేనేళానమతోద్ది .... రాయే....మనసు పడి పిల్సినాను రాయే"

"నానాడి మడిసిని....ఆడినే నమ్ముకున్నను....నన్ను అన్నేయిం సెయ్యకండి బాబ్బాబు....ఎల్లండి....ఎలిపోండి ....మీదికి రాకండి....మామాఁవమంచోడు కాడు."

"ఆడికాడేటుంటే బూడిదా....ఆడేపెడతాడే నీకూ?....నాతో ఒచ్చియ్యే....సేరిలో లోగిలి కట్టిస్తనూ....రాణిలాగుందుగాని రాయే."

"నాకెందికి బాబూ ...ఆలోగిల్లూ బంగలాలూ....పెంటకుప్పల్లో మెసిలినోల్లం ....మమ్మల్నొగ్గిండి బాబూ....మాపాట్లే యోమాఁవేపడతాం."

"మెల్లిగా సెబితే బిర్రబిగుస్తన్నావే."

"బాబూ....బాబూ....మీకు దన్నాఁ వెడతాను....నన్నొగ్గిండి బాబూ....మీది మీదికి రాకండి....నన్నంటుకోమాకండి. బాబూ బాబూ....అమ్మోయ్....అమ్మసచ్చి నోడా .... రచ్చించండి బాటో .... ఓరి మాఁవో....ఆఁ ఆఁ....ము...మ్మా.... ఊఁ ఊఁ...." గావుకేకలేసి నోరు నొక్కేస్తున్నట్టు మాటరాక మూలిగింది గంగి.

తెల్లబోయి పాకవేపు పరుగెత్తేను కెవ్వుమంది గంగి. నా నరాలు జివ్వుమన్నాయి. పిడికిలి బిగుసుకుంది. గట్టు మీంచి ఒక్క గంతేసి కళ్ళంలోకి దూకేను. చూరుకింద వంగి పాకలో జొరబడ్డాను. గుడ్లు తేలేసి, కొప్పుజారి మట్టిలో వెల్ల

కిలా పడుంది గంగి. మీదపడి ఒకచేత్తో నోరు నొక్కి, మరోచేత్తో రవిక చింపేస్తూ పోతరించిన ఆబోతులాగ కుమ్మేస్తున్నాడు మునసబురాజు. అరవలేక గిజగిజగింజు కుంటూ కాళ్ళతో రాజుని తన్నబోతోంది గంగి. నా రక్తం వుడుకుపొందులెత్తింది ఆర్నెల్లకిందే రాజు సంగతి చెవిలో గూడు కట్టుకుని మరో తెగపోరింది గంగి.

కిందటి వేసంగిలో....ఆ రాత్రి చాటు మాటుగా దాని గూడుచేరి గువ్వల్లా వెచ్చ బడుతున్నా. బయట వెన్నెల విరగ కాస్తోంది. గంగి కళ్ళల్లో వెలుగు ఒళ్ళు మరచి పుచ్చపువ్వులా విరగబూస్తోంది. గంగిది మాలగూడెం. అది నా ప్రాణం. నాకంటికి రంభ. ఒక్క ఓరచూపు చూస్తే చాలు నా మనసులో కోటి స్వర్గాలు చిందు లేసేవి. ఒక్కవంక నవ్వు నవ్వితే నా కళ్ళల్లో చుక్కలు తళుక్కుమనేవి. నాతో బాటే మెసిగి నాకోసఁవేమినమినలాడింది గంగి....పావురాలూ, పాలపిట్టలూ పొలం గట్లమీద వయ్యారాలొలకబోసేవి. కాని గంగి నడిచొస్తుంటే చూసి సిగ్గుపడి ముడుచుకుపోయేవి. నా గంగి నవ్వితే ఏరు తుళ్ళిపడేది. అలిగితే మబ్బులు కంగి పోయేయి. నా సర్వస్వం గంగి. నా గుండెల్లో కూరుకుపోతూ కువకువలాడి గుసగుసలాడుతోంది. మధ్య మధ్య....

''ఆ రాజుగోడు నామీద కన్నేసినాడు. ఎంతపోరినా యినిపించుకోవేట్రా మావా? ....నాకేటో బయం బయంగుంది....ఏటి సేస్తాడో యేటోకసాయి సచ్చినోడు!.... ఆల్లకేటి?....ఏటి సేసినా సెల్లుద్ది....నన్నెక్కడికేనా తీసికెలిపోరా'' అంటూ బెదిరి పోతోంది.

''ఏడిసేడు....సావాపెదవ .... ఎనిఎ గుండిలే ఆడికీ?....నీ మీనమనసెయ్యేయ్యి నాడికీ....నా నుండగానే....నీ జోలికి రాడఁవే?....బద్దెమీదేసి నరికెయ్యనూ?'' అని గంగిని దగ్గరకు లాక్కొని తల నిమురుతున్నాను.

మా మాట తీరే అంత. మాలో మేవు మాయాసలోపలు కాడుకోకుండా వుండ లేం. మనసుండబట్టదు.


. గువ్వపిట్టలా గుర్రుబుర్రుమంటూ నా ఒడిలో ముడుచుకు పోతోంది గంగి.

"గంగీ....'' విన్నగొంతుకలాగుంది. తుళ్ళిపడ్డాం.

"గంగీ....గంగీ....తలుపు తియ్యే'' తలుపు చప్పుడౌతోంది.

మెల్లగా లేచి తడికలాగి చూసేను. నా భుజం మీదవంగి తొంగి చూస్తోంది గంగి. నన్ను చూసి గతుక్కుపడి పరుగులంకిం చుకున్నాడు మునసబురాజు. గంగివేపు తిరిగి కళ్లెర్రజేసెను.

''సూసినావా సూసినావా....యిందా రంతా సెతపోరినా నమ్మినావు కావు.... నా నేపాపఁవూ ఎరగను....ఏట్రా! అలా సూత్తన్నావూ?....నీ....మొగోల్ల మను






తలనొప్పి బిళ్లను వేసుకొనుటకు భయపడి మీరు ఎన్ని సార్లు తలనొప్పిని ఎక్కువ సేపు అనుభవించేరు?

అవేదన్ మీ తలనొప్పికి నిరపాయమైనది. ఎందుకంటె, దానిలో ఆశ్చర్యకరమైన ఏపెప్ ఉంది. అవేదన్‌తో చికాకైన చెడు ఫలితములు కలుగవు. దానితో ఉపశమనము కలుగుతుంది—త్వరగా మరియు నిశ్చయముగా.

కనుక తలనొప్పిని పోగొట్టుకోండి—నిరపాయముగా.
జలుబు, ఫ్లూ, యితర నొప్పులు కూడ దీనితో పోతాయి.
ఏపెప్‌గల అవేదన్‌ను వాడండి.



2 బిళ్లలు: 15 పైసలు.

ఆశ్చర్యకరమైన ఏపెప్‌గల అవేదన్ తలనొప్పి, జలుబు ఫ్లూలకు నిరపాయమైన, నిశ్చయమైన ఉపశమనమును కలిగిస్తుంది.

SQUIBB® SARABHAI CHEMICALS

® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నము. దీని లైసెన్సుడు ఉపయోగదారులు కరంచంద్ ప్రేంచంద్ ప్రైవేట్ లిమిటెడ్.

Shilpi HPMA 37A/70 TEL

ంలే యింత...నన్నన్నేయిం సెయ్యి
శోరేమాఁవా....నా మాట నమ్ము....నా
ేటీ ఎరగను ...నిన్నే నమ్ముకున్నను''
ని బిక్కజచ్చిపోయి జాలి .జాలిగా
క్కి వెక్కి ఏడ్చింది గంగి.

మంచి గంధంలాంటిది. మల్లెమొగ్గ
ాంటిది. మీదపడి ఘుమ ఘుమలాడింది.
ానజల్లుకి జడుసుకున్న కలవపువ్వుల్లాగ
లజల్లా దేయిదాని కళ్ళు.

"ఎర్రిముండా! నువ్వు కల్లాకటం లేని
ంగమ్మవే... బంకా బురదా నిన్నేందు
ంటుకుంటయ్యే!" అని సందిట్లో బిగించి
ుక్కిరి బిక్కిరి చేసేసేను,

పులకించి సొమ్మసిలిపోయింది.కునుకు
ట్టేసి ఒళ్లు తెలియకుండా పడుకున్నాం.
ాటుమణిగి చీఁవ చిటుక్కుమనడంలేదు.
క్కమారు గూడెం అంతా గొల్లుమంది.
దిరిన పశువుల మందలా చెల్లాచెదురై
ందరూ అన్నివేపులా పరుగులెడు
న్నారు. ఉలికిపడి లేచేను. కళ్ళా
ుక్కా మండిపోతున్నాయి. పొగచుట్టే
్తోంది. దగ్గు తెరలు వూపిరి సలపనివ్వ
ంలేదు. కళ్ళు నులుపుకుని తలెత్తి
ాసేను. నడికొప్పు అంటుకుంది. చివు
క్కన లేచి గంగిని మోసుకుని బయట
డ్డాను. నిద్రమత్తులో గంగి నామెడ
ుద వేలాడుతూ తూలిపోతోంది. మంటల
లుగులో గంగీ నేనూ అందరికంటా
డిపోయాం. పాపఁలతుట్ట కనిగా నోళ్ళు
తెరిచినట్టు చిలికలు చీలికలుగా యెగబాకి
ఆకాశాన్ని నాకేస్తున్నాయి మంటలు.
మునసబురాజు తైనాతీలని తరిమితరిమి
తిరిగొచ్చి గూడెం వాళ్ళు కుండలతో నీళ్ళు
జల్లి మంటలార్పుతున్నారు. రాచపగకి
గూడెం గూడెం అంతా కాలిమసారి
పోయింది. తాడూ బొంగరంలేని ముగ్గురు
అనాథ ప్రాతల్ని మర్నాడు జతపరిచి కేసు
బనాయించి పోలీసులకి అప్పజెప్పేడు మున
సబురాజు. గంగిని గూడెం వెలేసింది.
ఊరు తరిమికొట్టింది. ఆరోజు నుండి
గంగి నా పశువుల పాకలోనే వుండి
పోయింది. అప్పుడంత జరిగినా దాని
మాటలు పట్టించుకోలేదు. రాజు యింతకి
తెగిస్తాడనుకోలేదు.

గుడ్లుతేలేసి స్పృహ తప్పి మట్టిలో
పొర్లుతున్న గంగిని చూడగానే నాగుండె
తరుక్కుపోయింది. ఆనాటి గూడెం
మంటలు నా కళ్ళల్లో మళ్ళీ భగ్గు భగ్గు
మన్నాయి. కండలు తిరిగి విరగబూసిన
కోసు పువ్వుల్లాగ నిండు మనసులోంచి
నాకోసం వుబికిన పాలపొంగులు పట్టుకుని
నా కళ్ళముందే ఆబగా పిసికేస్తున్నాడు
మునసబురాజు, నామల్లెమొగ్గ నలిగి
పచ్చడైపోయి పసరు కక్కుతోంది నా
మంచి గంధం మైలబడిపోయింది. నా
ఒళ్ళంతా కంపరమెత్తిపోయింది. పొద్దు
కూకుతోంది. బుక్కాగుండ జల్లినట్టు
దిక్కులన్నీ కందిపోయి బుగులు బుగులు
మన్నాయి. ఏరు భగ్గుమంది. ఊరు భగ్గు

మంది. నాగుండె ఛగ్గుమంది. రప్పమని కోపం రాజుకుంది. నన్నేదో భూతం ఆవరించింది. నాకళ్లు చింతనిప్పుల్లా కణకణలాడి చిటపట పేలిపోయాయి. సర్రని పెండిలోంచి చురకత్తిలాగేను. ఉరుములేని పిడుగులాగ మీదపడ్డాను. తెల్లబోయి బెదిరిపోయి తప్పించుకోబోయి....

''ఇదిగో మునసబునాడుడూ. చూడు నా మాటిను....తొందరపడకు....యిదిగో యిను. మనం మనం. నాయుడూ . నాయుడూ...'' అంటూ ప్రాధేయపడుతూ వంకరదణ్ణాలు పెడుతున్నాడు మునసబు రాజు.

నక్కజిత్తులు పన్నబోయి,నా మొహం చూసి గజగజలాడి పోయేడు. డప్పులు వాయిస్తుంటే కుప్పిగెంతులేసే పీర్లపండగ పులివేషంలాగ పశువుల పాకలో గిరికీలు తిరిగి పిల్లి మొగ్గలేసేడు. వెంట తగుల్తూ అడ్డంగా పడున్న గంగికాలు తగిలి కింద పడిపోయేను. ఈలోగా రాజు తప్పించుకుని ఏట్లోకి పారిపోయేడు. కుక్కని తరిమినట్టు తరిమి యిసకలో పడదోసి ఆవురావురుమనే సింహంలాగ గుండెల మీద కూర్చున్నాను.

''లంజకొడకా! నాబతుకు బుగ్గిసేసి నావు సాల్దంట్రా?. నా గంగిమీదకే ఎగబడినావూ?. ఎన్ని గుండెల్రా నీకూ!.... పొగరెక్కున్నావు . కొవ్వెక్కలాగేస్తన్నను సావరా. .నప్పుగాడిద కొడకా'' అని కసితీరా ఒకటి కాదు రెండు కాదు చేతికొచ్చినన్ని పోట్లు పొడిచేను.

చివ్వు చివ్వున రక్తం చిమ్మింది. తన్నని పైకితల్నా నా మొహం అంతా ద్వేషంతో పులిమేసింది.

ఊరుని కాదని, అయిన వాళ్ళని కాదని ఏరికోరి తెచ్చుకున్న నా గంగిని - నేను మనసుపడ్డ గంగిని నా కళ్ళముందే చెరిచినందుకు కసా పిసా పొడిచేసేను. లేనిపోని నేరాలు మోపి నామీద కలక్టరుకి అర్జిలు పెట్టించి, దొంగసాక్ష్యాలు పలికించి నా మునసబుగిరీ వూడగొట్టించినందుకు ఒకపోటు, అధికార్లని కతికించి ఆ మునసబుగిరీ తనే కాజేసినందుకు యింకోపోటు, ఊళ్లో పోస్టుమాస్టరు వుద్యోగానికి దరఖాస్తుపెడితే దానికీ అడ్డు తగిలి అదీ కాజేసినందుకు మరోపోటు. బక్కచిక్కిన వాళ్ళ కడుపు కొడుతున్నందుకు పోటుమీద పోటు. ఒకటా రెండా వాళ్ళ దుర్మార్గాలు? ఎన్నని చెప్పనూ .ఎన్నిసార్లు పొడవను? చెయ్యి ఫీకిందాకా పొడిచేను. నా రక్తదాహం తీరలేదు. నాపగ చల్లారలేదు. ఇసకలో పడున్నాడు రాజు. లేచి కసితీరా కాళ్ళతో ఎడాపెడా తన్ని యీడ్చి పారేశాను. అలిసిపోయి చేతులూ కాళ్లూ కడుక్కుంటూ ఏటిపాయలో మొహం చూసుకున్నాను. నా నోటికి అటూ యిటూ కోరలు తిరిగినట్టున్నాయి. కొనదేరినా చెవులు కొమ్ముల్లాగ నిక్కబొడిచేయి. మందని వేటాడి ఒగరుస్తున్న పులిలా నీళ్ళు తాగుతున్నాను. నాకసితో ఏరు ఎర్రబారి కరిగిన మంటలా పాడుతోంది.నన్ను చూసి నేనే జడుసుకున్నాను.

ఆవేశపు ఏడు పెదరాజు, ప్రెసిడెంటూ వేడి, వేడి గారెలూ. కోడి మాంసం లగా యిస్తూ ఊళ్ళో పేకాడుకుంటున్నారు. అబద్ధాల పుండాకోర్లు కళ్ళతో చూసినట్టు నామీద సాక్ష్యం చెప్పేరు. శవాన్ని యీడ్చినట్టు ఏట్లో ఆనవాళ్లు చూసి, పోలీసు వాళ్ళతో గూడుపుఠాణీచేసి, కధ కల్పించి కోర్టులో పేలేరు. ఒక నిజం చెప్పడానికి ఎన్ని అబద్ధాలాడేరో చూడండి. అవును మరి-నిజానికి ఋజువేవిటి? ఋజువులూ సాక్ష్యాలూ కావాలంటే నిజం కూడా అబద్ధాన్నే పట్టుకు పాకులాడాలి.

నేనూ ఒక అమ్మపాలు తాగిపెరిగిన వాణ్నే. పచ్చి రక్తం తాగి పోతరించలేదు నాలో పసిపాపావుంది. గుర్రుపెట్టే అడవి జంతువూ వుంది. పాలబుగ్గలతో, తేనె బుడగలతో, బోసినవ్వులతో ఉక్కూ-ఉంగా అని మనిషిని మురిపించి మైమరపించే పాపకింక పెట్టి రెచ్చిపోతే బొంగ్రుడుమని దిక్కులు పగిలేలా బొబ్బలెడుతుంది. సింహంలా జూలు దులిపి, ఉక్కుగోళ్లు విప్పి పంజా విసురుతుంది. విషం లాంటి ద్వేషం పెల్లుబక నంతకాలం నాలోనూ మాకవత పాల వెల్లువలా పరవళ్ళు తొక్కింది. అది కలిగిపోయి బాడీ బందా కలగా పులగంవై బుడ బుడమని హాలాహలం పొంగులెత్తి పొగలు రేగి సెగలు కక్కింది. ఒక మనిషిని అమానుషంగా క్లైమా చేసి, ఆ రక్తంలో మొహం తడుపుకుని, దాహం తీర్చుకోడం పిశాచాల పనే—కాని—తడి గుడ్డతో గొంతుకలు కోసేస్తూ నవ రంధ్రాలూ చూసేసి మనిషి గిలగిల తన్నుకుంటుంటే చూసి సంబరపడే ఆంతాయిల కన్న కరుకు పిశాచాన్నా?

మూడు వందల గడప మాది. మూడు కుటుంబాలు మా రాజువి. తర తరాల నుంచొస్తున్న మా బతుకు దోచుకున్నారు. కోపరేటీవు బేంకిలో తిష్ట వేసేరు. పంచాయితీ వారిది, పరిషత్తు వారిది; ప్రభుత్వమే వారిది. దిక్కూ మొక్కూ లేని గూడెం వాళ్ళతో చేతులు కలిపేను. కొండ వార రాయీ రప్పా ఏరి పారేసి, పలుగురాళ్ళు పగలగొట్టి, కాలవలు తవ్వి, ఏతాం ఎత్తి ఎముకలు సున్నం చేసుకున్నాం. కండలు కరగబోసి ఒళ్లు హూనం చేసుకున్నాం. బంజరులో బంగారం పిండుకుందామనుకున్నాం. తీరా పంట చేతికొస్తుందనుకునే సరికి రాజుగారి పాలికాపులు హరిజనులై పోయేరు. గూడెం వాళ్ళు మాత్రం మాల వాళ్ళుగా మిగిలిపోయేరు. రాజుగారి పాలికాపుల పేర రెవిన్యూ బోర్డు నుండే పట్టాలు రెక్కలు కట్టుకు మరీ వాలేయి. నెత్తిమీద చెంగేసుకుని—అది కూడా చింకి చెంగేసుకుని బయటకొచ్చేసేం .. కష్టం మాది, పంట వారిది. మాగాణి అంతా వారిదే! బంజర్లన్నీ పేరుకి మాత్రం పాలికాపులవి. మాకు అప్పు పుట్టదు. విత్తనాలు దొరకవు. ఎరువులు కరువు. కాలవ పారదు. మాకు కూడు లేదు.



గుడ్డ లేదు; తలదాచుకోను గూడు లేదు. నాలుగు మూలల నుంచీ వేట కుక్కల్లాగ తరుముకొచ్చి నిలవ నీడ లేకుండా చేసే స్తున్నారు. అది చాలక నా వలపునే బండ మీదేసి, చిదక బాది, కసాయి వాళ్ళలా ముక్కలు ముక్కలుగా చేసేరు. గంగి - నా గంగి అవమానం భరించలేక మాయమై పోయింది. ఆ మర్నాడు పూరపతల చెరువులో శవం తేలింది. నాకేం యిల్లా? వాకిలా? పిల్లా-జల్లా? నా ఊపిరి గంగి .. గంగి. అది గంగపాలై పోయింది. ఇంక నేనెవరి కోసం బతకాలి?

నా ప్రాణం గిలగిల తన్నుకుంటోంది. ఉరిశిక్షకి బెదిరి కాదు. నాయస్థానంలో నిజం చెప్పలేక పోయినందుకు. గొంతుక బిగుసుకుపోయి నోరు నొక్కుకు పోయినందుకు. నేనెప్పుడో చనిపోయేను. మృత్యువు కోరల మధ్య తగులుకుని రక్తం కక్కుతూ నా పీక వేలాడుతోంది. జీవితం కొడిగట్టే సమయంలో, చావు బతుకుల సంధిలో పలవరిస్తున్నాను.... చేసిన పాపం చెబితే పోతుందని కాదు. నేను పాపం చెయ్యలేదు. కడుపులో కెళ్ళతున్న బాధ భరించలేక, గుండెల్ని సుర సుర నాకుతున్న మాట ఓర్చుకోలేక... అంతే! జైలువార్డరుని పట్టి సంపాదించిన పెనసిలు ముక్కతో ముల్లరిగే వరకూ బక్కురుతున్నాను. కటకటాల వెనక, గుడ్డి వెలుగులో చిత్తు చెత్తకాయితంమీద నా గుండె పెకలించి మరీ చెబుతున్నాను.

ఇది నా ఆఖరి వీలునామా, యిది నా చివరి సంజాయిషీ. నా జీవితంలో నేరాలూ, శిక్షలూ, ఆకలీ, దుఃఖం, అవమానం, అసహాయతా-అన్నీ ఈపందికొక్కులు .. దేశం బొక్కసం బుక్కితినే యీ పంది కొక్కులే? ఈ మేక వన్నెపులులే కల్పించేయి. వాటికి యీ సమాజంవే అండ దండలుగా నిలిచి పహరా కాస్తోంది. నా జీవితంలో సిగ్గు పడవలసిన దౌర్భాగ్యం ఏదేనా వుంటే అది యీ పందికొక్కులకే చెందాలి. అది ఈ సమాజానికే అంకితమై పోవాలి. అన్యాయాన్నీ, అధర్మాన్నీ కనీసం ఎదిరించి ప్రతిఘటించేనన్న తృప్తి అనేది నాకేవేనా వుంటే—అది నాతో బాటు సమాజం వేసిన కాటుకి మూడి మసై పోయిన నోరూ వాయా లేని మూగ జీవాలకే చెందాలి. నాతో దుఃఖం, గడ్డు పేదరికం నవ్వుతూ పంచుకున్న ఆ దిక్కుమాలిన వాళ్ళకే అంకితం కావాలి.

నేనాట్టే చదువుకోలేదు. ఆ నోటా ఆ నోటా విన్నవే! అధికారంతో కొవ్వెక్కి గోవుల్లాంటి అమాయకులకి నిలవ నీడ లేకుండా చేసి మనిషి మచ్చరిస్తే పరశురాముడేం చేసేడు? ఎవడో చేసేడని వాడొక్కడినే హతవార్చి వూరుకోలేదే! జాతి జాతిమీదే పగబట్టి పుచ్చెలెగర గొట్టేడు. కన్నూ మిన్నూ గానక హిరణ్యకశిపుడు లోకాన్నే మింగెయ్యబోతే ఏవైందు? నరుడిలో సింహం గాండ్రుమని గర్జించింది. పిచ్చెక్కి ప్రళయ తాండవం చేసింది. డొక్క చించి పేగులు జంజాలు వేసుకుంది. దారుణ హింసా కాండతో, మారణ హోమాలతో ధర్మసంస్థాపన జరగాలని నేననడం లేదు. జాతికి చెంద వలసినదంతా తెగమెక్కి బలిసి పిచ్చల విడిగా - పందికొక్కులు నన్ను చుట్టు ముట్టేయి. దారులు మూసేసి మూలకి తరిమేయి. దిక్కుమాలిన పిల్లైపోయి కయ్ మని తిరగబడ్డాను. నేను చేసింది న్యాయం, ధర్మం, సమంజసం అని మిమ్మల్ని సమర్థించమనడం లేదు. చేసిందానికి నేను ఉరికంబం ఎక్కుతున్నాను. మర్తు వదల్చుకుని ఒక్కమారు కళ్లు తెరిచి చూడండి. ఏ పరిస్థితులు నాలో యీ పిశాచాన్ని రెచ్చగొట్టి రాకాసిని చేసేయి? అవి ఎవరు కల్పించేరు? నాకెందుకు ఆ మ్మ వారు పూనింది? ఈ రాబందులకి అండదండలెవరు? ఏది గూడు? ఈ కుళ్ళు కడిగి పారెయ్యాలంటే ఏంచెయ్యాలో చెప్పండి? స్థిమితంగా ఆలోచించే చెప్పండి?

నా బతుక్కి ఎసరు పెట్టి, నా వలపు ధ్వంసం చేసి, అనాథల నోట మట్టిగొట్టిన మునసబు రాజుని—పీనుగుల్ని పీక్కుతిని కొవ్వెక్కిన గుంటనక్కని నిర్దాక్షిణ్యంగా పొడిచి పింపేను. దారుణంగానే చంపేను.

మరేం చెయ్యమంటారు.. .?

బొజ్జమ్మా- బొచ్చుకుక్కా

శ్రీరంగం ఎ.శ్రీనివాసరావు



బొజ్జమ్మ అన్న పేరు పాత చింతకాయ పచ్చడిలా ఉండొచ్చు. ఆ పేరు వినగానే యాభైయేళ్ల ఆడవాళ్లు గుర్తుకు రావాచ్చు. కాని ఈ పద్దెనిమిదేళ్ల పడుచు పేరు మాత్రం అదే. వాళ్ల తాతలు జమీందార్లు అంచేత అమ్మమ్మలు కూడా జమీందారిణులవడంలో ఆశ్చర్య లేము. తాతల పేర్లు మనవలకి. అమ్మమ్మల పేర్లు మనవరాళ్ళకి ఆస్తులతోపాటు రావడం వంశ పారంపర్య హక్కులాంటిది. అలాగే ఈవిడ అమ్మమ్మ పేరు బొజ్జమ్మన్నారావు. రావడం ఆ వేరే అయినా పిలవడంలో సౌకర్యం కోసం అది బొజ్జమ్మగా రూపాంతరం చెందింది.

బొజ్జమ్మకి పేరుతోపాటు ఇంకో ఏభై మంది మరో ఏభై ఏళ్ళపాటు అజీర్తి రోగం వచ్చేలా తిన్నా తరగని ఆస్తుంది. తిరగడానికో లారీ లాంటి చిన్న కారుంది. కాలేజీలో అయిపోని చదువుంది. బతికుండి ప్రాక్టీసు చెయ్యని తండ్రి లాయరున్నాడు. ఆయనకి యీవిడ నోట్లో మాట బయటకి రాకముందే అమలుపరిచే మంచి మనసుంది.

ప్రపంచంలో రకరకాల మనుషులకి రకరకాలైన సరదాలు, ఇష్టాలూ ఉంటాయి. కొందరికి కొబ్బరుండలంటే ఇష్టం ఉండొచ్చు. కొందరికి కొత్త బట్టలంటే ఇష్టం ఉండొచ్చు. కొంత మందికి సింహాలంటే ఇష్టం ఉండొచ్చు. ఇంకొంత మందికి సీతాకోక చిలకలంటే ప్రేమ కలగొచ్చు. కాని సాధారణంగా చాలా మందికి కుక్కల్ని పెంచడం అన్న సరదా చాలా పెద్ద హాబీ లాంటిది. బొజ్జమ్మకీ ఆ సరదా ఉంది. కాని ఒకేరకమైన ఇష్టంలో మళ్ళీ చాలా రకాల ట్విస్టులుంటాయి. ఫర్ ఎగ్జాంపుల్ కొంత మందికి పెసరట్లంటే

ఇష్టం ఉందనుకుందాం. వాళ్ళంతా పెస రట్లు ఒకేలా ఉంటే అంత యిదిగానూ ఉంటారనుకోవడం చాలా పొరపాటు. కొంతమంది ఉత్త పెసరట్లు, ఇంకొందరు దాన్ని ఉప్మాతో కలిపి, మరికొందరు అందులో అల్లం, జీలకట్ట, ఉల్లి ఎక్కు వగా వేసి తినడం అంటేనూ ఎలాగయితే తేడాలు చూపిస్తారో అయ్యదేరీతిని కునక ములను పెంపుటయందు కూడ అనేక తెగలవారు కలరు. అల్సేషియనులవారు, వేటకుక్కలవారు, బుల్‌డాగులవారు, ఊరకుక్కలవారు, బొచ్చుకుక్కలవారు అందు ముఖ్యులు. అయితే బొజ్జమ్మకి దీంట్లో చివరగా చెప్పిన బొచ్చుకుక్క వెగకి రాణీ లాంటిది. ఆమెకి బొచ్చుకుక్కలంటే ఎంత ప్రాణం అంటే హఠాత్తుగా భగ వంతుడే గనక ప్రత్యక్షమై నీకు జన్మ రాహిత్యాన్ని ప్రసాదిస్తానంటే ఆమె కళ్ళ నీరు పెట్టుకొని తనకింకొక్క జన్మలో బొచ్చుకుక్క జీవితాన్ని యివ్వాల్సిందని ప్రాధేయ పడుతుందనడంలో అతిశ యోక్తి ఉండదన్నవారని అమ్మ శక్తి తిని వేయును.

అందువల్ల యీనాడు బొజ్జమ్మ దగ్గర కొంచెం రక్తమాంసాయి, ఒక ప్రాణం. ఇవన్నీ కనపడనంత బొచ్చు ఉన్న ఓ కుక్క ఉంది. అయితే ఇది కేవలం బొచ్చుకుక్కగా పిలువబడదు. దీనికి పేరుంది. ఆ పేరు పెట్టడానికి బొజ్జమ్మ చాలా కష్టపడింది. చరిత్రలు చూసింది. పురాణాలు చదివింది. పెద్దల్నడిగింది. పిన్నల్ని బతిమాలింది. చివరికి ధీరో దాత్తంగా ఉంటుందని 'సీజర్' పేరు స్థిరపరిచింది. ముద్దుగా 'సీజూ' అనీ, మరీ ముద్దొచ్చినప్పుడు (సాధారణంగా వచ్చేది) 'జూ' అనీ పిలుస్తుంది.

అయితే రోజులన్నీ ఓలాగే ఉండవు. ఎంతమంచి వాడికైనా కష్టాలు తప్పవు. అలాగే బొజ్జమ్మ కూ్కడా వచ్చింది. మనసు భూకంపం వచ్చినట్లు తల్లడైంది. యుద్ధంలో ఓడిపోయి ఖైదీగా చిక్కిన నెపోలియన్ కాని, భార్యా పిల్లల్ని రాజ్యాన్ని కోల్పోయిన హరిశ్చంద్రుడు కాని. అశరీరవాణి మాటలు విన్న కం సుడు కాని అలా అయిపోయుండరు. అందుకు కారణం ఆవిడ పరీక్ష పోవడం దొంగలు సునసున్ని లేక యింట్లో వస్తు లివ్వు ఎత్తుక పోవడం. తండ్రికి జబ్బు చెయ్యడం లాంటివేమీ కాదు. ఆమె ఆరాధ్య జజంతువు సీజర్ రెండు రోజుల నుంచి తిన్న మాంసాహారాలు, బ్రిటా నియా బిస్కత్తులు. శ్రేష్ఠమైన పాలు కడుపులో ఉంచుకోక గర్భిణీ స్త్రీలా వాంతులు చేసుకోవడమే అందుక్కారణం అయితే అందుక్కారణం తెలియని బొజ్జమ్మ రెండురోజులపాటు నిద్రాహా రాలు మాని, కాలేజీని తాత్కాలికంగా మూసేసి హుమయూను పక్కన బాబరు లా దానిప్రకనే గడిపింది. అయితే ఫలితం లేకపోవడం వల్ల వెంటనే దాకిని ప్రత్యే ఛటుడినిచ్చిపశువులాస్పత్రికి పంపించింది.

అయితే తిరిగొచ్చిన సీజరుకి పాత జబ్బుపోయి దాని స్థానే కొత్త జబ్బు ప్రవేశించింది. ఈ జన్మలో ఉన్నవాడికి హఠాత్తుగా పాత జన్మ జ్ఞాపకం వచ్చిన ట్లుగా మారిపోయింది. ఇంట్లో మనుషు లందరినీ బొజ్జమ్మతోసహా చూసినపుడు వింతగా మొరగటం మొదలుపెట్టింది.

ఆమెకీ మార్పు ఆస్కారు ఎవార్డు వచ్చిన ఇంగ్లిషు సినిమాలా అర్థంకాకుండా పోయింది. అంతే కాక అది తన వాసన కూడా చూట్టం లేదన్ని బెంగ పుస్తకానికి పట్టిన చెదలా పట్టుకొంది.

అయితే కొన్నాళ్ళకి ఎలాగయితేనేం మళ్ళీ ఇద్దరి మధ్య స్నేహ సంబంధాలు నెలకొన్నాక దాన్ని ఒళ్ళోకి తీసుకొని పసిపిల్లవాడిలా నిమిరే కన్నతల్లిలా దాన్ని తమిడి చూసిన బొజ్జమ్మకి వెంటనే షాక్ తగిలినట్లయింది.

''అవును అది తన సీజరు కాదు. తన సీజరుకి ఎడం చెవికింద చిన్న మచ్చ ఉండేది. ఈ నకిలీ సీజరుకిలేదు. తన 'జూ' కుడి కన్ను దగ్గర కొంచెం బొచ్చు ఊడిపోయి ఉండేది. కాని యీ దూ్ని కేటు కలా లేదు. కాని ఏమిటిది? ఎలా జరిగింది? వైద్యంచేస్తే వికారాలు పోత యి కాని ఆకారాలు మారతాయని ఎక్కడా లేవే కాబట్టి అక్కడే ఆస్పత్రిలోనే ఏదో జరిగింది ఎవరో తన ఒరిజినల్ని ఎత్తుక పోయారు, బహుశా స్పై సినిమాల్లోలాగ డిటెక్టివ్ నవల్లో లాగ ఏ వెయ్యిరూపా యలో దీని కడుపుకి కట్టి పలానా చో వదులత్తే తన సీజర్ని తనకిస్తామని ఎ రేనా దుండగులు అనడానికి చేసుండొచ్చు ఆ అభిప్రాయం కలిగేక అటువంటి ఉత్త రం కోసం ఎదురు చూసింది. కాని అవేమీ జరక్క పోడంవల్ల చేయగలిగిం దేమీ లేక 'ఏ బొచ్చుకుక్క అయితేనేమి'

అన్న వేదాంతాన్ని అవలంబించి దీంతోనే సర్దుకోవడం మొదలు పెట్టింది. (దాని జ్ఞాపకాలు మరుపురాకపోయినా)

2

సాధారణంగా ఎదిగిన పక్షులు గూళ్ళ లోంచి ఎగిరిపోతాయి, ఎదగిన మగ పిల్లలు ఉద్యోగానికి వెళ్ళిపోతారు: అలాగే ఎదిగిన ఆడపిల్లను అత్తారిళ్లకు వెళ్లడం పరిపాటి. బొజ్జమ్మ నాన్నగారికి ఆమె (కుంపట్లకాలం పోవడం వల్ల) గుండెల మీది గాస్ స్టవ్‌లా ఉందని అనిపించింది, అందువల్ల ఆయన జీవితంలో చేసే ఈ ఒక్క పనైనా బాగా చేద్దామన్న ఉద్దేశంతోటి తన కారుకి కొత్త టైరుల రిగేలా తిరిగాడు, అయి తేవచ్చిన సంబంధాలన్నిటిని బొజ్జమ్మ టెన్నిస్‌లో అవతలి వాడి బంతిని ఇవ తలవాడు స్మాష్ కొట్టి నట్లు తిరగ్గొట్టేసింది. అయినా అవి ఓపికున్న ఆటగాడి బంతుల్లా) బంగాళాఖాతం లోని వాయుగుండాల్లా) రావడం మానలేదు.ఈ ఆటలో బొజ్జమ్మ తండ్రి నోరు లేని ఎంపైర్ అయిపోయాడు.

అయితే అన్ని సంబధాల్లోకి ఒక్క సంబంధం మాత్రం ఆయనకి చాలా బలమైన కేసులా కనబడింది. ఆ కుర్రవానిపేరు శివరావు. పేరుకి బూడిద రాసుకునే వాడైనా అతను బంగారంలాంటి ఉద్యోగం . చాలా ఆస్థి; చచ్చిపోయిన బంధు బలగం ఉన్నవాడు. జనరల్‌గా మగవాడికి అందం అక్కరలేదని అభిజ్ఞుల అభిప్రాయమైనా అందంగా ఉండడం అతని తప్పుకాదని మాత్రం వారు ఒప్పుకోక తప్పదు. అందువల్ల బొజ్జమ్మ తండ్రి బొజమ్మని ఒక్కసారి హీరో ఛాన్సిమ్మని బతిమాలే నవక నటుడిలా బతిమాలి పెళ్ళి చూపుల్ని జరిపించేశాడు ఈ సంబంధంలో ఆనంగీకారాని కారణాలు కానీ అంగీకారానికి అర్ధంలేని బొజ్జమ్మ కికన పథలేదు, కాని అంతకు మించి అతన్ని చూడగానే యీ నకిలీ సీజరెండుకలా పెళ్లీ పెద్దెలా హడావిడిగా తిరిగిందో మాత్రం అర్థం కాలేదు,

3

ఒకరోజు మధ్యాహ్నం ఇంగ్లీషు సినిమా మేట్నీకి వెళ్ళిన బొజ్జమ్మకి హాల్లో శివ సాక్షాత్కారం జరిగింది. సినిమా వదిలేక అతనామె పాదధూళి తనింట్లో పడెయ్యమని మర్యాదగా అడగడం ఆమె కూడా మర్యాద కోసం వొప్పుకోడం జరిగేయి.

అయితే ఇంట్లోకి వెళ్ళగానే మాత్రం అచ్చు సీజరు (నకిలీ) లాంటి బొచ్చు కుక్క ఆమె చుట్టూ సూర్యుడి చుట్టూ తిరిగే భూమిలాగ తిరుగుతూ మూలుగుతు గెంతడ మొదలెట్టింది. ఆ జాతిమీద తన కున్న అవ్యాజాను రాగాన్ని పురస్కరించుకొని ఆఫీసరింటికెళ్ళి చొంగ కార్తున్న వికారపిల్లడిని ఎత్తుకున్న గుమాస్తాలా కాకుండా. చాలా సహజంగా ఎత్తుకుంది. కుతూహలం కొద్దీ పరీక్షించిన ఆమెకి తన గుండె హఠాత్తుగా ఎడమనుంచి కుడి వైపుకి మారినట్లునిపించింది. తనున్న ఈ శివుడి ఆశ్రమం హఠాత్తుగా నిజం కైలాసంగా మారినట్లనిపించింది' కారణం ఆమె చేతుల్లో ఒదిగిపోతున్నది ఆమె

ఒరిజినల్సీజరు. ఆమె ఆనందం ఒక్కసారి పగిలిన కుండలోని నీళ్ళలా ప్రవహించబోగా అతికష్టమీద నిగ్రహించుకొని అతనితో'

"మీ కుక్క చాలా మంచిదండి.కొత్త వాళ్ళని చూసి కూడా అసలు అరవదు" అంది.

"అవునవును అలాగే ఉంది. ఇది పూర్వం నన్ను చూస్తే ఏంద్రొకత్సని చూచిన సింహంలా ఉండేది. కాని ఇపుడు ఏనుగును చూచిన సింహంలా చూస్తోంది పోనీలెండి కనీసం మిమ్మల్నయినా గౌరవించింది" తపించాడు శివరావు.

"ఎప్పట్నుంచీ నండీ యిలాగ? ప్రశ్నించింది.

ఆ మధ్య దానికి జబ్బు చేస్తే హాస్పిటల్ కి పంపించానండి, ఆయనేం చేశాడో తెలీదుగాని కొండ నాలుక్కిమందిస్తే ఉన్న నాలుక కూడా ఊడిందని యిలా తయారయ్యింది.

దాంతో బొజ్జమ్మ సందేహాలన్నీ తెలుగు సినిమా చివరసీనులో హీరోమీద హీరోయిను కున్న అనుమానాలు పటాపంచలయినట్లు విడిపోయాయి' కాసేపెలాగో అతనితో మాట్లాడింది,

"ఇంక వెళ్లొస్తానండి" అని చెప్పి కణ్వాశ్రమాన్ని వీడలేక వెళ్ళిన శకుంతల్లా సీజర్ను వదల్లేక వదల్లేక ఇంటికి వెళ్ళిపోయింది.

ఆరోజు రాత్రి ఆమెకి నిద్రపట్టలేదు' "అయితే అదన్నమాట అసలు కథ. అందుకే ఇలా అయ్యింది. తనింట్లో ఉన్న నకిలీయే అతనన్నమాట. పోనీ ఇప్పటికైనా అతనితో జరిగిందంతాచెప్పి మళ్ళీ తన సీజర్ని తను తెచ్చుకుని దీన్ని తనికిచ్చేస్తే. కాని అలాగయితే ఇది తన కుండదు' ఎంత తను చిన్నప్పట్నించి పెంచకపోయినా ఇది మాత్రం తనంటే ఎంతో ప్రేమగా ఉంటోంది. చూస్తూ, చూస్తూ ఎలా వదులుకొనేది. అయితే మరెలా? అవ్వా కావాలి, బువ్వాకావాలంటే ఎలా కుదురుతుంది" అని మనసులోకి ఏపాయింటూలేక అవస్థపడుతున్న లాయరుకి కేసులో అతి ముఖ్యమైన పాయింటా తట్టినట్లు మెరుపులాంటి ఆలోచన వచ్చినది. "పోనీ అతన్ని పెళ్ళాడేస్తే అవును అంతకు మించి వేరే మార్గంలేదు. అందులోనూ అతనేవీ కురూపికాడు. ముష్టివాడు కాడు పైపెచ్చు బొచ్చుకుక్క అంటే ప్రేమున్న వాడు. అంతా సంతోషిస్తారు. తన కోరికా నెరవేరుతుంది" అన్న నిశ్చయానికి వచ్చింది.

4

వెంటి రాత్రి గదిలో కొచ్చిన బొజ్జమ్మని బుజ్జగించిన శివరావు.

"నువ్వు నన్ను కాదంటావేమో అనుకున్నాను. అందర్ని కాదన్న నీకు నాలో కనపడ్డ ప్రత్యేకత ఏమిటి'. అని అడిగేడు

"మిమ్మల్ని చూసికాదు మీ కుక్కని చూసి" అన్న బొజ్జమ్మ మాటలోని నిజం అర్థంకాని శివరావు ఆమెతోని హాస్యానికి ఆనందించేడు. *



మొదటి ఉత్తరం డిక్టేట్ చెయ్యటం అయిపోయింది రెండవది డిక్టేట్ చేస్తున్నాడు అమరేంద్ర తన స్టెనోకి. "విత్ రెఫరెన్స్ టు యువర్ లెటర్ డేటెడ్....డేటెడ్....'' యిలా చెప్పిందే చెప్పి ఒక్క నిమిషం ఆగాడు అమరేంద్ర.

మొదటి లెటర్ డిక్టేట్ చేస్తూండగా కూడా ఒకటి రెండుసార్లు పరధ్యానంగా చెప్పిందే చెప్పటం వలన ఆమె తలెత్తి చూసింది. ఆ వెంటనే సర్దుకుని గబగబా మిగతాది పూర్తిచేశాడు. కానీ ఈసారి అమె తలెత్తి అతనికేసి చూడలేదు. నెయిల్ పాలిష్ వేసుకున్న తన గోళ్ళకేసి చూసుకుంటూ వుండిపోయింది. అమరేంద్ర అంతటితో ఆపేసి, కిటికీ రెక్క మీద తన కుడి చెయ్యి ఆనించి, బైటికి చూస్తూ అలాగే నిలబడిపోయాడు. కిటికీకి అవతలగా, కేన్నాస్, డేలియా. బోగన్ విల్లా, ఒక దానితో ఒకటి పోటీ పడినట్టు విరగబూసి వున్నాయి. రెండు నిమిషాలాగి, ''సారీ ఏం చెప్పాను?'' అన్నాడు.

''....యువర్ లెటర్ డేటెడ్'' అంది తల వంచుకునే.

''యస్ టేక్ డౌన్'' అని మళ్ళీ కొంచెంసేపాగి ''చూడండి శోభాదేవీ మీతో ఒక మాట చెప్పాలి, ఇంత కాలంగా నా మనసులోని మాటని ఎప్పటి కప్పుడు మీకు చెప్పాలనుకుని ఈరోజు వరకూ సాహసించలేక పోయ్యాను. ఇది చెప్పే ముందు యింకో విషయం మిమ్మల్నడగాలనుకుంటున్నాను. మీ పుట్టిన రోజు కానుకగా ఆ ఎర్రగులాబీల గుత్తిని నిన్న మీకిస్తే దాన్ని మీరు తీసుకోకుండా ఎందుకింత నిర్దాక్షిణ్యంగా నా టేబిల్ మీద ఫ్లవర్‌వాజ్‌లో వుంచేసి వెళ్ళారు? మీ ఈ చర్య చూశాక నా మనసంతా ఆందోళనతో నిండిపోయింది. అయినా సరే ఎంతకాలం ఈ కోరికను బలవంతంగా నిగ్రహించుకుని ఆ భారాన్ని మొయ్యను? నావల్ల కావటంలేదు శోభా; మీకిష్టం అవుతే....మీరు మనఃస్ఫూర్తిగా అవునంటే నేను....'' అని అమరేంద్ర అంటూండగానే యింకా ఆ వాక్యం పూర్తిచెయ్యక ముందే ''వొద్దు....వొద్దు యింకేమీ చెప్పకండి నాకు'' అని కుర్చీలోనుండి ఒక్క వుదుటున లేచి తన రూమ్‌లోనికి పారిపోయింది శోభ. ఆమె కళ్ళల్లోని నీళ్ళనీ, మొహంలోని ఆందోళననీ చూచి అచేతనంగా నిల్చుండిపోయాడు అమరేంద్ర.


మరుసటి రోజు ఆఫీసుకి రాగానే ప్యూన్ ఒక ఉత్తరం తెచ్చిచ్చాడు అమరేంద్రకి. అర్జంటుగా వూరు వెళ్ళవలసొచ్చిందనీ, ఒక వారం రోజులు సెలవు గ్రాంట్ చెయ్యవంపిందనీ కోరుతూ, సెలవు చీటీ వ్రాసి పంపింది శోభ. సెలవు గ్రాంట్‌చేసి, ఆఫీసు పనిని తనూ టైపిస్టూ కలిసి పూర్తిచెయ్యాలని నిశ్చయించుకున్నాడు. నాలుగో రోజున బలరాం ఉత్తరం రాశాడు. కొత్తగా బిజినెస్ పెట్టబోతున్నాననీ. ఆ వ్యవహారాల్లో సలహా యివ్వటానికి వెంటనే బైలుదేరి బెంగుళూరు రమ్మనీ. వెంటనే బైలుదేరాడు అమరేంద్ర.

మొదటిరోజు బిజినెస్ వ్యవహారాలు మాట్లాడంతోటే సరిపోయింది స్నేహితులిద్దరికీ. రెండివ రోజు యింగ్లీషు పిక్చర్‌కి వెళ్ళి, తర్వాత ఏదైనా మంచి హోటల్లో భోజనంచేసి రావాలనుకుని బైలుదేరారు. ఏం చేస్తున్నా, ఎక్కడ తిరుగుతున్నా శోభమ గూర్చిన జ్ఞాపకమే వెన్నాడుతూండేంది అమరేంద్రను.

పిక్చర్ నుండి బైటికి వచ్చాక "రావోయ్ యివ్వాళ నిన్ను "కేబరే"కి తీసుకు వెళ్తాను, నీ పరధ్యానమూ, నిరుత్సాహమూ దెబ్బతో ఎగిరిపోతాయి అని అమరేంద్రను లాక్కు వెళ్లాడు బలరాం.

బెంగుళూరు సిటీలో నవ నాగరికుల మనుకునే వాళ్లూ, సంఘంలో పై మెట్టు మీద నున్న వ్యక్తులూ, రాళ్లూ యిటుకలకి బదులుగా రూపాయి నాణాలు ఒక దానిపైన ఒకటి పేర్చి భవనాలు కట్టించుకోగలిగినంత "నల్ల ధనం" వున్న వాణిజ్య వేత్తలూ, పావనం చేసే చోటు ఆ హోటల్. బైట పెద్ద డోమ్ వున్న దీపం క్రింద ఒక గుండ్రటి నీళ్ళతొట్టిలో ఒక పాలరాతి శిల్పం అమర్చబడి వుంది. నీటి కుండను తలమీద వుంచుకుని ఎడం చేత్తో సుకారంగా పట్టుకున్నట్టు మలచబడిన స్త్రీ విగ్రహం అది. ఆ కుండ లోంచి నీరు పైకి చిమ్ముతూంది. ఆ నీటి తుంపరలు పైనున్న దీపపు కాంతిలో క్షణంసేపు వజ్రాల్లా మెరిసి క్రిందికి రాలిపోతున్నాయి. హాలు దాటి లోనికి వెళ్ళే దారిలో ఫోం రబ్బర్ పాడింగ్ వున్న తివాసీ పర్చబడి వుంది. దాని మీధ అడుగు పెట్టగానే కాలు నాలుగంగుళాలు క్రిందికి దిగిపోతూ నడుస్తూంటే గమ్మత్తుగా అన్పిస్తూంది. ఆ గదంతా సుతిమెత్తటి కాంతితో అంటే సబ్ డ్యూడ్ లైటింగ్‌తో నిండి వుంది. వెయిటర్లు నిశ్శబ్దంగా అటూ యిటూ తిరుగుతూ సర్వ్ చేస్తున్నారు వచ్చిన వాళ్ళకి.

భోజనం అయ్యాక ప్రక్కనే వున్న రూంలోనికి దారితీశాడు బలరాం. దీపాల వెలుతురులో అక్కడున్న డాన్సింగ్ ఫ్లోర్ తళ తళలాడుతూంది. ఫ్లోర్‌కి ఒక ప్రక్కగా నలుగురైదుగురు ఏవేవో వాయిద్యాలు వాయిస్తున్నారు. దెమ్మదిగా ఒక్కొక్కరే వచ్చి అక్కడున్న సీట్లలో కూచోసాగారు. గంట పదకొండు కావస్తూండగా ఫ్లోర్ మీద వెలుగుతూన్న పెద్ద లైటు ఆరిపోయింది. ఆ తర్వాత ఆర్కెస్ట్రా ఆగిపోయింది. వెనువెంటనే మైక్‌లో ఎనౌన్స్ మెంట్ విన్పించింది. "నౌ యిట్స్ కేబరే టైమ్ ఎండ్ వి ప్రెజెంట్ యు టునైట్ 'లోలా'ద ఛా ఛా ఛా క్వీన్" అని. అంతలో ఏదో భారీ వస్తువు దబుక్కున క్రిందికి పడితే ఎంత శబ్దం ఔస్తుందో అంత శబ్దంతో ఆర్కెస్ట్రా ఖంగ్‌మంది. వెను వెంటనే ఫ్లోర్ మీది లైటు వెలగటమూ, నెమలి కంఠం రంగు సిల్కు శాలువ కప్పుకున్న ఒక నర్తకి అక్కడికి వచ్చి ఆర్కెస్ట్రా వాయిస్తూన్న పాశ్చాత్య సంగీతానికనుగుణంగా నృత్యం చెయ్యటమూ జరిగింది. డాన్స్‌లో కదలికలు వేగంగా వుండటం వలన ఆ యువతి రూపు రేఖలు సరిగ్గా తెలియటం లేదు, కానీ, ఆ దీపాల వెలుతుర్లో రంగు వేసుకున్న పెదవులూ కంటి పై రెపరీ రాసుకున్న గోల్డ్ డస్ట్, చెవలర్ మెడలోనూ వ్రేలాడుతున్న చవకబారు రాళ్ళ నగలు జిగేల్‌మంటున్నాయి. తల ఎగుర వేసినప్పుడల్లా జుట్టు మొహం మీదకి జూలులాగా పడ్తోంది. అయిదు నిమిషాలు అయ్యాక ఆ యువతి షాల్‌ని పక్కకి జారవిడిచింది. వక్షం మీద, నడుం క్రింది భాగానా, అరచేయంత బట్ట తప్ప మిగతా శరీరం అంతా అనాచ్ఛాది



కుటుంబము అంతటికి ఫోస్ఫోమిన్® వల్ల ఆరోగ్యము కలుగును
ఫోస్ఫోమిన్
• శక్తిని పెంపొందించును.
• ఆకలిని అధికము చేయును.
• సహన శక్తిని హెచ్చించును.
• శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువ చేయును.
SQUIBB
Phosfomin
SARABHAI CHEMICALS
ఫోస్ఫోమిన్...
ఆకుపచ్చని పండ్ల రుచిగల
విటమిన్ టానిక్
Shilpi HPMA-85A/70 TEL

తంగానే వుంది. ఇంతవరకూ నిశ్శబ్దంగా వున్న హాల్లో నవ్వులూ, గుస గుసలూ ప్రారంభమయ్యాయి. ఏవగింపుతో కళ్లు మూసుకుని కుర్చీకి జారగిల బడ్డాడు అమరేంద్ర. అతడికి ఒళ్ళంతా కంపరంగానూ నిప్పుల మీద కూచున్నట్టుగానూ వుంది. అలా ఎంతసేపు గడిచిందో తెలీదు. "అయిపోయింది యిక పోదాం రా" అన్న బలరాం పిలుపుతో సీటులోంచి ఒక్క వుదుటున లేచి యివతలకి వచ్చాడు అమరేంద్ర.


ఆవేళ అమరేంద్ర తన ఆఫీసుకి వచ్చి పని చూచుకుంటున్నాడు. ఇంకా శోభ డ్యూటీలో జాయిన్ అవటానికి ఒకరోజు వ్యవధి వుంది. రెండు రోజులు వూళ్లో లేనందువల్ల చెయ్యవలసినవి చాలా పనులున్నాయి. ప్రయాణం మూలాన బడలిక కూడా ఎక్కువగా వుంది. అయినా ఓపిక తెచ్చుకుని ఆరోజు పోస్టులో వచ్చిన ఉత్తరాలని చదువసాగాడు. ఆ ఉత్తరాల దొంతరలో అడుగున వుండిపోయిన శోభ దస్తూరితో వున్న వుత్తరం కన్పించగానే గబగబా చింపి చదువసాగాడు...

శ్రీ అమరేంద్రగారికి,

ఈ ఉత్తరంలోని విషయాలు నానోటితోనే మీకు చెప్పాలని యిన్ని రోజులుగా అనుకుంటూన్నా అందుకు తగిన అవకాశమూ, సాహసమూ ఈ రెండూ లేకపోయాయి. నేను మీవద్ద స్టెనోగా పని చేస్తున్నా రాత్రి వూట క్లబ్ డాన్సర్ని! మీరు నామీద ఆశలు పెంచుకుంటున్నారని తెలిసి నేను మీనుండి దూరంగా జరుగుతూ వచ్చాను. మీవంటి ఉత్తములకి నాలాటి స్త్రీ భార్యగా రావటం ఎవరు సహించినా నేను మాత్రం సహించలేను.

మెరిసేదంతా బంగారం కానట్టే మా నవ్వుల వెనుకా, తళుకుల వెనుకా, ఎన్ని కన్నీళ్ళు ఎన్ని వేడి నిట్టూర్పులు దాగి వున్నాయో ఎంతమందికి తెలుసును·ఉన్న డబ్బును ఏ విధంగా ఖర్చు చెయ్యాలో తెలీని వాళ్ళక్కడికి వస్తే, మాడే కడుపులతో వున్న మేము చిరునవ్వులని మొహాలకతికించుకుని వ్చాని నవ్వించి, కవ్వించి హుషారెక్కించాలి! వింతగా లేదూ·

బరువు బాధ్యతలు విస్మరించిన వ్యక్తి మా నాన్న. అమ్మ గుండె జబ్బు మనిషి, నాకొక తమ్ముడున్నాడు. నాన్న పేకాటకీ, త్రాగుడుకీ ఎక్కడి డబ్బు సరిపోయ్యేది కాదు. ఇంట్లో శాంతి అన్నది ఏనాడు నశించింది. ఇలాంటి పరిస్థితుల్లో కష్టపడి స్కూల్ ఫైనల్ పాసై. ఒక సర్టిఫికెట్ సంపాదించాను కానీ డిగ్రీలున్న వాళ్ళకీ దిక్కులేని ఈ రోజుల్లో నాకు ఎన్నిచోట్ల తిరిగినా వుద్యోగం దొరికింది కాదు. అమ్మ ట్రీట్మెంట్ లేకుండా మంచం మీద పడుకుని మూలుగుతూ వుంటే, విన్న నాకు గుండె తరుక్కుపొయ్యేది. నానాటికి దుర్భరం అయిపోతూన్న ఆ పరిస్థితుల్లో ఒకరోజు ఒక లోకల్ న్యూస్ పేపర్ లోని ఎడ్వర్టైజ్మెంట్ నన్నాకర్షించింది. అది ఒక ప్రముఖ హోటల్ వాళ్లు డాన్సర్ కోసం చేసిన ప్రకటన. వెంటనే ఎప్లయ్ చేశాను. వెయ్యి రూపాయల జీతం మీద నన్ను తీసుకున్నారు. కానీ అమ్మకి ఈ విషయం చెప్పకుండా దాచాను కానీ నాన్నకెలాగ తెలిసిందో కానీ, తెలి



సిన వెంటనే చేస్తూన్న వుద్యోగానికి రాజీనామా యిచ్చేసి ప్రతిరోజూ రాత్రి నాతో పాటు క్లబ్‌కి వచ్చి చిత్తుగా త్రాగేవాడు. కానీ నాకా జీవితం అంటేనే మొదటి రోజు నుండీ జుగుప్స ఏర్పడింది. ఆ రోజుల్లోనే టైప్, షార్ట్‌హాండ్ నేర్చుకుని పాసయ్యాను. హోటల్ మేనేజ్‌మెంట్ వాళ్ళే రెకమెండ్ చేసి నాకు మీ ఆఫీసులో వుద్యోగం యిప్పించారు. చేరేటప్పుడు వాళ్ళకి నేను మూడేళ్ళ కంట్రాక్టు వ్రాసిచ్చాను. ఇక ఆరు నెలలు మాత్రం వుంది. మొన్న మా హోటల్ వాళ్ళు వాళ్ళ బెంగుళూరు బ్రాంచికి వెళ్లి రమ్మని కోరటం వలన నేను సెలవు పెట్టి వెళ్ళవలసి వచ్చింది. ఆరోజు బెంగుళూరు హోటల్లో మిమ్మల్ని చూడగానే ఒక్క క్షణం నాగుండె లయ తప్పింది! కానీ ఆ రోజు మీరు నన్ను ఆ డ్రెస్‌లో, ఆ మేకప్‌లో గుర్తు పట్టినట్టు లేదు ఒకవేళ గుర్తుపట్టి వున్నా నేను సంతోషించి వుండే దాన్ని. కారణం మీరు నన్నవహించుకోవాలనీ, నాకు దూరంగా జరగాలనీ కోరుతున్నాను గనుక! ఆఖరి మెట్టు మీదున్న నేను మిమ్మల్ని ఏనాటికీ చేరుకోలేను. మీరు నన్ను మర్చిపోవాలని కోరుతున్నా నీ సమయంలో అందుకే రిజైన్ చేసి దూరంగా వెళ్లి పోతున్నాను. మీకు వుజ్వలమైన భవిష్యత్తు వుండాలనీ, జీవితంలో అన్ని శుభాలూ కలుగాలనీ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

సెలవు,
శోభ.

చాలారోజులకి అతడి కళ్లు తడి అయ్యాయి. వేడి నిట్టూర్పొకటి హృదయాన్ని చీల్చుకుని బైటికి వచ్చింది. *



శాంత, గుక్క తిప్పుకో ఇక నవ్వలేనన్నట్లు, అలసి కుండా నవ్వుతున్నదల్లా అతి పోయాను అన్నట్లు దుర్గ వైపు ప్రయత్నంమీద నవ్వాపుకొని, చూచింది.

దుర్గ కోపంగా ఇంకా కోపంగా తన పేచూస్తూఉంది. ఆమె కోపం చూసి శాంతకు ఇంకా నవొచ్చింది. నవ్వబోయిన శాంత నోటిని, దుర్గ గట్టిగా నొక్కుతూ.

"ఇంక చాలించుతల్లి! నీ నవ్వు"అంది

"నీ కోపం చాలించావు గనుకనా, నేను నవ్వు చాలించటానికి" శాంతి గడుసుగా పలికింది'

"అయినా! ఇప్పుడు నీవేమంత ఘన కార్యం చేశావని అంతగా నవ్వటానికి" అంది దుర్గ కోపాన్ని అణచుకుంటూ.

"లేకపోతే నేనేమంత కొంపలంటు కునేపని చేసానని నువ్వు అంతకోప పడ టానికి" అంత కోపంలోను దుర్గకు నవ్వొచ్చింది.

"అయినా నీలాంటి రాలుగాయికి, శాంత అని పేరుపెట్టిన మీ అమ్మానాన్న ల్ని అనాలి" అంది దుర్గ నవ్వాపుకుంటూ

"నీకూ పెట్టారుగా మీ అమ్మా నాన్న దుర్గా అని' ఎందుకూ? నీకేమయినా రోషముందీ? ఇంతకీ దుర్గా! నే చెప్పేది పూర్తిగా వినకుండానే అంత కోపమొచ్చిం దేం నీకు?

"ఇంకా పూర్తిగా వినాలా? నీవు ప్రారంభించగానే అర్థమైంది.

"ఏమని ప్రారంభించానేం?" అంది శాంత.

"చెప్పావుగా, ఈరోజు సాయంకాలం నాకోసం వో పక్షి థియేటర్ దగ్గర ఎదురుచూస్తుంటాడని" అంది దుర్గ.

"ఆ!—తరువాత—" అని ఏదో చెప్పబోయిన శాంత మాటకు దుర్గ అడ్డు వస్తూ'

"అపు తల్లి అపు. నీ కథ నేను విన దల్చుకోలేదు' అయిదు కావస్తూంది. నేనిం టికి వెళ్ళాలి. రోజు ఇంత ఆలస్యం చేస్తావేమని, కాలేజి నుంచి వెళ్ళగానే అమ్మ కోప్పడుతూంది" అంటూ దుర్గ లేవబోతుంటే, మళ్ళీ బలవంతాన కూర్చో బెట్టి.

"ప్లీజ్! వినవూ! అంతగా అయితే ఆంటీకి నేనొచ్చి చెపుతాను" అంటూ కూర్చో బెట్టింది. చేసేది లేక దుర్గ కూర్చుంది. శాంత పట్టుదల ఆమెకు తెలియకకాదు. శాంత చెప్పటం ప్రారం భించింది.

"నిన్న ఆదివారం పిక్చరు కెడదా మని నీకు ఫోను చేశానా? నీవేమో, ఏదో పనుందాని రానంటివి నేనూ మానేద్దా మనుకున్నాను. కాని, మరీ బోరుగా వుంటేనూ ఒక్కర్తైనే బయలుదేరాను' రష్‌గా వుంటుందేమోనని కాస్త ముందు గానేవెళ్ళాను. కాని అక్కడ జనం ఆట్టే లేరు. నేను కూర్చొన్న సీటుకి కొంచం ముందుగా అయిదారుగురు కూర్చున్నారు" అని చెప్పుకుపోతూ, దుర్గ వింటుందో లేదోనని ఆమె వైపు చూసింది శాంత. ఆమె శ్రద్ధగానే వింటున్నట్లు కనిపించింది శాంత మళ్ళీ ప్రారంభించింది.

పిక్చరు ఏమీ నచ్చలేదు. ఒకటే బోరు అని అంది శాంత.

"అవును. నీకన్నీ బోరే. క్లాసుబోరు. యింట్లో బోరు, పిక్చరు బోరు" అంటూ ఎత్తి పొడుపుగా అంది దుర్గ.

"సరేలే విను. ఇన్‌టర్‌వల్‌లో లైట్లు వెలగ్గానే ప్రక్కగా చూశాను. నేను కూర్చున్న వరుసలోనే నాలుగు సీట్లకు అవతల ఒకతను కూర్చున్నాడు. అతను నన్నే చూస్తున్నవాడల్లా నేనటు చూడ గానే తల త్రిప్పుకున్నాడు. అటువేపు కాఫీ కుర్రాడు వెళ్లుతున్నాడు. నేను పిలి చాను. కాని వాడికి వినపడలేదు. పోనీ లెమ్మని కూర్చున్నాను. ఆ ప్రక్క కూర్చున్నతను బయటికెళ్ళి కాసేపట్లో కాఫీ కప్పుతో ప్రత్యక్షమయ్యాడు."

"ఆ! అంది ఆశ్చర్యంగా దుర్గ.

"ఆ! మరి సరాసరి నా దగ్గరికొచ్చి హి....హి....హి....అంటూ మీరు కాఫీ కుర్రాణ్ణి పిలిచారు. వాడేమో వినిపించుకో లేదు. తీసుకోండి. హి....హి....హి...." అంటూ కాఫీ కప్పు నా నోటి కందించి నంత పనిచేశాడు. నేను కప్పు అందుకో టం ఆలస్యమయితే, నిజంగా అంత పనీ చేస్తాడేమోనని భయపడి కప్పు అందు కున్నాను.

వెంటనే అతను "థ్యాంక్యూ" అంటూ నా ప్రక్క సీట్లోనే కూర్చు న్నాడు పళ్ళికిలిస్తూ. యింతకూ అతను 'థ్యాంక్యూ' అన్నది నేను కాఫీ తీసు కున్నందుకా, లేక అతను నా ప్రక్కన కూర్చున్నందుకా? అన్నది నాకర్థం కాలేదు అంటూ దుర్గ వైపు చూసింది శాంత

దుర్గ "ఆ!" అని ఆశ్చర్యంతో తెరచుకున్న నోరు యింకా మూసుకోనే లేదు, అలానే కళ్ళప్పగించి చూస్తుంది. ఆమె రెస్పాన్సు చూసి శాంత, "ఇంక నోరు మూసుకోవోయ్." అంటూ నవ్వే సింది. దుర్గకు కూడా నవ్వాగలేదు.

"ఆ. తర్వాత" అంది దుర్గ కుతూ హలాన్ని దాచుకోటానికి ప్రయత్నిస్తూ.

"తర్వాతేముంది? నా పేరు, నేనేమీ చేస్తున్నది ఆదిగాగల వివరాలన్ని అడి గాడు. ఇది వీళ్ళకో జబ్బు అనుకొన్నాను నేను మనసులోనే.

"ఇంతకూ అన్నిటికి బదులు చెప్పావా?" అంది దుర్గ.


"ఆ. చెప్పాను మరి. చెప్పకపోతే ఎలా? అతనంత యిదిగా అడుగుతున్న పుడు. చెప్పటమే గాదు. నేను అంత ఓపికగా అతను అడిగిన వాటికి బదులు చెప్పినందుకు ఆ అబ్బాయి అలా ఐసయి పోయి, రేపు....రేపు....అంటూ కాసేపు నసిగి, రేపు పిక్చరుకు వెళదాము వస్తారా? అన్నాడు.

"నీ పని పడ్తానుండు" అని మనసు లోనే అనుకొని, ఏ పిక్చరుకు? అని అడి గాను. అతను సంతోషంతో కాస్త ఉబ్బి పోవటం వలన కుర్చీ కాస్త ఇరుకయిం దేమో, అదేపనిగా అటూ ఇటూ సర్దుకుని హి....హి....హి....అంటూ

"విషపు మనసులు బాగుందట" అన్నాడు

"ఆ. అదేం బాగాలేదట "పుండయ్యా

ఒక్క ఉతుకులో 3 దశలుగా పనిచేసి



డెట్ బట్టలను ఎక్కువ తెల్లగా ఉతుకుతుంది

—ఏ యితర పౌడరు కంటె

ఎలా చేస్తుందో ఎందుకు చేస్తుందో చూడండి:

1వ. దశ : డెట్‌లోగల ఒక ప్రత్యేకమైన పదార్థము బట్టలోనికి త్వరగా చొచ్చుకొనిపోయి, బాగా అంటుకొని ఉన్న మట్టిని కూడ సడలిస్తుంది—బట్టలు శుభ్రపడతాయి.

2వ. దశ : డెట్ మట్టిని వదలించిన తరువాత దానిని బట్టకు మళ్లీ అంటుకోకుండా చేస్తుంది—దుస్తులు శుభ్రపడతాయి. శుభ్రముగా ఉంటాయి.

3వ. దశ : డెట్ బట్టలకు అదనపు తెల్లదనమును కలిగిస్తుంది—బట్టలు పూర్వము కంటె ఎక్కువ తెల్లగా ఉంటాయి! (నీలి లేక తెలుపు చేసే పదార్థమును చేర్చనక్కర్లేదు).

డెట్ను నేడే కొనండి! స్వస్తిక్ ఆయిల్ మిల్స్, బొంబాయి

SHILPI HPMA 38A/70 TEL

నామం పెడతాను'' చాలా బాగుందట'' అన్నాను, అతను సరేనన్నాడు. ఈవేళ సాయంత్రం షో టిక్కెట్స్ తీసుకొని థియేటరు దగ్గర ఉండమని చెప్పాను. పాపం నా కోసం ఎదురు చూస్తుంటాడు'' అని కథ ముగించింది శాంత.

''పైగా, పాపం! అంటావు. నీకేదో జాలి వున్నట్లు, అలా చేస్తే అతనేమనుకుంటాడు? ఈ పెంకె పనులు చేయొద్దని నీ కెన్నిసార్లు చెప్పినా ప్రయోజనము లేదు.'' అంది దుర్గ.

''ఏమనుకుంటాడు? అక్కడ నా కోసం ఎదురు చూసి, చూసి ఈ అమ్మాయి నామం పెట్టింది'' అనుకుంటాడు. అంతేనా? సరేలే లే, వెళదాం'' అంటూ దారి తీసింది. ఇద్దరు బయలుదేరారు.

''రేపు మనకు టెస్టుందన్న సంగతి మరిచావా?'' దుర్గ జ్ఞాపకంచేసి మామూలు టైమ్‌కంటే గంట ముందుగా వస్తే ఇద్దరు కలిసి చదువుకోవచ్చని చెప్పింది. శాంత సరేనంది.

అనుకున్న ప్రకారం గంట ముందుగా శాంత వస్తుందని దుర్గ శాంత కోసం కాలేజి ఆవరణలో స్విమ్మింగ్‌పూల్ దగ్గర ఎదురు చూస్తుంది. శాంత ఎంతకూ రాలేదు. ఇక ప్రయోజనం లేదనుకుని క్లాసు కెళ్ళింది. తను క్లాసు కెళ్ళిన కాసేపటికి ఆలస్యంగా, ఆయాసపడుతూ, శాంత క్లాసు కొచ్చింది. టెస్టు అయిన తరువాత ఇద్దరూ బయటి కొచ్చారు.

''ఎకదుకంత ఆలస్యంగా వచ్చావు? టెస్టు బాగా వ్రాశావా?'' అని అడిగింది దుర్గ.

''అబ్బా! వుండవే! ఏదో వ్రాశాను కాని, పీకదాక తిని నేను ఆయాసపడి చస్తుంటే'' అపది శాంత.

''ఈ వేళప్పుడు ఏం తిందే?'' అంది దుర్గ.

''ఏం తిందేమిటూ? రా, చెబుతాను అంటూ దారి తీసింది. మరేమి గొడవ జేసిందోనని దుర్గ లోలోపల కంగారు పడుతూనే వెళ్ళింది. ఇద్దరూ కూర్చున్నారు.

''దుర్గా! నేనే, మనం అనుకున్నదానికంటే ముందుగానే బయలుదేరా నే, స్టాపింగులో బస్ ఎంతకూ రాలేదు; చేసేది లేక విసుక్కుంటూ అలానేనుంచున్నాను. అంతలో ఒక కారు నా ప్రక్కగా వచ్చి ఆగింది. అంతలో ఒకతను, దగ్గర దగ్గర 50 సంవత్సరాలుంటాయిలే. 'లిఫ్ట్' ఇవ్వనా అని ఇంగ్లీషులో అడిగాడు. నేను విననట్లుగా మొహం ఘటు తిప్పుకున్నాను. అతను డోర్ ఓపన్‌చేసి మళ్ళా అడిగాడు. సరేలెమ్మని ఎక్కి కూర్చున్నాను. ఇక త్రోవలో అంతా మామూలే. వెంటపడే జబ్బున్న వాళ్ళందరకూ ఉండే మామూలు ధోరణిలోనే అతడు చాలా ప్రశ్నలు అడిగాడు. మధ్యలో హోటల్ రావటంవల్ల నన్ను కనీసం అడగకుండానే హోటల్ లోపలికి దారి తీశాడు. వద్దన్నా వినిపించుకోకుండా, బోలెడు తెప్పించాడు. ఏలానూ వచ్చానుకదా అని బాగా తిన్నాను. మళ్ళా రేపు వస్తావా?'' అన్నాడు అని చెప్పి ఆపింది దుర్గ.

''వస్తానన్నావా?'' అని ఆతురతతో అడిగింది దుర్గ.

"ఛ! వుండవే! మధ్య నీ బోడి ప్రశ్నలు, బోడి ఆశ్చర్యాలు నీకు. వస్తా ననక రానంటానా? రేపు హోటల్ దగ్గర వెయిట్ చేయమని చెప్పాను. రేపు అక్కడ కాచుకుంటాడు. అందుకే ఇంత లేటయింది" అంది శాంత చాలా తేలికగా నవ్వేస్తూ.

శాంత ప్రవర్తన దుర్గకేమి నచ్చలేదు చెప్పితే అది వినిపించుకునే రకం కాదని తనకు తెలుసు. అయినా చెప్పకుండా వుండలేకపోయింది.

"శాంతా! నీవుచేసే పనేం బాగుండ లేదు. వాళ్ళకు బుద్ధి చెప్పాలనే వుద్దేశంతో నీవా పని చేస్తావు. కాని నీవు అలాంటి వాళ్ళతో తిరగటం ఎవరయినా చూస్తే ఏమనుకుంటారు?" అని అంది దుర్గ.

"అది తరువాత విషయం. కాని వీళ్ళకు ఇలా బుద్ధి చెప్పితేనే నాకు సంతోషము. లేకుంటే దుర్గా! వీళ్ళకివేంబుద్ధులు చెప్పు? తన చెల్లెలు ఎవరితోనయినా కలిసి తిరిగితే మందలించే ఒక అన్నయ్య, ఇతర్ల పిల్లలతో ఎందుకు స్నేహం చెయ్యాలని ప్రయత్నిస్తాడు? అతనా పని చేయటంవలన వాళ్ళ అన్నయ్యలు తన లాగ బాధపడతారని ఎందుకు ఆలోచించడు? తన కూతురు ఒక తప్పు చేస్తే ఓర్చుకోలేని తండ్రి ఇతర పిల్లల నెందుకు తప్పుదారి పట్టించాలని ప్రయత్నిస్తాడు? తనలాగే ఇంకొకరి తండ్రి బాధ పడుతాడన్న విషయం అతను ఏందుకు ఆలోచించడు? అయినా ఏదో తెలిసీ తెలియని వయసులో అబ్బాయిలు ఏదో చేశారంటే ఏదో అనుకోవచ్చు కాని, కొందరు పెద్ద వాళ్ళు కూడా ఇలా ప్రవర్తించటంలో అర్థ మేమిటి?" అంటూ శాంత చాలా ఆవేశంగా మాట్లాడింది. దుర్గ ఏమీ మాట్లాడలేదు. ఇద్దరు ఇళ్ళ వైపు దారి తీశారు.

*　　*　　*

నాలుగు రోజులుగా శాంత కాలేజికి రావటం లేదు. దుర్గ కంగారు పడింది. ఆ రోజు శాంతను గురించే ఆలోచిస్తూ స్విమ్మింగ్‌పూల్ దగ్గర సాయంకాలం కాలేజి అయిన తరువాత కూర్చుంది. శాంత వెనుక నుంచి వచ్చి దుర్గ కళ్లు మూసింది. దుర్గ కంగారుపడ్డా తరువాత శాంత అని గుర్తించి, నాలుగు రోజురు తనను చూడనందుకు నాలుగు సంవత్సరాలుగా చూడనట్లు అనిపించిందంటూ కారణం అడిగింది. శాంత పెద్దగా పోజు పెట్టి అటు తిరిగి కూర్చుంది.

"ఏమిటే నీ సన్పెన్సు? చెప్పు త్వరగా" అంది దుర్గ.

"అంత త్వరగా చెప్పే న్యూస్ కాద మ్మాయ్! చాలా గుడ్ న్యూస్. బాగా బ్రతిమాలుకుంటే కాని చెప్పను" అంది శాంత.

"అబ్బా! అలానే బ్రతిమాలుకుంటానులేవే! కావాలంటే నీకు ఐస్‌క్రీమ్ కూడా యిప్పిస్తా. విసిగించక త్వరగా చెప్పు" అంది దుర్గ. శాంత అమాంతం దుర్గను గట్టిగా కౌగలించుకొంటూ "నా పెళ్ళి" అంది. దుర్గ ఆశ్చర్యంగా నోరు చేటంత చేసుకుంది. తాను ఇంటినుంచి అదేపనిగా తీసుకొచ్చిన స్వీట్లు నాలుగు ఒక్కసారే దుర్గ నోటిలో కుక్కింది శాంత. దుర్గ వుక్కిరి బిక్కిరై పోయింది. కాసేపటికి తేరుకుని "ఏమిటి పెళ్ళా? నిజం

గానే? ఏమిటే ఈ సర్‌ప్రయిజ్ న్యూస్'' అంటూ శాంత చెవులు గిల్లింది దుర్గ.

''నిజంగానే, ఈ విషయం నీతో ముందుగానే చెప్పవలసింది. కాని నీవు కోప్పడతావని చెప్పలేదు. ఒక అబ్బాయ్ నన్ను చాలా కాలంగా ఫాలో చేస్తున్నాడు. అయితే అతను నన్నెప్పుడూ పలకరించలేదు. కాని అతని కళ్ళుమాత్రం నేను తట్టుకోలేనంత యిదిగా నన్నే చూసేవి. ఒకరోజు మామూలు ప్రకారం అతని పని కూడా పట్టాలనుకున్నాను. నేనుగా మాట్లాడాను' అతనేమి ఎక్కువ మాట్లాడలేకపోయాడు. అతను చాలా మంచివాడిలా కనిపించాడు. మరి అలా వెంబడించడ మెందుకో? పార్కుకు రమ్మన్నాను. అంతే. నా మామూలు ప్రకారం నేను వెళ్ళలేదు. అతడు ఎదురు చూశాడేమో! మరురోజు నేను కాలేజికి వచ్చేటప్పుడు ఎదురై కాస్త భయపడుతూనే ''ఎందుకు రాలేదు?'' అని అడిగాడు. నేను ఏదో కారణం చెప్పి రేపు వస్తానన్నాను. అలా అతనిని దగ్గర దగ్గర నెల రోజులు తిప్పించాను. అతను రోజు ఎదురు చూడటం, మరురోజు నన్ను ఎందుకు రాలేదని అడగటం మామూలయింది. అతని ఓపికకు నాకు ఆశ్చర్యమేసింది. ఇప్పుడు నాలుగు రోజులకు ముందు ఏం చెబుతాడో చూదామని చెప్పిన ప్రకారం వెళ్ళాను. అతను ఎదురు చూసి ఇక రాననుకున్నాడేమో, అప్పుడే తిరిగి వెళ్ళబోతున్నవాడల్లానన్ను నన్ను చూచి ఆగిపోయాడు. అతని కళ్ళలో తిరుగుతున్న నీటిబెందువులుచూసి ఆశ్చర్యపోయాను. పాపం! కాస్త జాలి కూడా వేసిందే. ఏం మాట్లాడాలో నాకు తోచలేదు. కాసేపు కూర్చున్నాను. నేను మౌనంగా వుండిపోయాను. అతనే కాసేపటికి నేను నెలరోజులుగా, ఆ విధంగా చేసినందుకు చాలా బాధపడినట్లు తెలిపి, తనను అలా వెంబడించి, ఏదో కాలక్షేపం కోసం స్నేహం చేసే వాళ్ళలాగ అనుకోవద్దని చెప్పాడు. అంతేకాకుండా అతను నన్ను పెళ్ళి చేసుకుంటానని చెప్పాడు. నాకేమి అర్థం కాలేదు. ఏం మాట్లాడాలో తోచక, కాసేపు మాట్లాడి ఇంటి కొచ్చేసాను. మరురోజు ఉదయమే ఆ అబ్బాయి తల్లి దండ్రులు మా ఇంటికి రావటం, అన్ని విషయాలలోను వాళ్ళ తల్లితండ్రులకు, మా తల్లిదండ్రులకు సమ్మతి కలగడం నాకు అంతా వింతగా ఒక కలలాగా అనిపించింది. ఇంకేముంది మా పెళ్ళి నిశ్చయమయింది'' అంటూ దుర్గవైపు చూసింది శాంత. దుర్గబొమ్మలా ఉలుకు పలుకూ లేకుండా కూర్చుండిపోయింది. శాంత కంగారుగా ముక్కు దగ్గర చేయిపెట్టి చూసింది. ''హమ్మయ్యే పరవాలేదు, ఊపిరాడుతుంది'' అంటూ.

''ఏయ్, దుర్గా!'' అంటూ కదిపింతరువాతకాని, దుర్గ ఈ లోకం లోనికి రాలేదు. రావటమే తడువాయి శాంతను సంతోషంగా కౌగలించుకొని,

"అమ్మ దొంగా! ఎంతపని చేశావే!" అంది, అందుకు శాంత,

"అబ్బే! నేనేం చేశానే? అలవాటుగా చేయబోయిన పనిలో కాస్త పొరపాటు చేశాను, అంతే'' అంది ఇద్దరు గల గల మని నవ్వుకున్నారు. వాళ్ళ నవ్వుల గల గల స్విమ్మింగ్‌పూల్ ప్రక్కనున్న ఫౌన్టెన్ నుంచి పడుతున్న జలబిందువుల గలగలతో శృతి కల్పింది. ◆



ఫలితములను చూడండి, బట్టలను ఆఖరు సారి జాడించునప్పుడు కొంచెము టినోపాల్ వేయండి, అప్పుడు చూడండి. బట్టలు ఎంత తెల్లగా, కళ్లు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ చొక్కాలు, చీరలు, దుప్పట్లు, తువాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి! దానికయ్యే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బాల్టీకి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తుంది.



® టినోపాల్ జె.ఆర్. గైగీ ఎస్.ఎ., బాసిల్ స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సుహృద్ గైగీ లిమిటెడ్,
పి.ఒ. బాక్స్ 11050, బొంబాయి 20 బి.ఆర్.

Shilpi HPMA 12A/70 Tel

యుద్ధం

—పంతుల జోగారావు

భూమి గుండ్రముగా ఉండను

అవును.

ఈ భూమి గుండ్రంగానే వుంది. దీని మీది మనుషులు గుండ్రంగా బ్రతికేయటానికే అలవాటు పడిపొయ్యారు.

మనుషులు....మనుషులు.

ఎన్ని నిరోధ్లు వాడుతున్నా, ఎన్ని వేసెక్టమీలు జరుగుతున్నా. ఎందరెందరు ఛస్తున్నా, ఇంకెందరెందరు అన్యాయంగా చంపబడుతున్నా...మ ను షు లు...మనుషులు.

గొడవ గొడవగా...భయం భయంగా ఆత్రుతగా కసిగా జాలి జాలిగా...మనుషులు మనుషులు.

పరిగెడుతూ. పడిపోతూ, లేస్తూ, కూని రాగాలు తీస్తూ, నటిస్తూ. గుండ్రంగా దొర్లుతూ.

నవ్వుతూ.

ఏడుస్తూ.

రొప్పుతూ. రోజుతూ, మూలుగుతూ. ఈగల్ని తోలుకుంటూ, కసిగా రక్కుకుంటూ.

ఈ మనుషులు ఏ గోతిలోకి?

ఈ మనుషులు ఏ రొచ్చులోకి?

అవునవును.

ఈ మనుషులు రొచ్చులోకి పరిగెత్తి అలసిపోయి, ఆ దుర్గంధం భరించలేక పోతే బ్రతకలేక, బ్రతకలేక పోవటమన్న ఆలోచనని భరించలేక, అలవాటు పడి పోయి బ్రతుకీడుస్తూ, అవును సుమీ ఈదుస్తూనే.

ఆ వాసన మల్లెల సువాసనగా.

ఆ రొచ్చు ముత్యాల గచ్చులా.

అందులోనే.

ఉండిపోయి, ఉండిపోయేక. శక్తులు డిగి పోయేక, రక్తాలు పీల్చబడిపోయేక, హృదయాల మీది పెంకులు పగిలిపోయేక

కీళ్లసడలి పోయేక, దోచుకోబడ్డాక. చెరచ బడినాక. ఏడ్చే శక్తి లేక, ధైర్యం లేక, ఎదిరించే చేవలేక, చావలేక, తెలివి తేటలు లేక, నాయకత్వం లేక, పోరాటం మీద నమ్మకం లేక.

మనుషులు,..నునుషులు.

ఏవీ చెయ్యలేక...ఉత్తనే...ఉత్తు కుత్తునే గుండ్రంగా...గుండ్రంగా చుట్టు కుని, ముడుచుకుని కర్మ సిద్ధాంతాన్ని వల్లెవేస్తూ మట్టిలో కలసి పోతారు, ఆమన్ను ఈమన్ను.

అప్పుడు.

మనుషుల వేషాలు వేసుకున్న వాళ్ళు వీళ్ళ రక్తాలు పీలుస్తున్న వాళ్ళు, వాళ్ళ అజ్ఞానం మీద బ్రతుకు తున్నవాళ్లు, వీళ్ళ గుండెపు నాదుల మీద మేడలు కట్టు కుంటున్న వాళ్లు, వీళ్లు. బ్రతక్కపోతే తమ పని కాస్తా గోవిందా కొట్టేస్తుంది కనుక బ్రతికించు కోవటానికి తాపత్రయ పడేవాళ్ళు.

అధికారాన్ని హస్త గతం చేసుకున్న వాళ్ళు.

ఓ కన్నీటి బొట్టు.

ఓసానుభూతిపలుకు.

విడుస్తారు. పలుకుతారు. కనీసం అలా నటిస్తారు.

ఈ రొచ్చు భరించలేం, గుండ్రంగా బ్రతకటం కష్టమై నరాలు పీక్కుపోతూ ఉంటే, వివేక వంతమయిన చైతన్యంతో ఎవడయినా ఎదురొమ్మిచ్చి ప్రశ్నిస్తే.

చంకలుద్దుకుని మరీ షూట్ చేయిస్తారు, లేదా,

వాడ్ని రొచ్చులోనికి కుక్కేటానికి శతధా ప్రయత్నాలు చేస్తారు. అందుకోసం ప్రభుత్వం మద్దతు వాళ్ళకుంది. పోలీసు వాళ్ళ చేతి రొట్టెల కోసం కక్కుర్తి పడుతుంది. చెరసాలలు ఉరికొయ్యలుసిద్ధంనే ఉంటాయి,

అందరూ కలిసి, గూండపుతానీ చేసేసి వాడు ధర్మ పక్షాన నిలబడటాన్ని 'అల జడి' అని పిలచి, ఆ విప్లవ కారుడ్ని దోపిడీ దొంగగా నిరూపించి వాడ్నణచి పారెయ్యాలని చూస్తారు.

ఒక విచారణ, తీర్పు లేకనే ఎదిరించిన వాడినల్లా కాలరాచి పారెయ్యటానికి అధికారం వాళ్ళకొక న్యాయాన్ని ప్రసాదించి పెట్టింది.

ఈ జిత్తులన్నీ వాళ్ళకీతెల్సు.

(ఆ జిత్తులేవీ తాము తిరగబడితే పన్చెయ్యవని ఈ గుండ్రంగా బ్రతికేస్తున్న మనుషుల కెప్పుడవ గాహనవుతుంది?)

ఈ గుండ్రంగా బ్రతికెసే వాళ్ళలో ఇంకోరకం వాళ్ళున్నారు. తెలివైన వాళ్ళు. తమ బ్రతుకులింత అధ్వాన్నంగా

ఏడవటానిక్కారణం ఎవరిగున్న వాళ్ళు రేపొద్దున్న అట్టడుగు తరగతి మండి పోయి, అగ్ని పర్వతాలు బ్రద్దలై పోయి. ప్రభంజనంలా పోరాటం చెలరేగుతే కాని ముందుకి రానివాళ్లు. ఆగామి వానవ సజ్జ కలా నవ్య సమాజ ప్రాంగణంలో ఎదురు తెన్నులు కాస్తున్నదని వాళ్ళకు తెలుసు; ఆ దివ్య స్వప్నం నిజమవటానికి ఎలాంటి కృషి చెయ్యాలో కూడా వీళ్ళకు తెలుసు; మంచికీ చెడుకీ, భుజబలానికి. అధికారా నికీ, మానవతకూ జరిగే ఆ సంగ్రామంలో తాము గై కొనవలసిన పాత్ర ప్రాముఖ్యత కూడా వీళ్ళకు తెలుసు.

కాని.

ఒక భయం.

ఒక స్వార్థం.

ఒక శుష్క వేదాంతం...వీళ్ళని అణగ ద్రొక్కేస్తుంది. అందువల్ల,వీళ్ళు కూడా గుండ్రంగా బతికేయటానికే ఇష్ట పడుతున్నారు.

మొత్తం మీద మనుషులు గుండ్రంగా బ్రతికేస్తున్నారు.

పరిధి.

గుండ్రంగా...గాను గెద్దెలు గుండ్రం గా...,ఓ పరిధిలో; ఆ పరిధిదాటి...,ఆ గడపదాటి వాళ్ళు రావటానికి వీల్లేదుగాక వీల్లేదు.

వస్తే.

గొప్ప గొప్ప వాళ్ళు కరిచేగల్రు.

వీలు చూసుకుని.

వాళ్ళ కుక్కలచేత చెరిపించీగల్రు.

అందుచేత వాళ్ళ తిరగబడటమే కాదు కాదు, కనీసం వీళ్ళు ఆలోచించటం కూడా వాళ్ళకిష్టం ఉండదు.

పెద్ద యంత్రం ఉంది.

అందులో ఎన్నో చక్రాలు చిన్నవీ... పెద్దవీ.

అన్నీ.

ఆ మహాయంత్రాన్ని నడపటానికి, ఎవ రికో లాభాలు కుదవ బెట్టడానికి, తాము నిరంతరమూ అరిగిపోతూ.

గుండ్రంగా...గుండ్రంగా.

ఆ చక్ర భ్రమణం ఆగిపోతే? ఒక్క పిసరు యంత్రం నడవదు. ఆ గొప్ప గొప్ప వాళ్ళ గుండె కీళ్ళు మరి పని చెయ్యవు. అందుకని అవి ఆగటానికి వీల్లేదు.

అవి సమ్మెచేశాయా, వాట్ని లొంగ దీసుకుని, వాటి భరతం పట్టడానికి వాళ్ళ చేతుల్లో, వాళ్ళ అడుగులకి మడుగు లొత్తుతూ, వాళ్ళ డబ్బుకి దాసులై, వాళ్ళ హోదాలకి బానిసలై, కుక్కలై, పనిచేసే తొత్తులున్నారు.

ఈ యంత్రం సొంతం నటవటానికి

ఉపయోగపడే శక్తి. దానికి సంబంధించిన మెయిన్ వాళ్ళ చేతిలో వుంది.

కనుక.

వీళ్ళ బెదిరింపులకు లొంగిపోయి గుండ్రంగా తిరక్క తప్పటం లేదు.

ఆ బెదిరింపులు సూటిగా గుండెకి తగలి, పడిలిపోయ, ధైర్యం సడలిపోయి, మనుషుల వదలిపోయి.... గుండ్రంగా నేలమీదికి ఒరిగి పోతారు.

వీళ్ళకి ఒరిగి పోవటమే తప్ప, మరిగి పోవటం ఎప్పటికి చాతనవుతుందో ఏమో?

గుండ్రంగా ఆలోచిస్తూ.

గుండ్రంగా పనిచేస్తూ.

ఈ మనుషులు గుండ్రంగా బ్రతికేస్తూ.

తమ రక్తం ధారపోసి, తమ ఎముకలు పిండి కొట్టుకుని, తమ కుటుంబాల్ని బలిచేసి. తమ సంసారాలలో నిప్పులు పోసుకుని 'వాళ్ళ'ని నిలబెట్టి తాము కూలిపోయి అనామకంగా నేల కలసి పోతారు.

ఆ నేల ఈ నేల.

ఒక రామరాజు ఒక నేతాజీ పుట్టిన నేల,

కోటి కోటి రామ రాజులు, శత కోటి బోసు బాబులు పుట్టుకకు ఆయత్త పడుతున్న నేల.

ఈ నేల ఆ నేల!

ఇక మీద ఇక్కడ మనషులు గుండ్రంగా బ్రతికేస్తూ, గుండ్రంగా చచ్చిపోరు.

అలా కాకూడదు; కాదు కూడా!

ఈ మహాయంత్రాన్ని నడిపిస్తున్న గుండ్రంగా తిరిగే చక్రాలన్నీ శపిస్తాయి, ఎగురు తిరుతాయి. తమ శక్తిని చవి చూపిస్తాయి.

దేన్ని సాగ కొట్టాలన్నా, ఎర్రగా కణ కణ మండేలా కాల్చక తప్పదు.

ఈ పోరాటం నాతి దూరంలోనే ఉంది.

ఈ భూమి గుండ్రంగా తిరగదు.

అంటే.

ప్రళయం వస్తోంది. సత్యం.

ధర్మ పక్షం జయించి, నిలచి.తక్కిన దంతా నామ రూపాలు లేకుండా తుడిచి పెట్టుకుజపోతుంది.

ఎంత అందమైన సత్యం!

★

సినిమా

మాతృ పేమ

భాను మువీస్ బ్యానర్‌తో శ్రీ పతాకమూరి సుబ్బారాయుడు సమర్పిస్తున్న చక్కని సంచలన చిత్రం 'మాతృ ప్రేమ' షూటింగ్ ప్రారంభోత్సవం డిసెంబరు 23 న ఏ. వి. ఎం. స్టూడియోస్‌లో నిరాడంబరంగా, వుత్సాహంగా జరిగింది.

శ్రీ పతకమూరి సుబ్బారాయుడుగారు దీపారాధన గావించిన అనంతరం-ప్రధాన భూమిక నిర్వహిస్తున్న నటి సావిత్రిపై చిత్రీకరణతో షూటింగ్ ఆరంభమయింది

మాధవీ పిక్చర్స్ అధిపతులు శ్రీయుతులు రాజేంద్రప్రసాద్, సుబ్బారావుగార్లు దర్శకులు తాతినేని రామారావు, చిత్రంలో నటిస్తున్న నటీనటులు-చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సాంకేతిక నిపుణులు ప్రారంభోత్సవానికి విచ్చేశారు.

కళా దర్శకులు తోట-అత్యంత కళా నిత్వంగా జరిగే షూటింగ్‌లో కొన్ని రసవత్తర సన్నివేశాలను హృద్యమంగా చిత్రించమన్నారు.

తల్లీ పిల్లల ప్రేమాను రాగాలు అభేద్యమైనవనే, ఎన్ని అవాంతరాలవల్ల విడిపోయినా పిల్లలూ — తల్లులూ ఒక్క-గూటికి చేరక తప్పదన్న పరమ సత్యాన్ని పటువైన కథా గమనంతో నవరస భరితంగా చిత్రించడానికి నిర్మాతలు శ్రీయుతులు డి. వివేకానందరెడ్డి. రుద్రరాజు సీతారామరాజు సన్నాహాలు గావిస్తున్నారు.

ప్రతిభావంతులైన యువ దర్శకులు టి. మాధవరావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సావిత్రి, శోభన్‌బాబు. చంద్రకళ, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, రాజబాబు, సి. హెచ్. నారాయణరావు, పెరుమాళ్లు, సంధ్యారాణి, పుష్పకుమారి, రాధాకుమారి; రామం, సెల్వం,

సంగీత: కె. వి. మహదేవన్; నిర్వహణ: పతకమూరి నాగభూషణం; నిర్మాతలు: డి. వివేకానందరెడ్డి, రుద్రరాజు సీతారామరాజు; దర్శకులు: టి. మాధవరావు.

'కథానాయకురాలు'

సరికొత్త బాణీలో ప్రేక్షకుల అభిరుచుల కనుగుణంగా శ్రీ సరస్వతి చిత్ర వారు నిర్మిస్తున్న 'కథానాయకురాలు' చిత్రం షూటింగ్ దాదాపు పూర్తయింది.

డిసెంబరులో జరిగిన షూటింగ్‌లో



శ్రీ తోట సుబ్బారావు సమర్పించు శ్రీ లక్ష్మి పిక్చర్స్ అండ్ కో వారి 'పట్టిందల్లా బంగారం''లో చలం-సలీమా

మహాకవి శ్రీశ్రీ రచించిన వ్యంగ్యాత్మం నృత్య గేయం 'అభినవ ప్రహ్లాద' ను వాణిశ్రీ, రాజబాబు, మోదుకూరి సత్యం, బేబీ మొన్నీలపై కొత్త టెక్నిక్‌తో భరితంగా చిత్రీకరించారు.

పెళ్లికి తన తల్లి దండ్రులు నిరాకరించిన కారణంగా ప్రియురాలు విషం మ్రింగి చనిపోయిన వార్త విని ప్రియుడు రాజబాబు-తనూ చనిపోవడానికి నిశ్చయించి సజీవ సమాధికై తనకు తగ్గ కొలతలతో గొయ్యి త్రవ్వుకొన్న దృశ్యం బ్రతికుండగా అన్నం పెట్టిన తన తలి దండ్రులు తన 'దినం' మాత్రం ఏం చేస్తారని తనకుతనే అడ్వాన్స్‌గా శ్రాద్ధం పెట్టుకొన్న నవ్వుల విచిత్ర సన్నివేశాన్ని ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వేలా వినోదాత్మకంగా సెల్యులాయిడ్‌పై మలచడమయింది.

అవుట్‌డోర్‌లో - శోభన్‌బాబు, రావు గోపాలరావుపై వాటర్ ఫైటింగ్‌ను



భాను మూవీస్ "మాతృ ప్రేమ" సెట్ పై
చంద్రకళ, సావిత్రి, టి. మాధవరావు, కె. వి. మహదేవన్.

సంభ్రమాశ్చర్యాలు గొల్పేలా కదృశ్యీకరించారు.

నృత్య గేయంలో హిరణ్య కశిపునిగా నవసమాజ నిర్మాత నెహ్రూలా-వాణిశ్రీ అభినయం, వేషధారణం—ఆమె నట జీవితంలోనే అపూర్వ మంటున్నారు, ప్రహ్లాదునిగా బేబి మున్ని చక్కగా నటించింది.

జనవరిలో ఎడిటింగ్, రీ రికార్డింగ్ వగైరా తుదిమెరుగులు దిద్ది, త్వరలో విడుదల చేయడానికి నిర్మాతలు సనాహాలు గావిస్తున్నారు.

వరసాలు చిలికించే నాయకీ నాయకులుగా వాణిశ్రీ, శోభన్ బాబు ప్రతిభావంతంగా నటిస్తున్నారు,

సహతారాగణం:- నాగభూషణం, అల్లురామలింగయ్య, రాజబాబు, పెరుమాళ్లు, రామ్మోహన్: ఛాయాదేవి, పుష్పకుమారి, జ్యోతిలక్ష్మి, విజయశ్రీ, వర

లక్ష్మి, బేబీబ్రహ్మాజీ, బేబిగౌరి, బేబి మున్ని.


ఇంకా—రావు గోపాలరావు, సి.హెచ్. కృష్ణమూర్తి, కాకరాల, మోదుకూరి సత్యం, జూ॥ భానుమతి, నవీన లక్ష్మి మొదలగువారు.

సాంకేతికవర్గం:—మాటలు: రెంటాల గోపాలకృష్ణ: పాటలు: శ్రీశ్రీ, ఆరుద్ర, సుంకర, ఏల్చూరి, సినరాజు, విజయ రత్నం; సంగీతం: ఎ. ఎ. రాజ్; ఛాయ: ఎన్. ఎస్. లాల్; నృత్యాలు: చిన్ని - సంపత్, శేషు-రాజు; కళ: హెచ్. శాంతారాం; కూర్పు: కందసామి. అసోసి యేట్ డైరెక్టర్: జి. వి. ప్రభాకరరావు నిర్మాతలు: గిడుతూరి సూర్యం, నల్ల వెంకట్రావు; కధ, స్క్రీన్‌ప్లే. దర్శ కత్వం: గిడుతూరి సూర్యం. విడుదల: పూర్ణా.

చిత్రవిచిత్ర సంఘటనలతో ఎన్నో జానపద, సాంఘిక, క్రైం చిత్రాలు నిర్మించి పేరెన్నిక గన్న ప్రముఖ నిర్మాత శ్రీ యన్. భావనారాయణ,ఆయన కుమారుడు. ఉత్సాహవంతుడైన యువ నిర్మాత, శ్రీ యస్. వి. నరసింహారావు తండ్రి ఆశీస్సులతో. వారి అడుగు జాడ లలో పయనిస్తూ తెలుగు చలన చిత్ర నిర్మాణంలోనే ఒక వినూత్న విప్లవాన్ని సాధించాలనే సదాశయంతో ఒక ప్రభో దాత్మతం చిత్రానికి పూనుకున్నారు.

'పిల్లలు తల్లిదండ్రులను ఆచార వ్యవహారాలలో గుణగుణాలలో అనుక రిస్తారు' అనేది అనాదిగా వస్తున్న ఒక నమ్మకం. కాని కాలం మారింది, తప్పు ద్రోవన నడిచే పెద్దలకు క్రమశిక్షణా యుతులైన భావిభారత పౌరులు సుద్దులు చెప్పి బుద్ధి గడపాల్సిన సమయ మొచ్చింది. దేశాన్ని భవిష్యత్తులో బంగారు పూవులు పూయించి రత్నాల పంటలు పండించాల్సిన బాధ్యత యీనాటి యువతరం భుజస్కంధాలపై వుంది. ఉదాత్తమైన యీ ఇతివృత్తంతో నిర్మించ బడుతున్న గౌరి శేషు కంబైన్స్‌వారి ప్రథమ చిత్రానికి 17-1-1971 వీనస్ స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది. నవయుగ ఫిలిమ్స్ అధినేత శ్రీ చంద్ర శేఖరరావు కెమెరా స్విచ్ అన్ చేయగా విజయా పిక్చర్స్ సర్క్యూట్ అధిపతి శ్రీ కె. వి. గుప్త క్లాప్ కొట్టారు మాస్టర్ దేవానంద్, మాస్టర్ సురేంద్రకుమార్ హేమలతతో తొలిదృశ్యం చిత్రీకరణ జరిగింది' ఆ సందర్భంలో జరిగినపత్రికా విలేఖరుల గోష్టిలో ప్రసంగిస్తూ నిర్వా హకులు శ్రీ యస్. భావనారాయణ "జాన పద క్రైం చిత్రాలు పుంఖాను పుంఖా లుగా వెలువడి ప్రేక్షక లోకాన్ని ఉర్రూత లూగించాయి. కాని రోజు రోజుకీ ప్రేక్ష కుల అభిరుచిలో మార్పు వస్తోంది. ప్రభోదాత్మకమైన చిత్రాలు యీ నాడు దేశానికి ఎంతైనా అవసరం అన్నారు. ప్రారంభోత్సవానికి ప్రముఖ పత్రికా సంపాదకులు, విలేఖరులు సహనిర్మాతలు నటీనటులు వచ్చి యువనిర్మాతకి శుభా కాంక్షలందజేశారు.

ఇతి వృత్తం ఎన్నికలలో కొత్తదనం చూపించడమే గాకుండా ప్రముఖ కధా నాటక రచయిత అదివిష్ణుని తొలిసారిగా, మాటల రచయితగా తెరకు పరిచయం చేసి ఆదర్శాన్ని నిరూపించు కున్నారు.



శ్రీ సరస్వతి చిత్ర వారి 'కథా నాయకురాలు'లో
శోభన్‌బాబు, వాణిశ్రీ.

నిర్మాతలు ఈ అభ్యుదయ రచయిత కలం నుండి పదునైన సంభాషణలు వెలువడుతున్నాయి.

తారాగణం: జగ్గయ్య, గుమ్మడి, నాగభూషణం, రాజబాబు, అల్లు రామలింగయ్య, కృష్ణంరాజు, మిక్కిలినేని, విజయనిర్మల, సూర్యకాంతం, హేమలత మరియు మాస్టర్ దేవానంద్, సురేంద్ర కుమార్ మొదలగువారు.

మాటలు: ఆదివిష్ణు, పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి. మ్యూజిక్: సత్యం,

నిర్వాహణ: యన్. భావనారాయణ. దర్శకత్వం: వరప్రసాదరావు.

నిర్మాత: యస్. వి. నరసింహారావు.. నవయుగ విడుదల.

రైతుబిడ్డ

లక్ష్మీ కళాచిత్ర పతాకం క్రింద-శరవేగంగా నిర్మింపబడుతోన్న 'రైతుబిడ్డ' చిత్రం పల్లెసీమ ప్రకృతి సౌందర్యంతో శోభాయమానంగా ముస్తాబవుతోంది. ఇప్పటికి 12 రీళ్ళకు పైగా పూర్తి అయిన ఈ చిత్రంలో నటరత్న ఎన్. టి. రామా

రావు, జగ్గయ్య, రాజనాల, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, నల్లరామ్మూర్తి, వాణిశ్రీ, అనూరాధ, శాంతకుమారి, ఛాయాదేవి, ప్రసన్నరాణి, కుమారి రాజ్యలక్ష్మి ప్రభృతులు నటిస్తున్నారు.

ప్రముఖ దర్శకుడు శ్రీ బి. ఏ. సుబ్బారావు లోగడ తన బాక్సాఫీసు చిత్రమైన 'పల్లెటూరిపిల్ల' చిత్రాన్ని నిర్మించి ప్రజాదరణను విశేషంగా పొందినటులే—యిప్పుడీ 'రైతుబిడ్డ' చిత్రాన్ని తన దర్శకత్వంలో అత్యుత్తమ చిత్రంగా రూపొందిస్తున్నారు.

నేటి సంఘ సమాజాలలో పెరిగిపోతోన్న చిత్రవిచిత్రమైన గడ్డు సమస్యలను ఈ కమనీయ చిత్రకథలో చక్కగా పొదిగారు కథారచయిత శ్రీ జి. బాలసుబ్రహ్మణ్యం, శ్రీ పినిశెట్టి సంభాషణలు లిఖించారు. సి. నారాయణరెడ్డి, కొసరాజు గారలు వ్రాసిన ఏడు పాటలకు, ఒక కూచిపూడి నృత్య గేయానికి సంగీతం శ్రీ ఎస్. హనుమంతరావు పసందైన సంగీత బాణీలను హాయి గొలిపేలా పొదిగారు. నేపథ్య గాయనీ గాయకులు ఘంటసాల, సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం, జోషి ఇందులోని పాటలను మధురంగా పాడారు. ఛాయ: జె. సత్యనారాయణ, కూర్పు: మార్తాండ్, కళ: వాలి, నృత్యం: జెమినీ రాజు-చినసత్యం, స్టిల్స్: బౌనా. ప్రెస్ రిలేషన్ శ్రీకృష్ణ.

జనవరి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు షెడ్యూలు ప్రకారంగా జరిగే షూటింగులతో ఈ చిత్రనిర్మాణం పూర్తి అవుతుంది. జనాకర్షణీయమయిన యీ 'రైతుబిడ్డ' సాంఘిక చిత్రాన్ని ఫిబ్రవరి నెలాఖరులో గానీ, మార్చి నెల మొదటి వారంలో గానీ విశాలాంధ్ర ప్రజలకు సమర్పించాలనే నిర్మాత శ్రీ కోళ్ళవెంకట రామయ్యగారి సంకల్పం.


పంపిణీ దారులు—విజయా కంబైన్స్ వారు ఆంధ్రలోనూ, బలరామ్ పిక్చర్స్ వారు సీడెడ్‌లోనూ, ఎస్. ఎన్. ఏ. పి. వారు నైజాంలోనూ యీ చిత్రాన్ని విడుదల చేస్తారు.

సత్యా స్టూడియోలో నిర్మింపబడుతోన్న యీ నవరసభరితమైన చిత్రానికి నిర్వహణ బాధ్యతను శ్రీ మేడా వెంకటరమణమూర్తి గారు నిర్వహిస్తున్నారు. స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: బి. ఏ. సుబ్బారావు.

మిడతం బొట్లు

శ్రీ పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళి ప్రొడక్షన్స్ వారి 'జాతకరత్న మిడతం భొట్లు' చిత్రం తెలుగు, కన్నడ భాషలలో ఒకే పర్యాయముగా రూపొందుతోంది. మిడతంభొట్లు పాత్రను ప్రశంసనీయముగా పోషిస్తున్న శ్రీ పద్మనాభం—ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే మరియు దర్శకత్వం బాధ్యతలను కూడా స్వీకరించి ప్రతిభావంతముగా నిర్వహిస్తున్నారు.

నూతన తారలు-లత, భరణీకుమార్ కథానాయిక, కథానాయకుడు పాత్రలద్వారా అశేష ఆంధ్ర ప్రజలకు పరిచయం కాబోతున్న ఈ హాస్యశృంగార వీరోచిత జానపద చిత్రంలో-ఎస్. వి. రంగారావు,



శ్రీ కృష్ణా ఫిలింస్ 'నమ్మక ద్రోహం''లో
ప్రభాకరరెడ్డి, చంద్రకళ.

రమణారెడ్డి, జి. వరలక్ష్మి అతిథులుగా పాల్గొన్నారు. కాంతారావు, పద్మనాభం, త్యాగరాజు, బాలకృష్ణ, రావికొండలరావు, జి. వి. రామచంద్రరావు, డా॥ శివరామ కృష్ణయ్య, శేషయ్యశెట్టి, ఎస్. వి. రాజ్ కుమార్, గణేశ్, సి. హెచ్. కృష్ణమూర్తి, మాస్టర్ మురళి, గీతాంజలి, ఏమాప్రభ, ప్రమీలారాణి, ఛాయాదేవి, సురభి బాల సరస్వతి, లక్ష్మీకాంతమ్మ, శాయికుమారి బేబి రాణి మున్నగు నటీ నటులంతా నటిస్తోన్న యీ చిత్రాన్ని 1971 మార్చి, మాసంలో అశేష ఆంధ్ర ప్రజలకు అందిజేయాలనే నిర్మాత శ్రీ బి. పురుషోత్తం గారి సంకల్పం. ఈ చిత్రానికి అతి ముఖ్యమైన పురుషోత్తమ మహారాజు మందిరం సెట్‌లో భారీయెత్తున ఈ మాసం షూటింగులు జరిగాయి. షెడ్యూలు ప్రకారంగా యీ డిశంబరు నెల 30వ తేదీతో యీ చిత్రానిక సంబంధించిన యిన్‌డోర్ షూటింగులు ముగిసనవి. 71 జనవరి 15 తేదీ నుంచి 25 తేదీ వరకు ప్రకృతి సౌందర్యంతో విరాజిల్లుతోన్న మైసూరులో జరుగబోవు ఔట్‌డోర్ షూటింగులతో చిత్రనిర్మాణం పూర్తి అయినది.



కుమారి యడవిల్లి రమ నృత్య భంగిమ.

ఈ చిత్రంలోని మధురమైన ౮ పాటలలో 3 పాటలకు సంబంధించిన సన్నివేశాలను కలర్‌లో చిత్రీకరిస్తున్నారు. రచన: అప్పలాచార్య; సంగీతం: కోదండపాణి; ఛాయ: జె, సత్యనారాయణ; కళ: అనంత రామ్; కూర్పు: కె. ఏ. శ్రీరాములు; ప్రెస్ రిలేషన్: శ్రీకృష్ణ.

ఎంకి - నాయుడుబావ

నిర్మాత శ్రీ నందమూరి సాంబశివరావు చిత్రకళా ఫిలింస్ పతాకం క్రింద 'ఎంకి-నాయుడుబావ' సాంఘిక చిత్రాన్ని నిర్మించుటకు సర్వ సన్నాహాలు శరవేగంగా సాగిస్తున్నారు, శ్రీ పినిశెట్టి రచన క్రింద పేపరు వర్క్ జరుగుతోంది, చిత్ర పరిశ్రమలో విశేష అనుభవమును పొందిన శ్రీ నందమూరి రమేష్ యీ రసవత్తరమైన చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ప్రముఖ తారాగణంతో రూపొందనున్న యీ చిత్రానికి సంగీత సారధ్యం శ్రీ టి. వి. రాజు వహిస్తారు. ఛాయ: ఎస్. వి. రత్నం; ప్రెస్ రిలేషన్: శ్రీకృష్ణ.



జి. ఆర్. ప్రొడక్షన్స్ వారి "రాజకోట రహస్యం"లో దేవిక, ఎన్. టి. రామారావు.

పట్టినదల్లా బంగారం

శ్రీ తోట సుబ్బారావు సమర్పించు శ్రీ లక్ష్మి పిక్చర్సు అండ్ కో వారి 'పట్టినదల్లా బంగారం' శరవేగంగా తయారవుతోంది. ఇప్పటికి 14 రీళ్ళ చిత్రం పూర్తి అయినవి. హాస్య, శృంగార, భయంకర పోరాటాలతో రూపొందుతున్న ఈ రమణీయమైన చిత్రంలో-అపహాస్య నాట్యమండలి వారు ప్రదర్శించు హాస్య రసభరితమైన 'నవీన కృష్ణ తులాభారం' నాటకం ప్రత్యేకాకర్షణీయంగా ఉంటుంది. షెడ్యూలు ప్రకారంగా ఈచిత్రం తాలూకు షూటింగులు డిశంబరు నెలాఖరుకల్లా పూర్తి అయింది. అన్నీ అలంకరణలతో ముస్తాబై అతి త్వరలోనే ఆంధ్ర దేశ



P. S. R. పిక్చర్స్ వారి "విక్రమార్క విజయం"లో
విజయనిర్మల, రామకృష్ణ.

మంతటా విడుదలకానున్న ఈ చిత్రంలో చలం ద్విపాత్రాభినయం నయనానందకరముగా ఉంటుంది. జగ్గయ్య, హరనాధ్, సత్యనారాయణ, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య మిక్కిలినేని, కె. వి. చలం, సి. హెచ్. కృష్ణమూర్తి, రాజశ్రీ, సలీమా, పుష్పకుమారి, విజయశ్రీ, హలం, వరలక్ష్మి, హేమలత మున్నగు తారాగణమంతా నటిస్తున్నారు. సంభాషణలు: బి. ఎల్. ఎన్. ఆచార్య; పాటలు: సి. నారాయణరెడ్డి, కొసరాజు, దాశరధి, శ్రీ శ్రీ; సంగీతం: ఘంటసాల; కళ: వాలి; ప్రెస్ రిలేషన్: శ్రీకృష్ణ; దర్శకత్వం: జి. వి. ఆర్. శేషగిరిరావు; నిర్మాత: పి. వెంకటరత్నం; పంపిణీ దారులు: ఆంధ్రకు శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్సు; సీడెడ్‌కు నవభారత్ ఫిలింస్; నైజాంకు ఉషా ఫిలింస్.

విక్రమార్క విజయం

పి. యస్. ఆర్. పిక్చర్స్ పతాకం క్రింద నవరసభరితముగా రూపొందిన జానపద చిత్రం 'విక్రమార్క విజయం' 1971 జనవరి మాసంలోగాని, లేక ఫిబ్రవరి మాసంలో గాని విశాలాంధ్రంతటా విడుదలయ్యేందుకు ఉరకలేస్తోంది. విక్రమార్కుని అత్యద్భుత వీర సాహసాలు, వీరసేన మహారాజు పికటాట్ట హాసాలు, భీకరాకారుడు బేతాళుని విచిత్ర మాయలు, పరకాయ ప్రవేశాలు, గగుర్పొడిచే భయంకర పోరాటాలు, గంధర్వలోక సౌందర్యాలు, నయనానందకరమైన నృత్యాలు, మధురమైన పాటలు, అడుగడుగునా చిత్ర విచిత్ర సన్నివేశాలతో నిండిన అత్యద్భుతమైన ఈ చిత్రంలో ఎస్. వి. రంగారావు, రామకృష్ణ, బాలయ్య, త్యాగరాజు, ప్రభాకర్ రెడ్డి, అర్జా జనార్ధనరావు, మోతుకూరి సత్యం, అంజలీదేవి, విజయనిర్మల, రాజశ్రీ, ధనశ్రీ, జ్యోతిలక్ష్మి, విజయశ్రీ, కల్పన, శ్రీవాణి, స్నేహప్రభ, బేబి బ్రహ్మాజీ, బేబి గౌరి మున్నగు తారాగణమంతా నటించారు. రచన: చిల్లర భావనారాయణ; పాటలు: సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, శ్రీశ్రీ, చిల్లర, విజయరత్నం; నృత్యం: కె. యస్. రెడ్డి; ఛాయ: హెచ్. యస్. వేణు; కళ: వాలి, కుదరవల్లి నాగేశ్వరరావు; ప్రొడక్షన్ మేనేజర్: అయినాల కృష్ణమూర్తి; కూర్పు: కందస్వామి; ఈ చిత్రంలోని ఒక పద్యం, ఒక శ్లోకం, ఆరు పాటలకు సంగీత దర్శకుడు ఎ. ఎ. రాజ్ మధురమైన సంగీత బాణీలను పొదిగారు. అసోసియేట్ డైరక్టర్: జి. వి. ప్రభాకర్‌రావు; ఈ చిత్రానికి శ్రీ గిడుతూరి సూర్యం స్క్రీన్‌ప్లేను రూపొందించటమే కాకుండా దర్శకత్వం ప్రజారంజకముగా నిర్వహించారు. ప్రెస్ రిలేషన్: శ్రీకృష్ణ. వాహిని స్టూడియోలో ముస్తాబైన యీ చిత్రాన్ని శ్రీ లక్ష్మి నారాయణ పిక్చర్స్ వారు ఆంధ్రలో విడుదల చేస్తారు.

పవిత్ర జీవితం

అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్ వారు నిర్మిస్తున్న ఉత్తమ సాంఘికం 'పవిత్ర జీవితం' శరవేగంతో తయారవుతూంది. డిశంబరు నెలలో జరిగిన షెడ్యూలు చాలా చిత్రం పూర్తయింది. 'పాడెద నీనామమే గోపాల' దాశరధి రచించిన పాటను శారదపై చిత్రీకరించటం జరిగింది. హీరో హీరోయిన్. జయకుమారి రేణు బేబీ డాలీలపై మరో రెండు పాటలు చిత్రీకరించారు కూడా. ఇప్పటికి 14 రీళ్ళ చిత్రం పూర్తయింది. మొత్తం ఆరు పాటలు చిత్రీకరణ జరిగింది.

ఫిబ్రవరి ఒకటి నుండి పది వరకు అఖరి షెడ్యూలు జరుగనున్నది. మార్చి నెలాఖరుకు విశాలాంధ్ర అంతటా యీ చిత్రాన్ని విడుదల చేయాలని శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారి ఆశయం.

జ్యోతి చిన్న కథల పోటీ

సుశీలకు భర్త దూరమయ్యాడు. అందం వుంది. ఆమె మనస్సు పవిత్రదేవాలయం, దారిద్ర్యం. ఇద్దరు పిల్లలు ఆమె ఆస్తి వారిని గొప్ప వారిగా తీర్చిదిద్దాలని ఆమె ఆకాంక్ష శేఖర్ మంచి మనసుతో సుశీలకు సహాయం చేస్తున్నాడు.

ఇదీ యితివృత్తం. సంఘం వారిద్దరిపట్ల ఎలా ప్రవర్తిస్తుందీ? వారి స్నేహానికి ఎడబాటు పిల్లలు గొప్ప వాళ్ళయిన తర్వాత వస్తుందా? లేక మధ్యలోనే ప్రాణాలకే ముప్పు కలుగుతుందా?

1. కథ కాగితానికి ఒక పక్కే రాయాలి.
2. అరరావు సైజులో 4 పేజీలకు మించరాదు.
3. పోటీకి వచ్చిన కథలు ఎట్టి పరిస్థితుల్లోనూ తిప్పి పంపబడవు
4. మేమిచ్చిన ఇతివృత్తాన్నే కథగా రాయాలి.
5. 15 ఫిబ్రవరి 1971 తర్వాత వచ్చిన కథలు పరిశీలించలేము.
6. కథలను 'చిన్న కథలపోటీ' అని Superscribe చేసిన కవర్లో

JYOTI. 26, Burkett Road. T, Nagar, Madras 17

అన్న చిరునామకు పంపాలి.

—మేనేజింగ్ ఎడిటర్.

శ్వేత శిఖరాలు

16

నేను రాత్రింబవళ్లు దీక్షతో చేసిన కృషి ఫలించింది, జ్వాలా ముఖి నేను అనుకున్న దానికికంటే వేగంగాక సాటి పత్రికలో ఒక ప్రత్యేకతని సంపాయించుకుంది దాని ఎడిటర్‌గా నాకునలుగురిలో గుర్తింపు గౌరవం కలగ సాగాయి. ఎప్పటికప్పుడు ఏదో ఒక శీర్షిక కొత్త శీర్షిక ప్రవేశ పెట్టాలి. యింకా. యింకా! కొత్తదనం పాఠకులకి రుచి చూపించాలని నా మనసు తహ తహలాడేది. జ్వాలాముఖితో పాటు వస్తున్న పత్రికలని ప్రతి ఒక్క దాన్ని శ్రద్ధగా పరిశీలించే వాడిని. బాగున్నవాటిని ఎందుకు బాగున్నాయో గమనించే వాడిని బాగాలేని పత్రికలు, ఎక్కడ ఎందుకు పాఠకుల నిరసనకు గురి అవుతున్నాయో శ్రద్ధగా పరిశీలించే వాడిని ఆ విషయాలు నా పత్రికకి రాకుండా జాగ్రత్తపడే వాడిని.

ఈ మధ్య 'సుభద్ర' అనే కలం పేరుతో ఆడ వారికి ప్రత్యేకం అంటూ ఒక శీర్షిక మొదలుపెట్టారు. అందులో ప్రశ్నలు జవాబులు, వంటా వార్పు గృహాలంకారణ. సంసారాలు ఆనందమయముగా నిలుపుకోవటము మొదలైన శీర్షికల పెట్టి వాటికి కొన్ని పేజీలు కేటాయించారు. రెండు మూడు నెలల్లో నేను వూహించలేనని ఉత్తరాలు సలహాలు సంప్రదింపులు కుప్పకుప్పలుగా వచ్చి పడ్డాయి

నాకు టైమ్ వున్నంతవరకూ సాధ్యమైనంతవరకూ లెక్కచూసే వాడిని. యింకేదయినా ముఖ్యమైన పని వునప్పుడు అవన్ని సుభద్రమ్మగారికి పంపే వాడిని. సత్య కూడా ఆవిడకి సహాకరించేదట. యిద్దరూ కలిసి నా బారాల్ని కాస్త తగించే వారు.

సుందరమ్మ గారికి తెలిసిన వాళ్ళు చాలా మంది వున్నారు. నేను ఆ పరిచయాలన్ని కొంచెం నేర్పుగా యుక్తిగా పత్రిక పెరగటానికి ఉపయోగించుకొనే వాడిని. పత్రిక పేజీలుపెంచాం. వెలపెంచటానికి సుదర్శనంగారు ఓ పట్టాన ఒప్పుకో

లేదు! అణా వస్తువు పావలాకి అమ్మటం నేరం అన్నారు. అయితే తెలివిగా పాఠకుల్ని మోసంచెయ్యడం అన్నారు. ఆయన వాదన నాకర్థంలేనిదిగా కనిపించేది. పేపరుధర ఆకాశానికంటుతోంది. మంచి పేపరుతో పత్రిక తీసుకురావాలంటే బ్లాక్ లో కొనక గత్యంతరమూ లేదు. అయినా ప్రపంచంలో ప్రతిచోటా అణా వస్తువు పావలాగా పెరిగినప్పుడు యీ పత్రిక ధర పెంచడంలో అన్యాయం ఏముంది? ధర పెంచకపోతే లాభాలు కన్పించవు. ఎంత వచ్చినా కష్టమే మిగులుతుంది.

ముఖ్యంగా యువతీ-యువకుల సమస్యలు, వాళ్ళ సాధ బాధకాలు జ్వాలాముఖికి ముఖ్యంగా అలయినరయినా, వయసు చెల్లినవాళ్ళ యిబ్బందులు, వారి కష్టనిష్టూరాలకి కూడా ప్రాధాన్యత యివ్వడంతో ప్రతి ఒక్కరినీ కాస్తో కూస్తో తృప్తిపరచటం జరిగింది.

పత్రికలో క్రమంగా వస్తున్న మార్పు లని జాగ్రత్తగా గమనిస్తున్న సుదర్శనం గారు, అప్పుడప్పుడు "రవీ! నిన్ను మొట్టమొదట చూసినప్పుడు యింత పక్కా-వ్యాపారవేత్త అని అనుకోలేదు సుమా!

యద్దనపూడి సులోచనారాణి

సుభద్రమ్మగారు అప్పటికి సుదర్శనం గారిని బలపరుస్తునట్టు మొదలు పెట్టి చివరికి వారభిప్రాయానికి విలువ యివ్వటంతో నా మాటే నెగ్గింది

పత్రిక ధర పెంచి వూరుకోలేదు. పెంచిన ధరకి ప్రతిఫలంగా, పాఠకులకి యిది న్యాయమే సుమా అన్పించేట్టు యింకొంచం సర్వాంగ సుందరంగా వుండేట్టు జాగ్రత్తపడసాగాను.

స్త్రీ పురుషులుగానీ, వయోవృద్ధులు అనే వివక్షత లేకుండా. ఎవరు ఏ వయిసువాళ్ళు ఆ పత్రిక తెరిచినా, వారికి సంబంధించినదేదో అందులో వుండేట్టు చూడసాగాను.

పత్రిక చుట్టూ ముందు గ్లామరు పెట్టావు. దాన్ని క్రమంగా డబ్బులు చేసుకుంటున్నావు!" అంటూ వ్యాఖ్యానించేవారు.

నిజమే! యిదంతా ఒక వ్యాపార సరళి!

ఏ వ్యాపారం అయినా సరే అభివృద్ధి చేసుకోవాలంటే దీనికి మూలసూత్రాలయిన కొన్ని చిట్కాలు తెలుసుకోవాలి!

నలుగురిలో నాకొక ప్రత్యేకత లభించడంతో అసలునేనెవరు అనే ఆరా వచ్చింది. 'సుదర్శనంగారు అదృష్టవంతుడు! సమర్థుడు, వుత్సాహవంతుడు, యువకుడు అయిన వ్యక్తి ఎడిటర్‌గా దొరి


కాదు! అతని సారధ్యంలో మూలపడింది అనుకున్న పత్రిక మళ్ళీ జీవం పుంజుకుంది. జీవంగల అశ్వంతా పరుగులు తీస్తోంది అని చెప్పుకుంటున్నారు! ఒకరిద్దరుసుభద్రమ్మగారిని 'ఎవరండీ ఆ రవి? అతనికీ మీకూ ఎలా పరిచయం' అంటూ కుతూహలంగా అడగసాగారట। సుభద్రమ్మగారు అప్పుడప్పుడు నాకు టిఫెన్ పెడుతూనో, కాఫీ యిస్తూనో, యీ మాటలు చెప్పేది.

నాకు ఆ మాటలు వినిపించేటప్పుడు, ఆవిడ పెదవులమీద చిరునవ్వు, ఆ ముఖంలో సంతృప్తి చూస్తే చాలా హాయిగా అనిపించేది. నేను పడ్డ శ్రమ ఫలించింది, కోరుకున్నది లభించింది అనే తృప్తి కలగసాగింది.

పరువు ప్రతిష్టలు పుష్కలంగా గల సుదర్శనంగారి పుణ్యమా అని నాకు అనేక రకాల వ్యక్తులతో పరిచయం కలగసాగింది. కొత్త ప్రపంచం చూస్తున్నట్టు అనుభూతి కలిగేది. నాకిదివరకు లేనివాళ్ళ బాధలే తెలుసు! దారిద్ర్యం ఎంత భయంకరమైనదో, అది మనుష్యుల్ని ఎలా కృంగదీస్తుందో, అనేక సంఘటనలద్వారా కళ్ళకు కట్టినట్టు చూసాను. యిప్పుడు వున్నవాళ్ళ యిబ్బందులు కూడా తెలుసుకోసాగాను.

ఈ ప్రపంచంలో డబ్బుంటే సర్వసౌఖ్యాలు అనుభవించవచ్చునని నమ్ముతూ వచ్చిన నాకు, ఆ నమ్మకం సడలిపోసాగింది. మనిషి జీవితంలో పడే దగాలకి, అతని అదృష్టదురదృష్టాలు తిరిగే వంకరలకి కలిమిలేములతో బొత్తిగా సంబంధం లేదని తెలుసుకోసాగాను.

జ్వాలముఖి పుట్టి యీ సంక్రాంతికి పాతిక సంవత్సరాలు! సంక్రాంతి ప్రత్యేక సంచికగాకాక, యీసారి రజితోత్సవ సంచికగా కూడా ప్రాధాన్యత వుంది. దాని ప్రత్యేకతను తెలపడానికి, అందంగా ముస్తాబు చేయటానికి నేను బాగా శ్రమపడాల్సివచ్చింది. కొన్ని రోజులు వరసగా రాత్రింబవళ్లు వూపిరాడకుండా పనిచేశాను. ఉదయం లేచినప్పటినుండి, రాత్రి పొద్దు




పోయి పడుకోబోయే వరకు అదేదో పని వుండేది. అప్పుడప్పుడు సుభద్రమ్మగారు ఆఫీసుకి వచ్చేవారు. నేను చేస్తున్న పనిని కుతూహలంగా గమనించేవారు. ఒక్కోసారి గడ్డం చేసుకోడానికి కూడ బద్ధకించి కాగితాలు ముందు పెట్టుకుని కూర్చున్న నన్ను చూస్తూ "రవీ! జాగ్రత్తసుమా! శక్తికి మించి శ్రమపడి ఆరోగ్యం పాడు చేసుకోవద్దు" అంటూ హెచ్చరించేవారు.

నాకు వేళకి భోజనం, కాఫీ, టిఫిన్ అవిడే స్వయంగా యింటినుంచి పంపేవారు. ఫోన్‌చేసి నేను తిన్నానో లేదో స్వయంగా అడిగి తెలుసుకునేవారు.ఆవిడకి వీలుంటే ఒక్కోసారి తనే స్వయంగా వచ్చి దగ్గరుండి శ్రద్ధగా నేను సరిగ్గా భోజనం చేసానో లేదో చూసేవారు. ఆఫీసులోనే నాకు ఒక గది విడిగా ఏర్పాటు చేశారు. అక్కడ నాకు మంచం, ఒక వాలుకుర్చీ అక్కడినించే మాట్లాడేందుకు ఫోన్ ఏర్పాటు అయింది. నాకు ఏర్పాటు చేసిన యీ గది ఎప్పుడూ శుభ్రంగా వుండేట్టు, నాకెప్పుడు ఏది కావాలన్నా క్షణాల మీద తెచ్చియిచ్చేట్టు సూర్యానికి ప్రత్యేకంగా అదనపు బాధ్యతలు అప్పగించబడ్డాయి. దానికి కూడా అతని జీతం పెంచడం జరిగింది. ఒక్కోసారి ప్రొద్దుపోతే సూర్యం నాతోపాటు ఆఫీసులోనే పడుకునేవాడు.

సుభద్రమ్మగారు ఒక్కసారి నాకు స్పష్టంగా చెప్పేసారు. "రవీ! మూర్తి, శర్మవీళ్లెవరూ నీకుసరిగా సహకరించకపోతే వాళ్ళని తీసె . నీకు నచ్చినవాళ్ళని, తెలిసిన వాళ్ళని, నీకు చేతికింద బాగా సాయంగా వుండగలిగేవాళ్ళని చూసి పెట్టుకో."

నాక్కూడా మనసులో యిది వుంది. పనంటే కేవలం జీతం కోసం చాకిరీ చేస్తున్న అనే వుద్దేశ్యం కాకుండా ఆ చేస్తున్న పని బాధ్యతగా గుర్తించి, అందులో ఆనందం చూడగలిగే మనుష్యులు కావాలి. పత్రికకి కాస్త లాభాలు రావడం మొదలుపెట్టగానే సుదర్శనంగారు చేసిన మొట్టమొదట పని అందరికీ జీతాలు పెంచారు. శర్మ-మూర్తి వాళ్ళకి కూడా పెరిగినాయి.

వాళ్ళ ప్రవర్తనలో మార్పు వచ్చింది. యిప్పుడు వాళ్ళు యీ పత్రికని వదిలిపెట్టి వెళ్ళడానికి యిష్టపడటంలేదు. కానీ నాకు వాళ్ళు యిచ్చే గౌరవం మాత్రం పైపై నటనే! సుభద్రమ్మగారికి నాకు మధ్య తరగిపోతున్న దూరం. మా మధ్య మొలకెత్తి, బలంగా పెరుగుతున్న ఆత్మీయత వాళ్ళు ఎరగందికాదు. ఆవిడ నాకు అన్ని అధికారాలు యిస్తున్నారు. కన్నకొడుకులా చూసుకుంటున్నారు. ఆడపులిలా ఆవిడే గనక లేకపోయినట్టయితే వీళ్ళు ఎప్పుడో నాకూ, సుదర్శనంగారికీ మధ్య నిప్పురవ్వ వేడి భగ్గుమనిపించేవారు. నిన్న మొన్న వాళ్ళ కళ్ళముందు, అడుగుపెట్టిన నేను యింత త్వరగా, యింత అత్రిక సంపాయించుకోవడం, యిన్ని అధికారాలు



స్వంతం చేసుకోవటం వాళ్ళ కంటికి మెరకురగా వుంది. వాళ్ళంతా భాస్కరం గ్రూప్. నా దగ్గర అతి వినయం నటిస్తూనే భాస్కరం దగ్గర తాళం వేయగల చతురులు! ఎప్పటికప్పుడు వీళ్ళతో జాగ్రత్తగా ప్రవర్తించడం, వాళ్ళని కనిపెట్టి వుండడం యిది నాకో అదనపు శ్రమ అయిపోయింది. ఒకచోటపనిచేసేవాళ్ళంతా అన్నదమ్ముల్లా ఐక్యమత్యంతో మెలగకపోతే అదెంత బాధో అనుభవపూర్వకంగా తెలుసుకోసాగాను.

రజితోత్సవ సంచికగా సంక్రాంతి ప్రత్యేక సంచికగా, జ్వాలాముఖి అందంగా అప్సరసలా ముస్తాబై మార్కెట్‌లోకి వెళ్ళింది. వెంటనే అందరిదగ్గరినుంచి అభివందనలు, ప్రసంసలు వానజల్లులా కురిసినాయి. గురిచూసి బాణం విసిరిన వ్యక్తి తను చూపిన లక్ష్యాన్ని కలిగినప్పుడు పొందే ఆనందమే నాకు కలిగింది. పత్రిక సర్క్యులేషన్ పెరిగినకొద్దీ రీశర్స్‌కి, నాకు సన్నిహిత్యం అధికం కాసాగింది. నేనంటే వాళ్ళకి గురి, వాళ్ళంటే నాకు అభిమానం కలగసాగినాయి,

జ్వాలాముఖి రజితోత్సవ సంచికలో సుదర్శనంగారి జీవితచరిత్ర క్లుప్తంగా, ఫోటోలతోసహా ప్రచురించాను. ఆయనని గురించి ఆయన నాకేనాడు చెప్పలేదు. సుభద్రమ్మగారిద్వారా. ఆయన మిగతా స్నేహితుల ద్వారా నాకు కావలసిన సమాచారం సేకరించాను. నాకు తెలిసిన 'అత్తయ్య-మామయ్య అంటూ సత్యచేత ఒక వ్యాసం వ్రాయించాను.

పత్రికని గురించిన ప్రశంసలు సుభద్రమ్మగారికి కూడా అందినాయి.

ఈ ప్రశంసలు విన్నతర్వాత కొంతమంది స్వయంగా యింటికి వచ్చి అభి

పందించి వెళ్ళినతర్వాత సుదర్శనంగారు నన్ను రమ్మనమని కబురు చేసారు.

నేను వెళ్ళాను. సుభద్రమ్మగారు కూడా అక్కడే వున్నారు. ఆయన మంచంమీద కూర్చునివున్నారు. ఆయనలో నేనింక క్రితం ఎన్నడూ ఎరగని ఒక రకమైన ఆనందాన్ని స్పష్టంగా చూడగలిగాను. ఆయన ఎలాటి వుపోద్ఘాతం లేకుండా సూటిగా అనేసారు.

"రవీ! ఆరిపోతున్న దీపాన్ని నూనె పోసి, వత్తి సరిచేసి మళ్లీ కాంతిగా వెలిగేలా చేసావు. యీ జ్యోతి పదికాలాల పాటు యిలాగే నిలవాలని నా ఆశ! ఆశీస్సులు కూడా! నువ్వు యువకుడివి. సోమరిపోతువు కాదని నాకు తెలుసు! యింకా నీవు కష్టపడి ఈ పత్రికని నీ స్వంతం చేసేసుకో! నేను యీ రోజునే లాయరుగారికి కబురు చేసాను. ఒకవేళ నేను పోతే నా తర్వాత దీనిమీద సర్వాధికారాలూ నీకెలా చెందాలో తెలుసుకుంటావు విల్లులో అవి వ్రాసాను. నా కళ్లెదుటే శిధిలమై జీర్ణమైపోతుందనుకున్న యీ పత్రిక సమర్థుడైన నీ చేతికి రావటం దీని అభివృద్ధిని మళ్లీ కళ్లారా నేను చూసుకోవటం, యిది కేవలం నా అదృష్టం అన్పిస్తోంది. యింతకాలానికి, మా ప్రసాద్ పోయినతర్వాత, మళ్లీ యీ నాటికి నేనా దుఃఖం మర్చిపోగలిగానంటే నువ్వు నమ్ముతావా?" అన్నారు.

నాకు వెంటనే సమాధానం చెప్ప

టానికి నోట్లోంచి మాట పెగలలేదు. నా మనసు ఆర్ద్రమైంది. వాళ్ళలో గూడుకట్టుకున్న పుత్రశోకాన్ని క్షణకాలమైనా మరిపింప గలిగినందుకు నాకు సంతోషంగా అనిపించింది. యింతకంటే నేను కోరుకునేదేమీ లేదు. వాళ్ళు నన్ను నమ్మి నా కప్పగించిన బాధ్యత సక్రమంగా నిర్వర్తించగలిగాననే తృప్తి, ఆనందం రెండూ కలిగినాయి.

అవసరం అయితే మరో మనిషిని చేతికింద వేసుకోమని ఆయన కూడా సూచించారు. ఒక వారంరోజులపాటు ఎక్కడికైనా వెళ్ళి విశ్రాంతిగా గడిపి రమ్మనమని సుభద్రమ్మగారు కోరారు.

ఈ రజితోత్సవ సంచికలో పీకలవరకు మునిగిపోయిన నేను యీ మధ్య గోపాలం యింటికి వెళ్ళలేదు. గోపాలంకూడా ఒక్కసారి కూడా నన్ను చూడటానికి యింటికి రాకపోవటం నాకు ఆశ్చర్యం వేసింది, మేం యిద్దరం ఒకళ్ళని ఒకళ్ళం చూసుకోకుండా యిన్ని రోజులు వుండటం యిదే ప్రథమం!

జీతం తీసుకోగానే పిల్లలకి బిస్కెట్లు, చాకలెట్లు, సీతకి గోపాలానికి యిన్ని పళ్ళు, పువ్వులూ కొనుక్కొని గోపాలం యింటికి వెళ్లాను. నా మనసు వుత్సాహంతో వురకలు వేస్తోంది. నేను సాధించిన విజయం గోపాలానికి యీపాటికి

తెలిసేవుంటుంది. ఆ రోజున నన్ను యీ పత్రికలో చేరవద్దని హెచ్చరించాడు. యిప్పుడేమంటావు అని అడగాలి. వారం రోజులపాటు ఎటయినా వెళ్ళమని సుభద్రమ్మగారు మరీ మరీ చెబుతున్నారు. ఎక్కడికైనా వెళ్ళేటప్పుడు వెంట గోపాలాన్ని, సీతని పిల్లల్ని కూడా తీసుకెళ్లాలి. నా కెందుకో వాళ్ళమధ్య వుంటే నాకు ఒక కుటుంబం వుంది అనే హాయి కలుగుతుంది. ముఖ్యంగా సీతని చూస్తే స్వంత చెల్లెలి దగ్గరికి వచ్చినట్లే వుంటుంది.

తాను ఎక్కిన టాక్సీ గోపాలం ఇంటి ముందుకు వచ్చి ఆగింది. మీటరు చూసి డబ్బు చెల్లించి, రెండు చేతులతో పాకెట్లు పట్టుకుని గోపాలం యింట్లోకి అడుగు పెట్టాడు. నన్ను చూడగానే పిల్లలు పరుగెత్తుకొచ్చారు.

"అమ్మా! మామయ్య వచ్చాడే" అని అరుస్తూ నా దగ్గర మూగారు.

నేను పాకెట్లు వాళ్ళ చేతుల్లో పెట్టాను.

ఇంతలో సీత లోపలినుంచి వచ్చింది.

"గోపాలం లేడా యింట్లో?" పువ్వులున్న పాకెట్టు సీతకి అందిస్తూ అన్నాను.

"లేరు" అంది సీత.

"యిప్పుడప్పుడే రాడా?"

"ఊహూ."

ఎంతో ఉత్సాహంగా వచ్చిన నాకు, చన్నీళ్ళు గుమ్మరించినట్టయింది.

సీత లోపలికి వెళ్ళింది. నే పక్కనున్న కుర్చీలో కూర్చున్నాను పిల్లలిద్దరూ వచ్చి చెరో తొడమీద కూర్చున్నారు. ఇద్దరినీ చేతులతో చుట్టేస్తూ అడిగాను - "నాన్న వుంటే అట్టట్టా తీసుకెళ్దామనుకున్నాను. నాన్న లేడుగా!" అన్నాను.

"నాన్న యింటికి రావటం లేదు మామయ్యా! వచ్చినా అమ్మని తిడ్తాడు. నన్నూ, బాబునీ కొడ్తాడు" కోపంగా, మూతి విరుస్తూ అంది పాప.

నేను అసత్యవార్త వింటున్నట్టుగా చూసాను. గోపాలం యింటికి రావటం లేదా? సీతని తిట్టటమా? పిల్లల్ని కొట్టటమా? నా చెవుల్ని నేనే నమ్మలేక పోయాను.

"బాబూ! పాపా! యిలా రండి మీరు" లోపలినుంచి సీత కోపంగా పిలిచింది.

పిల్లలిద్దరూ నేను పట్టుకున్నా ఆగకుండా నా దగ్గరనుంచి దిగి లోపలకు పరుగెత్తారు.

నేను కూడా లేచి వాళ్ళ వెనకే వంటయింటి గుమ్మం దగ్గరగా వచ్చాను.

సీత గాస్‌స్టవ్ మీద కాఫీ కోసం నీళ్లు పెట్టింది.

నాకిప్పుడేం వద్దు సీతా!" అన్నాను.

సీత నా మాట వినిపించుకోనట్టు కాఫీ కలిపే ప్రయత్నం చేయసాగింది.

సీతని పరీక్షగా చూసాను. మనిషి చిక్కింది. ముఖంలో నే నెన్నడూచూడని దిగులు, నిరాశ కన్పిస్తున్నాయి.

"ఒంట్లో బాగా లేదా?" అని అడిగాను బాగానే వుందన్నట్టు తల వూపింది.

"పిల్లలు చెప్పేది నిజమేనా? గోపాలం సరిగ్గా యింటికి రావటంలేదా?"

"వాళ్ళ మొహం. వాగుడుకాయలు. వాళ్లేం మాట్లాడుతున్నారో వాళ్ళకే తెలియదు. ఆఫీసులో పని ఎక్కువగా వుండి యింటికి రావడం ఆలశ్యమైతే అలా అంటున్నారు" సీత నవ్వుతూ అంది. కానీ కళ్ళల్లో నీళ్ళు చివ్వున చిమ్మాయి.

నా మనసు చివుక్కుమంది. సీత ఏదో దాస్తోంది. పసిపిల్లల అర్థంలేని మాటలుగా తీసివేయాలని చెస్తున్న ప్రయత్నం వెనక వేదన దాగివుండడం స్పష్టంగాతెలుస్తోంది.

నేను నిశ్శబ్దంగా వంటయింటిగుమ్మానికి ఆనుకుని నిలబడి యిల్లంతా కలియ చూడసాగాను.

ఈ యింట్లో యిదివరకు నేను ఎరగని ఖరీదైన సామాను ఎంతో కన్పిస్తోంది. యిల్లంతా ఐశ్వర్యం చిహ్నాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. కానీ ఎందుకో సీత ముఖంలో కళ తగ్గింది. పిల్లల మొహాల్లో కూడా యిదివరకటి హుషారు, ఆనందం లేవు.

నేను మెల్లగా, నిష్ఠూరంగా అన్నాను.

"సీతా! నేను గోపాలం స్నేహితులం అన్న సంగతి నీకు తెలుసు. అతని జీవితంలో ఏదయినా మార్పులు వస్తే, అతను వెళ్ళకూడని మార్గాన వెడుతుంటే తెలుసుకుని హెచ్చరించాల్సిన బాధ్యత నాకుంది. బాగా పని వత్తిడివల్ల నేనింత కాలం రాలేకపోయాను. గోపాలం రాకపోవటం చేత కనీసం నేనెలా వున్నానో ఫోన్ చెయ్యటం కానీ చెయ్యలేదు. గోపాలం అంత వూపిరి తిరగని పనితో సతమతమౌతున్నాడా!"

సీత కాఫీ కలిపి తెచ్చి నా కిచ్చింది.

కప్పు అందుకుంటూ అన్నాను.

"నిజం చెప్పు సీతా! నేను నీ తోబుట్టువులాటివాడిని. నా దగ్గర నువ్వు సంకోచించడం బాగలేదు."

సీత పిల్లలకి హార్లిక్స్ కలుపుతూ అంది. "ఈ వుద్యోగం దొరికితె మా దరిద్రం తీరుతుందని, మా సమస్యలు పోతయని అనుకున్నాను. కానీ అనుకున్నదంత వేరయింది. కొత్త సమస్యలు వచ్చాయి. యి ఐశ్వర్యంకన్నా, నాకీ దరిద్రమే బాగుంది."

సీత మాటలు జాగ్రత్తగా మననం చేసుకున్నాను. 'ఈ ఐశ్వర్యంకన్న ఆ దరిద్రమే బాగుంది! కొత్త సమస్యలు వచ్చాయి!'

ఏమిటా సమస్యలు! ఏమిటి సీతకెదురైన కొత్త సమస్య!

గోపాలం ప్రవర్తనలో మార్పు ఎందుకు వచ్చినట్టు!

కాఫీ తాగుతూ ఆలోచిస్తు నిలబడ్డాను.

అరగంట కూర్చున్నాను. గోపాలం వచ్చే ఆశ లేదని సీత చెప్పటంతో లేచాను!

"నేను వచ్చి వెళ్లానని చెప్పు. మళ్లీ వస్తాను." అన్నా.

సీత తల వూపింది.

నేను బైటకి రాబోతుండగా యింటి ముందు కారు ఒకటి ఆగింది.

నేను ఆగిపోయాను! గోపాలం అందులోనుంచి దిగాడు. డ్రైవింగ్ సీటులో శాంత కూర్చుని వుంది. గోపాలం ఆ పక్క సీటులోనుంచే దిగాడు.

గోపాలం కారు దిగగానే యింట్లోకి రాలేదు అక్కడే నిలబడి చేయి వూపి కారు వెళ్ళిపోయేవరకూ చూస్తు నిలబడ్డాడు. కారు పూర్తి కనుమరుగు అయింతర్వాత వెనక్కు తిరిగి లోపలకి వస్తున్న అతను నన్ను చూడగానే, 'ఓ! నువ్వా! ఆహా! బహుకాల దర్శనం!' అన్నాడు.

నేను లోపలకి తిరిగి వచ్చి కూర్చున్నాను. యిదివరకు గోపాలం యింటికి రాగానే పిల్లలు పరుగెత్తుకు వచ్చి మీద పడేవారు. యిప్పుడు తండ్రి మాట వినగానే పరుగెత్తుకెళ్ళి పుస్తకాలు ముందేసుకున్నారు. గోపాలం బూట్లు టకటక లాడిస్తూ లోపలికి వచ్చాడు.

నేనతన్ని పరీక్షగా చూసాను. ఖరీదయిన సూటులో వున్నాడు. 'యిప్పుడే వస్తాను కూర్చో' అనేసి లోపలికి వెళ్లాడు. ఆ మాటలో కాని. చనువులోకాని ఆదరం లేదు. చాలా కాలం తర్వాత కన్పించానననే ఆనందం కూడా నాకేం కన్పించలేదు. నేనంత పని వత్తిడిలో కూడా యితన్ని అన్నిసార్లు తలుచుకున్నాను. కలవలేక పోయానే అని తహతహలాడాను. గోపాలానికి నేనసలు గుర్తున్నట్టే లేదు.

గోపాలం తిరిగి వచ్చాడు.

నా పని ఎలా వుందని అడిగాడు. క్లుప్తంగా చెప్పాను.

దాదాపు గంట కూర్చున్నాను.

తర్వాత నేను లేచి వచ్చేస్తుంటే గోపాలం నాతో రోడ్డువరకూ వచ్చాడు.

దారిని నడుస్తుండగ అన్నాడు "ప్చ్! ఏమిటో రవీ! ఛీ! చిన్నతనంలో పెళ్ళి చేసుకొన్నంత బుద్ధి తక్కువతనం కాదు."

"ఏం?" అన్నాను.

"సంసారం అనేది కాళ్ళకి అడ్డం బడుతూంటే జీవితానికి ఎదుగూ బొదుగూ బాగుంటుంది అనుకుంటాం గానీ. పెళ్ళయితే మగవాడికి మాత్రం సంస్వేచ్ఛ వుంటుంది.

గోపాలం ధోరణి నాకర్థమైంది.

గర్వ దరిద్రుడికి అనుకోకుండా అంతులేని ఐశ్వర్యం ఎదుట నిలిస్తే కళ్ళు మిరుమిట్లు గొలుపినట్టు, శాంత చూపిస్తున్న రంగు రంగుల ప్రపంచంతో మతి పోయిన గోపాలం, తన స్వేచ్ఛకి భార్యా. పిల్లలు అడ్డం అనుకుంటున్నాడు.

కానీ - యింకెవరైనా నమ్మవచ్చు! కానీ గోపాలం మారడం! నేను నమ్మలేకుండా వున్నాను!

గోపాలం చిత్తశుద్ధి, జీవితాన్ని గురించి నేర్చుకున్నాననుకున్న పాఠాలు ఏమయిపోయినాయి;

ఈ మహత్తు అంతా డబ్బు అనే పదంలో వుందా!

గోపాలం స్థితిలో వుంటే నేను కూడా యిలాగే చేసేవాడినా! యీ ప్రపంచంలో డబ్బు మినహా యింక దేనికీ విలువలేదా! "యీ ఐశ్వర్యంకంటే, ఆ దరిద్రమే నయం!" సీత మాటలు చెవులో ఇంగుమనసాగాయి. (సశేషం)



నిద్ర పువ్వులు రెండు

వారాహి

"ఇంకోటి తెచ్చాను సార్" అంటూ పంట్లాం జేబులోంచి ఓ విస్కీ సీసాను పైకి తీశాడా కుర్రాడు,

ఆ బాటిల్సు కోసమేనా అన్నట్లు మని షికి మించిన ఆ పంట్లాంని కాళ్ళ దగ్గిర నాలుగైదు మడతలు మడచి వేసుకొని ఉన్నాడు వాడు చొక్కా పై జేబు లోని చిన్న చిరుగులోంచి ఓ అగ్గిపెట్టె కనిపి స్తోంది. ఆ జేబులోనో, పంట్లాం జేబు లోనో, ఎక్కడో పడివున్న చిల్లర వాడు నడుస్తూంటే గలగల మంటోంది.

వాడు బాటిల్ని తీస్తూ అతణ్ని చూసి ఓ క్షణం ఆగాడు.

అతను అప్పుడప్పుడే తెరుస్తున్నాడు బరువెక్కిన మత్తు కళ్ళని

అతని కళ్ళు ఎర్రగా నిప్పు కణికల్లాగా వున్నాయ్,

"జోతిగా!— ఇలా... రా....రా.... దర్పంగా, అధికార యుతంగా, మత్తుగా ఉంది అతని కంఠం.

జ్యోతి కొంచెంగా జంకాడు....

ఆ హోటలు రూములో దిగే రకరకాల మనుష్యుల్ని—తాగి, పిలచి తన్నే వ్యాగా ళ్ళి కూడా—బాగా తెలుసు వాడికి.

అందుకే వాడి కా జంకు.

అయినా తప్పదు. పోతూ వాళ్ళిచ్చే కాసులకోసమైనా అన్నట్టు జ్యోతి బాటిల్ని టీపాయ్ మీదుంచి అతని దగ్గరి కెళ్ళాడు.

అతను పలకలేదు! మళ్లీ కళ్ళుమూసు కొనిపోయాయ్, బరువుగా.

జ్యోతి అడిగాడు, "సోడా కావాలా సార్" అని, ఈ సారయినా సోడా కలుపు కుని తాగుతాడేమో ననుకుని

"చత్! అదిలా పట్రారా" కొత్తబాటిల్ కేసి చూసాడతడు. కళ్ళు తెరవకనే.

ఫర్వాలేదు. మనిషికి తెలివితప్పలేదను కుంటూ కొత్త బాటిల్ని అందించాడు జ్యోతి కొత్తదిస్తూ పాత సీసాని అతనందిస్తే తీసుకుంటూ అన్నాడు: "సార్!.... ఇం దులో ఇంకా కొంత ఉంది సార్" అని

"అవి.... నీకు హెహ్! అన్నాడతను వెకిలిగా.

జ్యోతి ఏం మాట్లాడ లేదు.

వికారంగా నవ్వుతూ కళ్ళు తెరచాడ తను. 'ఎంట్రా!....అలా....మిటకరిస్తావ్ నీకేమో కొత్తయినట్టు" అతని మాటలో హేళనకే ఎక్కువ భాగం

"సార్....చాలామంది సోడాతో తాగు తారే....మరి.... మీరు అలగే మెల్లగా మాట మార్చబోయా, అతను వినడం లేదని అనుమానంతో ఆపాడు జ్యోతి. బొదబొద మంది సీసా.... అతనొక గ్రుక్క మింగి, కళ్ళు తేల్చి ఆగాడు.

"ఓష్!.... అదా?.... అది.... మన కున్న గొప్పతనమోయ్.... మిలట్రియా?

మజా కానా" గొప్పగా తన అకు పచ్చ ఖాకీ కాలరెత్తుకున్నాడు.

బుజాపుపరచేలా మరో గ్రుక్కెడు మింగి "నువ్వు.... ఓ చుక్క వేస్తావా' అనడిగాడు ఇకిలిస్తూ.

వద్దు సార్" అన్నాడు జ్యోతి సాదాగా.

"ఏం"

"మా అమ్మకి పెద్ద రోత సాల్:"

పెద్ద రోతా:?.... హెహ్హ.... ఎంత పెద్దరా? మళ్ళీ హేళనే స్ఫురించింది అతని కంఠంలో.

హేళనకాదు నిజమే అన్నట్టు సంజాయిషిలాగా, చెప్పాడు జ్యోతి" సానారోత సార్ మా అబ్బ కూడా మీలాగే తెగ తాగుతాడంటే కోప్పడి.... కోప్పడి.... కడాకు వదిలేసింది: సార్?

అతనేం పలక లేదు....రెండుసార్లుగా రెండేసి గ్రుక్కలు మింగాడు.

"సార్ మెల్లగా అందుకున్నాడు జ్యోతి మీకు తెల్దు సార్! మీ అమ్మకూడ సెబితే మీరు కూడా ఇంటారు సార్!

ఈ సారి కూడా అతను మౌనంగా ఇంకో గ్రుక్కెడు తాగాడు, అంత వరకు మూసుకుపోయిన కను రెప్పల్ని తెరచి పట్టు బలవంతంగా తెరవగలిగాడు సగం మాత్రమే. ఆ కళ్ళలోని ఎరుపు రంగు మరో వన్నె సంతరించుకుంది.

అంత మైకంలోనూ అతని మాటలు పట్టు వదలి సడలి పోక విడివిడిగా వెలు వడినయ్ ఒరే జోతిగా.... సాయి.... మహాలు కాద.... గంగన్న ముసలాడి కొట్టు.... ఇంకా ఉందట్రా?

ఉంది సార్!.... ఇప్పుడు కొట్టు బాగా పెద్దదయినాది సార్.... సోడాలు కూడా పడుతున్నారు—నాకు ఆముసలాడు బాగా ఎరిక సార్.... మీకు—సార్! సార్!

బరువుగా క్రుంగినట్టు ముడతలు పడ్డ ఆ కనురెప్పల క్రిందుగా—. కారుమబ్బుల

కింద వున్న రెండు చంద్ర కళ్ళలాగా— ఎర్రగా అవుపించాయి. అతని మైకం కమ్మిన కళ్ళు,

జ్యోతి ఓ క్షణం ఆగి, తలుపులు దగ్గరగా మూసి, వరండాలోకి వచ్చి గోడ వారన చతికిల పడ్డాడు.

సాయంత్రం నాలుగు గంటల ఎర్రటి ఎండ ఇంకా తీక్షణంగా మండిపోతుంది. అంత ఎరుపు కాకపోయినా బాగా ఎర్రగానే ఉన్నాయి. ఇంకా అతని కళ్ళు. వాటిలో ఇప్పుడు మైకం లేదు కానీ ....

....పదమూడేళ్ళ క్రితం వదలి పెట్టేసి పారిపోయిన కొడుకు తన కన్న తల్లిని చూడ బోతున్న మమత మగతగా పులుముకుని ఉంది ....

ఆ కళ్ళు "సాయిమహల్" థియేటర్లోని కొట్టు యజమాని గంగన్న తాత కళ్ళని నవ్వుతూ నలుకరింపాయి.

గంగన్నతాత మాత్రం "ఎవడ్రానువ్వు" అన్నట్టు చూశాడు.

అతను నవ్వాడు "నేను తాతా!.. మాదమ్మ కొడుకుని ....మాదమ్మ ...."

ఓ క్షణం తీవ్రంగా ఆలోచించాడు తాత. "మాదమ్మ !?" అని అనుకున్నాడు మనసులోనూ, పైకిమెల్లగానూ.

"ఓరి....ఓరి....నువ్వు....నువ్వు సూరన్న వట్రా" అనేసరికి, గట్టిగా నవ్వేశాడతను ఆనందంతో.

"అవును తాతా....నేనే....సూరన్నని. బావున్నావా?"

ఇంతలో బీడీ లడగొచ్చిన వాళ్ళకెవరికో సరఫరా చేయడంలో మునిగిపోయాడు గంగన్నతాత—

"—ఆ!....గెట్టాగున్నావు? ఏం కత? ' అంటూ వెనక్కి తిరిగాడు తాత.

"బాగానే ఉన్నాను ....మిలట్రీలో సేరిపోయాను.... అయితే, ఇప్పుడింక ఈడనే ఉండి పోతాన్లె.... అవును గానీ తాతా, మాయమ్మ ఎట్టాగుంది?....ఏడుంది ...పోవాలా తాతా.... సూడాల సూరన్న మాటల్లో, చూపుల్లో, ఓ తహ తహ తారట్లాడుతోంది.

"గెట్లాగుంది? ...బాగానే ఉంది .... రాలువ బందు కివతాలే గుంది.... రానీ, కుర్రాడు రానియ్, తోడిచ్చి పంపుతా .... సిగిరెట్టు కాలుస్తావా?.... ఏం బ్రాండు? ' వద్దులే తాతా .... బాగా ముసల్దయి పోయిందా?"

కొడుకుండ"నేదునే.... అయినా, దాని బట్టి నెట్టుకొత్తుండాది బండిని"

సూరన్న గొంతులో అడ్డు కొయ్య పడ్డట్టయి. ముఖం నల్లపోగా, కళ్ళు మరింత

అని మాత్రం వదలగలిగాడు.

సూరన్న భావాలతో గంగన్న తాతకి నేం ఉంది గనుక?

"అవునురా సూరన్నా.... అవున్నె, కేంతెలుసుద్ది.... నువ్వెళ్ళి పోయావా. ెనా, పాలా కష్టాలు పడ్డాదినే!....సిం బావ ఉండబట్టి సరిపోయింది. ఈదు ట పడక పోతుంది....కడాకు, సింగన్న బావే అన్నీ అయ్యేడు.... వోరికీ తెలీదు, కొడుకు పుట్టేదాకా ....అదిప్పుడు— జ్యోతిగాడు "పాసను ఓటలు" లో పనైస్తుండు—సింగన్నబావతెగతాగడం మరిగి ....సూరన్నా ఓ రవ్వ కూకోరా....ఎంక త్రాము దొచ్చిండు.... సోడాలిచ్చి లెక్క తీసికునేను...."

గంగన్న తాత మెల్లగా చావులాంటి కబురు చెప్పి తన జోలికి పోయాడు ....

సూరన్న కూర్చోలేదు.... కదలి పోయాడు....

* * *

సూటుకేసు సర్దుకుని, గోడవారనబెట్టి, దానికి ఆని నేలమీద జారగిల బడ్డాడు సూరన్న.... చుట్టూ లోకమే లేనట్టు ....

అతని చేతుల్లో ఖాళీ విస్కీ సీసా పొరలాడు తోంది....

కళ్ళల్లో నీళ్ళు పొరలాడు తోంది ....

వస్తూ ఆగి పోయాడు జ్యోతి అతని వాలకం చూసి.

సూరన్నపలకలేదు. అతని భావ రహితమైన కళ్ళు జోతి వేపుకి మళ్ళాయి. వాటిలోని లోతైన శూన్యం వాణ్ణి మింగే సేలాగు ఉరిమింది. వాణ్ణి.

జ్యోతిని బెరుకు ఆవహించింది.

లేటాయి పోనాది సార్.... ఇంకోటి తెచ్చాను సార్ అంటూ అతని దగ్గరికి నడచి తెచ్చిన విస్కీ బాటిల్ని అతని మొహం ముందుకి చాచాడు జ్యోతి.

సూరన్న ఉద్వేగంతో ఉప్పొంగి పోయాడు. అతని కళ్ళలో బాకులు నిలిచాయ్. భయంగా ఓ విసురు విసిరాడతను తన చేతిని జ్యోతి చేతిలోంచి అ నిండు విస్కీ సీసా గది మూలకెగిరి పడి మూడుముక్క లయ్యింది.

జ్యోతి అదిరి పడ్డాడు బిత్తరపోయి

నిప్పు కక్కే అతని కళ్ళను చూసి బెదిరి పోయ్యాడు—

వాటిలోంచి జారి రాలే నీళ్ళని చూసి విస్తుపోయాడు—

కలలోని మనిషిలాగా నెమ్మదిగా పైకి లేచాడతను.

జ్యోతి ఓ అడుగు వెనక్కి వేశాడు.

ఇంకా తాగుతారేమో ననుకున్నా సార్''
నసిగాడు వాడు.

అతను మౌనంగా గంభీరంతో కలిపి అనుభవించినట్లు, ఖారంగా అన్నట్లు కదిలాడు సూటుకేసు చేత్తో పుచ్చుకుని వాడి ముందుకొచ్చి వాడి కళ్ళలోకి తదేకంగా గ్రుచ్చి గ్రుచ్చి చూస్తూంటే ఆ కుర్ర కుంకకి కళ్ళ నీళ్ళు పర్యంతమైంది.

ఆ నిశబ్దం భరించలేక— ఎల్లిపోతున్నారా సార్ అని మాత్రం అనగలిగాడు వాడు.

ఈ సారి కూడా అతను పెదవి కదుప లేదు.

చిందరవందరగా ముడిపడే తీవ్రమైన ఆలోచనల మధ్య ఊగిపోతున్నాడతను.

''సార్!.... మీ....అమ్మ....''

''జ్యో—తీ!' మౌనంగా పిలిచాడతను ఆ పిలుపులోని వికారం విని చలించి పోయాడు జ్యోతి.

జ్యోతి....మీ అమ్మ నిన్ను కాదన్నట్టు వదలేసి.... మరిస్తే ఏం చేస్తావురా''

నిలదీసి అడుగుతున్నాడతను, సాక్షిని లాగా. మతి చెదిరిన వానిలాగ.

అతని కంఠంలోని కఠినత్వం విని ఏవ్వెరబోయ్యాడు, జ్యోతి.... వాడికి కాళ్ళు నిలవడంలేదు.

ఉద్రేకంతో ఊగిపోతూ అతను వేసిన ఆ అసందర్భపు ప్రశ్నకి, ఏదో ఒకటి చెప్పక తప్పదని, చేతిలోని విస్కీ బాటిల్ని యధాలాపంగా చూస్తూ యాంత్రికంగా— తాగుతాను సార్— అన్నాడు వాడు, గొంతు పెగిలించి తల పైకెతి.

''పెడీమంది వాడీ చెంప....

అంతే!—

బైర్లు కమ్మిన వాడి కళ్ళు సద్దుకుని మామూలుగా చూసే లోపుగానే అతను మూడు అంగల్లో మేడ దిగివెళ్ళి పోయాడు.

క్రిందికి దూకి వచ్చి అతను హోటలు యజమాని ముందు ఛకచకా చెప్పుకు పోయాడు.

యాభై అడ్వాన్సు ఇచ్చాను. బిల్లు చూసుకోండి.... రెండు టిఫీన్లూ, ఓ భోజనం

బాదగా దిక్కుమాలిన తాగిన సీసాలు వెధవ్వి రెండు.... మూడోది గదిలో పగిలి ఉంది.... ఈ వందా తీసుకోండి....లెక్క గట్టి మిగిలింది....జోతి గాడికివ్వండి— తాగి చెడకుండా చూసుకోండి అంటూ, విసురుగా గాలిలా. మరో అంగతో బయట పడ్డాడు సూరన్న..................

